సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 19 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 121

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, విదియ సా.4.43, పూర్వాభాద్ర రా.9.49, వర్జ్యం లేదు

రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.18 నుంచి 11.06 వరకు తిరిగి మ.2.54 నుంచి 3.40 వరకు

## అమెరికా-భారత్ మధ్య
# 'సబ్సీ కేబుల్ రూట్'

• విశాఖలో గిగావాట్ స్థాయి ఏఐ డేటా సెంటర్ • లక్షల మందికి ఉపాధి అవకాశాలు • అదానీ ఏఐతో చేతులు కలిపిన గూగుల్ • జెమినై యాప్‌నకు భారతే అతిపెద్ద మార్కెట్! • లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు : సుందర్ పిచాయ్

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ అసాధారణ రీతిలో ముందుకు సాగుతోందని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చెప్పారు. భారత ఏఐ పరివర్తనలో భాగస్వామ్యం అయ్యేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. దిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐ హబ్‌ను గుర్తుచేసిన ఆయన, తాజాగా అమెరికా-భారత్ పేరిట కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు.





## చైనా రోబోలు పట్టుకొచ్చి.. మనవని చెప్తారా?

• ఏఐ శిఖరాగ్ర సమావేశంలో దేశాన్ని తప్పుదోవపట్టించిన మోడీ • కేంద్రాన్ని ఏకిపారేసిన రాహుల్ గాంధీ

కృత్రిమ మేధ విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం యావత్ ప్రపంచం ముందు భారతదేశాన్ని అపహాస్యం చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశ రాజధాని దిల్లీ లో జరుగుతున్న ఏఐ శిఖరాగ్ర సమావేశంలో చైనా రోబోట్లను మన సొంత రోబోలుగా చిత్రీకరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇదే విషయంపై చైనా మీడియా భారత దేశాన్ని ఎగతాళి చేసిందని పేర్కొన్నారు.



## విశాఖ సాగరతీరంలో
# అద్భుతం

• ఘనంగా అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ • రాష్ట్రపతి సమక్షంలో భారత నౌకాదళ శక్తి ప్రదర్శన • 71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము • ఐఎన్ఎస్ సుమేధపై సముద్ర విన్యాసాలు వీక్షించిన గవర్నర్, ముఖ్యమంత్రి • ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ దృఢ సంకల్పానికి ప్రతీకగా ఐఎఫ్ఆర్



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# గ్రీన్ ఎనర్జితోనే విప్లవం

• నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ • అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన • పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం • ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం



3 లో

గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## ఇళ్ల మంజూరీలో
# పారదర్శకత

• అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం • ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యం • రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



3 లో

హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు.

## లాభాల్లో స్టాక్
# మార్కెట్లు



5 లో

• బ్యాంకింగ్, మెటల్, ఎఫ్ఎంసీజీ రంగాల షేర్ల అండతో లాభాలతో ముగిసిన సూచీలు • 283 పాయింట్ల లాభంతో 83,734 వద్ద ముగిసిన సెన్సెక్స్ • వరుసగా మూడో సెషన్‌లో లాభాలను నమోదు చేసిన నిఫ్టీ

## అంతా ఇంతే!




సౌకర్యాలు కూడా ఏఐలో చూపిద్దామనుకున్నారేమో!

## హోర్ముజ్ జలసంధిని
# మూసివేసిన ఇరాన్

• చరిత్రలో ఇదే తొలిసారంటున్న నిపుణులు • అమెరికాతో చర్చల వేళ కీలక ప్రకటన • హోర్ముజ్ తాత్కాలికంగా మూసేయడంపై సర్వత్రా కలకలం • ప్రపంచ చమురు మార్కెట్‌లో కలవరం • ఇరాన్ చుట్టూ అమెరికా భారీ సైనిక మోహరింపులు • ట్రంప్‌పై ఒత్తిడి పెంచేందుకు ఇరాన్ వ్యూహం



6 లో

## మాది ఉద్యోగుల
# ఫ్రెండ్లీ ప్రభుత్వం

• జీవో నెం.317తో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తున్నాం • పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన సందర్భంగా మంత్రి సీతక్క • మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్యదర్శులు



3 లో

## రాజ్యసభ ఎన్నికల
# షెడ్యూల్ విడుదల

• తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నిక • 26 నోటిఫికేషన్.. మార్చి 16న పోలింగ్ • మార్చి 5 నుంచి నామినేషన్లు మార్చి 9 నామినేషన్ల ఉపసంహరణకు గడువు • బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కేఆర్ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీల పదవీ కాలం ఏప్రిల్ 9తో పూర్తి



3 లో

## దేశ భద్రతకు రాహుల్
# ప్రమాదకరం



6 లో

• ఆయనకు జార్జ్ సోరోస్, దేశ వ్యతిరేకులతో సంబంధం • సంచలన ఆరోపణలు చేసిన కేంద్రమంత్రి కిరెన్ రిజిజు

రాహుల్ గాంధీ భారతదేశ భద్రతకు అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిగా మారారని, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు కలిగి ఉన్నారని, మావోయిస్టులు, తీవ్రవాదుల్ని కలుస్తున్నారని కేంద్ర మంత్రి కిరెణ్ రిజిజు ఆరోపించారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.




# పరిశుభ్రతలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

● మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకం ● ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలి
● అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం ● సీఎస్ కె.రామకృష్ణారావు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు. సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని, ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# బీసీల 42% రిజర్వేషన్లు ఎక్కడ?



● హైకోర్టులో కేసును వాయిదా వేయించడం ఎందుకు
● బలమైన వాదనలు వినిపించి.. బీసీలకు న్యాయం చేయాలి ● బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టం చేసి అమలు చేయకుండా..కోర్టు కేసు పేరుతో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులో కేసును వాయిదా వేయించడం సరికాదని, బలమైన వాదనలు వినిపించి..బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ యువత హక్కుల సాధనకు మరో కీలక అడుగు పడిందని కృష్ణయ్య అన్నారు. తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కంచి గారి ప్రవీణ్ ముదిరాజ్ ను నియమిస్తూ ఆర్. కృష్ణయ్య ఆదేశాలు జారీ చేశారు. ఈ నియామకాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అండగా నిలిచిన బీసీ మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ బీసీ సమాజం ఎన్నో ఏళ్లుగా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర అన్యాయానికి గురవుతుందని ఆయన పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు పార్టీలకు అతీతంగా రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో బీసీ యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సంఘటితంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీసీల హక్కుల సాధన, రాజకీయ భాగస్వామ్యం, సామాజిక న్యాయం లక్ష్యంగా జాతీయ బీసీ యువజన సంఘం చేపట్టే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా జయేష్ రంజన్?

● కేటీఆర్ కారణంగా కేసులో ఇరుక్కున్న అర్వింద్ కుమార్
● వివాదాలు లేని అధికారి జయేష్ రంజన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర యంత్రాంగంలో అత్యంత కీలకమైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి జయేష్ రంజన్‌కు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావు పదవీ కాలం ఈ ఏడాది మార్చి 31తో ముగియనుంది. వాస్తవానికి ఆయన గతేడాది ఆగస్టులోనే రిటైర్ కావాల్సి ఉన్నప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్రం ఏడు నెలల పొడిగింపు ఇచ్చింది. ఇప్పుడు ఆ గడువు ముగుస్తుండటంతో, తదుపరి సీఎస్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ పేరు దాదాపు ఖరారైనట్లు సచివాలయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. సీనియారిటీ పరంగా చూస్తే జయేష్ రంజన్ కంటే ముందు అర్విండ్ కుమార్ వంటి అధికారులు ఉన్నప్పటికీ, ఆయన చుట్టూ ముసురుకున్న వివాదాలు ఆయన అవకాశాలను దెబ్బతీశాయి. ముఖ్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా–ఈ రేసు నిర్వహణ కోసం సుమారు రూ.55 కోట్ల రూపాయలను నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీకి తరలించారనే ఆరోపణలు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కేటీఆర్ నోటి మాట ద్వారా డబ్బులు ట్రాన్స్ ఫర్ చేశారు. కానీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. దాంతో ఆ కేసు మెడకు చుట్టుకుంది. ఈ కేసులో ఆయనపై ప్రాసిక్యూషన్‌కు కేంద్ర ప్రభుత్వం తాజాగా అనుమతి ఇవ్వడం, ఏసీబీ చార్జిషీట్ దాఖలుకు సిద్ధమవ్వడంతో ఆయన పేరు పరిశీలించడం సాధ్యం కాదు. జయేష్ రంజన్ బీఆర్ఎస్ హయాంలో పదేళ్లుగా ఐటీ, పరిశ్రమల శాఖల్లో కీలక పాత్ర పోషించి బీఆర్ఎస్ అధినేతలకు సన్నిహితంగా ఉన్నారనే పేరున్నప్పటికీ, రేవంత్ రెడ్డి సర్కారులోనూ అంతే వేగంగా కలిసిపోయారు. ప్రస్తుతం పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతలతో పాటు జీహెచ్ఎంసీ విభజన వంటి కీలక అంశాలను పర్యవేక్షిస్తూ ప్రభుత్వానికి నమ్మకస్తుడైన అధికారిగా మారారు. ఆయనకున్న క్లీన్ ఇమేజ్, పాలనాపరమైన అనుభవం, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి వద్ద సంపాదించిన విశ్వాసం ఆయనను సీఎస్ రేసులో అందరికంటే ముందు నిలబెట్టాయి. 1992 బ్యాచ్‌కు చెందిన జయేష్ రంజన్, ఐఐఎం కలకత్తా పూర్వ విద్యార్థి కావడమే కాకుండా సివిల్ సర్వీసెస్ టాపర్‌గా కూడా గుర్తింపు పొందారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలోనూ, ఐటీ రంగాన్ని పరుగులు పెట్టించడంలోనూ ఆయనది కీలక పాత్ర. వివాదరహితుడైన అధికారిగా పేరుండటం, పాలనలో కొనసాగింపు ఉండాలని ప్రభుత్వం భావిస్తుండటంతో, మార్చి నెలాఖరులో ఆయనకు బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# ఎన్నిక తుదినిర్ణయం ఆర్వోదే




● కౌన్సిలర్ కిడ్నాప్ కార్పస్ పిటిషన్‌పై విచారణలో తేల్చి చెప్పిన హైకోర్టు ● బీఆర్ఎస్ కౌన్సిలర్ యాదగిరిని హైకోర్టులో హాజరుపర్చిన పోలీసులు ● తమ తండ్రి కనిపించట్లేదని హైకోర్టులో యాదగిరి కుమారుడు హెబియస్ కార్పస్ పిటిషన్ ● బీఆర్ఎస్ తరపున మున్సిపల్ ఛైర్మన్ రేసులో ఉన్నానన్న యాదగిరి ● యాదగిరిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావొద్దని రంగారెడ్డి కలెక్టర్, పోలీసులకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్ : ఎట్టకేలకు ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికకు అడ్డంకి తొలగింది. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో తుదినిర్ణయం ఆర్వోదేనని హైకోర్టు స్పష్టం చేసింది. బీఆర్ఎస్ కౌన్సిలర్ యాదగిరిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావొద్దని రంగారెడ్డి కలెక్టర్, పోలీసులను హైకోర్టు ఆదేశించింది. యాదగిరి స్వచ్ఛందంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ ముగించింది.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠంపై విధించిన స్టేను హైకోర్టు ఎత్తివేసింది. ఛైర్మన్ ఎన్నికపై తుది నిర్ణయం ఆర్వోదేనని స్పష్టం చేసింది. మంగళవారం మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక వేళ తన తండ్రి కనిపించడం లేదని 19వ వార్డు నుంచి గెలుపొందిన యాదగిరి కుమారుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ ఎన్నికపై విచారణ చేపట్టిన హైకోర్టు స్టే విధించింది.

ఇవాళ విచారణకు యాదగిరిని కోర్టులో హాజరుపరచాలని నిన్న హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ క్రమంలో ఇవాళ కోర్టులో విచారణకు కౌన్సిలర్ యాదగిరి హాజరయ్యారు.

**అపహరణపై కోర్టులో పిటిషన్ :** మంగళవారం హైకోర్టు స్టే ఉత్వర్వులు అందే సమయానికి మున్సిపల్ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికైనా కూడా న్యాయస్థానం స్టే కారణంగా ఎన్నికల అధికారి అతనికి ధ్రువీకరణపత్రం ఇవ్వలేదు. 19 వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి అపహరణకు గురయ్యాడని ఆయన కుమారుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయడం, అనూహ్యంగా కౌన్సిలర్ యాదగిరి బీఆర్ఎస్ క్యాంపులో కౌన్సిల్ ఎన్నికకు హాజరవటం వంటి పరిణామాల మధ్య హైకోర్టు ఎన్నికపై స్టే విధించింది.

అంతకు ముందు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది. కౌన్సిల్ హాలులో బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు పరస్పర దాడులు చేసుకున్నారు. రహస్య ఓటింగ్ చేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేయగా నిబంధనల ప్రకారమే ఓటింగ్ నిర్వహించాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టుబట్టారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, పరస్పర దాడులు చోటు చేసుకున్నాయి. ఎన్నికకు ఎక్స్ అఫీషియో సభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి గైర్హాజరయ్యారు.

**బలవంతంగా బాపట్లకు :** హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు బీఆర్ఎస్ కౌన్సిలర్ యాదగిరిని ఇబ్రహీంపట్నం ఉదయం పోలీసులు హైకోర్టులో హాజరుపర్చారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కుమారుడు బలవంతంగా బాపట్ల జిల్లా చీరాల తీసుకెళ్లినట్లు యాదగిరి కోర్టుకు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బీసీ అభ్యర్థిగా మున్సిపల్ ఛైర్మన్ రేసులో ఉన్నాననే బౌన్సర్లను పెట్టి మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఈనెల 16న ఉదయం నుంచి రాత్రి వరకు కారులోనే తిప్పారని వాపోయారు. తనకు బీపీ, షుగర్ ఉన్నా భోజనం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసిన కౌన్సిలర్ యాదగిరి తాను లేకపోతే కోరమ్ ఉండదని భావించే ఈ పని చేశారన్నారు. తాను కనిపించకపోవడంతో తన కుమారుడు పిటిషన్ వేశారని కోర్టులో తెలిపారు.

**తుది నిర్ణయం ఆర్వోదే :** తన మొబైల్ ఫోన్ కూడా మాజీ ఎమ్మెల్యే కుమారుడు ప్రశాంత్ రెడ్డి దగ్గరే ఉందని యాదగిరి కోర్టుకు తెలిపారు. తనకు వారి నుంచి ప్రాణహాని ఉందని భద్రత కల్పించాలని కోరారు. అనారోగ్యం ఉన్నందున రెండు రోజులు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటానని విజ్ఞప్తి చేశారు. ఛైర్మన్ ఎన్నిక విషయంలోనే యాదగిరి మాట మారుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. బీఆర్ఎస్ ఛైర్మన్ అభ్యర్థికి ఇప్పటికే 15 మంది అభ్యర్థుల మద్దతు ఉందని, చట్ట ప్రకారం ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక సకాలంలో జరగాలన్న మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన న్యాయస్థానం ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక నిర్ణయం ఆర్వోదేనని స్పష్టం చేసింది.

## వేలి ముద్రగాళ్లు కూడా సీఎం అవుతారు

● కష్టపడితే కానీ ఐఏఎస్, ఐపీఎస్‌లు కాలేరు ● దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మంత్రి కొండా సురేఖ మరోసారి వార్తల్లో నిలిచారు. వేలి ముద్రగాళ్లు కూడా సీఎంలు అవుతారు అంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. చాలా కష్టపడి ఐఏఎస్, ఐపీఎస్‌లు అయిన వారు కూడా చివరికి తాము చెప్పింది వినాల్సి వస్తుందని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెను సంచలనంగా మారాయి. తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అటు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి తీవ్ర నష్టాన్ని తెస్తున్నాయి. గతంలో సినీ నటుడు నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులపై తీవ్ర విమర్శలు చేసి పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంగళవారం రోజున ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన 10వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ.. సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు.

## ఇబ్రాహింపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికకు అడ్డంకి తొలగింది. ఛైర్మన్ ఎన్నికపై తుది నిర్ణయం ఆర్వోదేనని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. 19వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన ఆకుల యాదగిరిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దని జిల్లా కలెక్టర్, పోలీసులను ఆదేశించింది. యాదగిరి కనిపించడం లేదంటూ ఆయన కుమారుడు హరికాంత్ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై నేడు హైకోర్టు విచారణ జరిపింది. యాదగిరి స్వచ్ఛందంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

## రోడ్ల అభివృద్ధికి పారదర్శకంగా నిధులను వినియోగించాలి

● అభివృద్ధిలో రోడ్లు భవనాల శాఖది కీలక పాత్ర
● నిధులపై కేంద్ర మంత్రులను కలుస్తాం ● రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు, భవనాల శాఖ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బడ్జెట్ అంచనాలు ఉండాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, భవనాల శాఖ 2026–27 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సచివాలయంలో ఇవాళ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఈఎన్సీలు మోహన్ నాయక్, జయ భారతి, సీఈలు శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వసంత్ నాయక్, బీవీ రావు, లింగారెడ్డి, నర్సింగ్‌రావు, పలువురు ఆర్ అండ్‌బీ అధికారులు హాజరయ్యారు. గత ఏడాది బడ్జెట్, పనుల పురోగతి, విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి కోమటిరెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు, భవనాల శాఖ కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బడ్జెట్ అంచనాలు ఉండాలని అధికారులను ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 2047 రైజింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్‌వర్క్ అభివృద్ధి.. అత్యంత కీలకమని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర రోడ్ నెట్‌వర్క్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. 'హ్యామ్' రోడ్ల నిర్మాణంతో రాష్ట్రవ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నామని తెలిపారు.

ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశామని.. అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 8వ లైన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని వివరించారు. ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి మరోసారి కోరతామని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు ఇదని... ఇది పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్రప్రభుత్వం సహకారం అందించే ఆయా ప్రాజెక్టుల్లో వేగం పెంచాలన్నారు. ఈ విషయంలో తాను కేంద్ర మంత్రులను కలుస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందిం చడంతో పాటు క్రమశిక్షణను పెంచుతా యన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## క్యాతన్‌పల్లిలో హైడ్రామా

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: మంత్రి వివేక్ వెంకట స్వామి కాన్వాయ్‌పై దాడి కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లిలో బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తత వాతావారణం కొనసాగుతోంది. పోలీసులు గేటు తీసుకుని లోపలికి వెళ్లే సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున అడ్డుకున్నారు. కార్యకర్తలను పోలీసులు చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. అరెస్ట్‌కు ముందు బాల్క సుమన్ మాట్లాడుతూ.. "సభ్య సమాజం తలదించుకునే చర్యలు క్యాతన్‌పల్లిలో జరుగుతున్నాయి.. 22 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 7 వార్డులే గెలిచింది.. కానీ మేము, సీపీఐ పార్టీ కలిసి 14 గెలిచాం. మంత్రి వివేక్‌కు కలెక్టర్ కుమార్ దీపక్ తొత్తుగా మారారు. ఆర్‌ఓబి వద్ద ఆపారు. అందుకే నిరసన వ్యక్తం చేశాం. రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ మంత్రి వివేక్ ఇంట్లో పని మనిషిలా మారారు. రాళ్ళు విసిరింది కాంగ్రెస్ పార్టీ నాయకులే. మా నాయకుడు మూల రాజిరెడ్డి కారు ధ్వంసం అయింది. కొట్టింది పోలీసులు, రాళ్ళు వేసింది కాంగ్రెస్ వాళ్ళు.. కేసులు మా మీద వేస్తారా? కొంత మంది పోలీసులు ఊడిగం చేస్తున్నారు. సంఖ్యా బలం లేకున్నా క్యాతన్‌పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే కుట్రలో భాగంగానే ఇదంతా చేస్తున్నారు. మంత్రి వివేక్, ఎంపీ గడ్డం వంశీ మున్సిపల్ హాల్‌లో ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారు. మంత్రి వివేక్, ఎంపీ గడ్డం వంశీ ముందే మా మహిళా కౌన్సిలర్లను తాకారు. దౌర్జన్యం మంత్రే చేసి నన్నే రౌడీ అంటున్నారు. రౌడీయిజం చేస్తున్నది మంత్రి వివేక్, ఆయన కొడుకే. ఈ ప్రాంతాన్ని ఫ్యాక్షన్ ప్రాంతంగా తయారు చేస్తున్నారు. మేము అధికారంలో ఉండగా ఎప్పుడైనా బెదిరించామా.. దాడులు చేసామా? జైల్లో పెట్టామా? ప్రజా తీర్పులో మంత్రి వివేక్ అపహాస్యం చేస్తున్నారు కాబట్టి మేము నిలదీస్తున్నాం. మీరు మీ కాంగ్రెస్ కౌన్సిలర్లను రెచ్చగొట్టి మా మహిళా కౌన్సిలర్ల మీద దాడులు చేయిస్తారా? కేసులకు భయపడేది లేదు.. జైల్లో పెట్టినా సరే.. ప్రజల కోసం గట్టిగా కొట్లాడుతాం." అని బాల్క సుమన్ తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో పలు కోర్టులకు బాంబు బెదిరింపులు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా నాంపల్లి, రాజమండ్రి, కరీంనగర్ ప్రాంతాల్లోని కోర్టుల్లో బాంబులు పెట్టామని హెచ్చరించినట్టు సమాచారం అందింది. ముఖ్యంగా నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు కూడా బెదిరింపు మెయిల్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. బాంబు బెదిరింపు సంబంధించిన ఈమెయిల్‌లో మధ్యాహ్నం 12:05 గంటలకు బాంబులు పేలుతాయని పేర్కొనడంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. కోర్టు ప్రాంగణాల్లో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను బయటకు పంపించి బాంబ్ స్క్వాడ్‌తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అధికారుల సమాచారం ప్రకారం ఇప్పటివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ బెదిరింపు మెయిల్స్ ఫేక్ అయ్యే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. అయినప్పటికీ భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసి అన్ని కోర్టు ప్రాంగణాలను పూర్తిగా తనిఖీ చేశారు. మూడు క్రిమినల్ కోర్టులకు ఒకేసారి ఒకే సమయానికి బెదిరింపు మెయిల్స్ రావడం పోలీసులను మరింత అప్రమత్తం చేసింది. రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఈమెయిల్స్ ఒకే వ్యక్తి లేదా ఒకే మూలం నుంచి వచ్చినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. ఈమెయిల్స్ పంపిన వ్యక్తులు ఎవరు అనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గతంలో కూడా ఇలాంటి బెదిరింపు మెయిల్స్ పంపిన ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఈసారి కేసును సీరియస్‌గా తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## దీన్ దయాల్‌ఉపాధ్యాయ ఎందరికో ఆదర్శం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఎందరికి ఆదర్శం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు.

బుధవారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాఅభియాన్ కార్యక్రమం హైదరాబాదులో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల బిజెపి నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థ గత) బి ఎల్ సంతోష్ జి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ అభయ్ పాటిల్, బిజెపి జాతీయ సహ ప్రధాన కార్యదర్శి (సంస్థ గత) శివ ప్రకాష్ జి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు, ఆంధ్రప్రదేశ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, బిజెపి దక్షిణాది రాష్ట్రాల మహా ప్రశిక్షణ అభియాన్ ఇంచార్జ డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థ గత) చంద్రశేఖర్ జి తదితరులు పాల్గొన్నారు.




# విశాఖ సముద్రతీరంలో అద్భుతం

- ఘనంగా అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ
- రాష్ట్రపతి సమక్షంలో భారత నౌకాదళ శక్తి ప్రదర్శన
- 71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఐఎన్ఎస్ సుమేధపై సముద్ర విన్యాసాలు వీక్షించిన గవర్నర్, ముఖ్యమంత్రి
- ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ దృఢ సంకల్పానికి ప్రతీకగా ఐఎఫ్ఆర్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తూర్పు తీరాన అలల నడుమ దేశ గర్వకారణమైన దృశ్యం ఆవిష్కృతమైంది. విశాఖ సముద్రతీరంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్ ) భారత నౌకాదళ శక్తి, శౌర్యం, వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన అతిథిగా హాజరై 71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించడం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తెచ్చింది. సముద్ర మధ్యలో సమచ్ఛన్నంగా నిలిచిన యుద్ధ నౌకల పరంపర భారత సముద్ర సరిహద్దుల భద్రతపై దేశం కలిగిన అంకితభావాన్ని ప్రతిబింబించింది. యుద్ధ నౌకల సైరన్లు, గౌరవ వందనాలతో విశాఖ తీరప్రాంతం దేశభక్తి భావాలతో మార్మోగింది.



విశాఖ సముద్ర తీరంలో బుధవారం ఉదయం నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఆర్ఎఫ్) కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధానంగా ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశేష అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రం నుంచి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, తూర్పు నౌకా దళ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాలు పాల్గొన్నారు. నేవీ సిబ్బంది గౌరవ వందనాన్ని రాష్ట్రపతి ముర్ము స్వీకరించారు.

**నౌకాదళ విన్యాసాల అద్భుత ప్రదర్శన**

అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ సందర్భంగా యుద్ధ నౌకల పరేడ్, సాంకేతిక సామర్థ్యాల ప్రదర్శన, సముద్ర భద్రతా విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తూర్పు తీరంలో నిర్వహించిన ఈ మహత్తర కార్యక్రమం భారత నౌకాదళ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. సముద్ర మార్గాల భద్రత, వ్యూహాత్మక సిద్ధత, సాంకేతిక ఆధునీకరణలో భారత్ సాధించిన పురోగతి స్పష్టంగా కనిపించింది.

**ఐఎన్ఎస్ సుమేధ పై విన్యాసాల వీక్షణ**

రాష్ట్రపతి ప్రత్యేక నౌక ఐఎన్ఎస్ సుమేధ పై ప్రయాణిస్తూ సముద్ర విన్యాసాలను వీక్షించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ అద్భుత దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. యుద్ధ నౌకల పరేడ్, సముద్ర రక్షణ విన్యాసాలు, వ్యూహాత్మక సమన్వయం, సాంకేతిక సామర్థ్యాల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థమైన కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు, సముద్ర గస్తీ సామర్థ్యాలు స్పష్టంగా ప్రతిఫలించాయి.



**71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్**

ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నౌకాదళానికి చెందిన డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు, సబ్‌మరైన్‌లు, పేట్రోల్ వెసల్స్ తదితర యుద్ధ నౌకలు పాల్గొన్నాయి. 71 యుద్ధ నౌకలు రాష్ట్రపతికి గౌరవ వందనం ఇవ్వడం విశేషంగా నిలిచింది. ఇది దేశ రక్షణ శక్తి పెరుగుతున్న దిశకు సంకేతంగా భావించబడుతోంది. నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి, తూర్పు నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, పశ్చిమ నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

**ఆత్మనిర్భర్ భారత్, రక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ రక్షణ రంగం విప్లవాత్మక మార్పులను చవిచూస్తోందని నాయకులు పేర్కొన్నారు. స్వదేశీ నౌక నిర్మాణం, రక్షణ తయారీ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో ముందడుగు, సముద్ర భద్రతా మౌలిక సదుపాయాల విస్తరణ,ఇవన్నీ భారత నౌకాదళాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక స్పష్టతతో భారత్ తన పాత్రను మరింత బలపరుచుకుంటోంది. సముద్ర మార్గాల భద్రత, అంతర్జాతీయ సహకారం, శాంతి పరిరక్షణలో భారత్ కీలక భాగస్వామిగా నిలుస్తోంది.

**ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ గుర్తింపు**

ఈ ప్రతిష్ఠాత్మక గ్లోబల్ నౌకాదళ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్రానికి గౌరవకారణంగా నిలిచింది. విశాఖపట్నం మరోసారి దేశ రక్షణ చరిత్రలో ప్రత్యేక మైలురాయిగా నిలిచింది. ప్రపంచ దేశాల నౌకాదళ ప్రతినిధులు హాజరుకావడం ద్వారా విశాఖ నగరానికి అంతర్జాతీయ ప్రాధాన్యం మరింత పెరిగింది. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ భారత సముద్ర శక్తి, వ్యూహాత్మక దృఢ సంకల్పం, శాంతి కోసం శక్తి అనే సిద్ధాంతానికి ప్రతీకగా నిలిచింది. అలల మధ్య ఆవిష్కృతమైన ఈ వైభవం భారత్ ప్రపంచ వేదికపై మరింత విశ్వాసంతో ముందుకు సాగుతోందనే సందేశాన్ని స్పష్టంగా తెలియజేసింది.

**ప్రముఖుల హాజరు**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపు, నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి, తూర్పు నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, పశ్చిమ నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ దేశాల నౌకాదళ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఇళ్ల మంజూరీలో పారదర్శకత

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం
- ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ (ఎల్1) కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఎల్2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ం 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2బిహెచ్‌కె ఇల్లు పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్ధిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2బిహెచ్‌కె లబ్ధిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

- జీవో నెం.317తో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తున్నాం
- పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన సందర్భంగా మంత్రి సీతక్క
- మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్యదర్శులు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను అభినందించిన మంత్రి, గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. జీవో నెం.317 కారణంగా స్థానికత కోల్పోయి దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాల పాటు అంతర్ జిల్లా డిప్యూటేషన్‌పై నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. జీవో ప్రతులను మంత్రి సీతక్క చేతుల మీదుగా స్వీకరించిన కార్యదర్శులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూలమైన ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందని, అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించి అంతర్ జిల్లా డిప్యూటేషన్లకు అనుమతి ఇచ్చామని తెలిపారు. ఈ నిర్ణయంతో 223 మంది పంచాయతీ కార్యదర్శులకు గణనీయమైన ఊరట లభించిందన్నారు. మిగిలిన సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. జీవో నెం.317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తూ అంతర్ జిల్లా డిప్యూటేషన్లకు అనుమతులు మంజూరు చేసినందుకు మంత్రి సీతక్కకు కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క కృషి వల్లే జీవో నెం.317లో ఉన్న లోపాలను సరిదిద్దే దిశగా పంచాయతీ రాజ్ శాఖ ముందంజలో నిలిచిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఏ అధ్యక్షుడు పి. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీనివాస్, ట్రెజరర్ జె. పాండరినాథ్, ఉపాధ్యక్షుడు సి. నాగేశ్, అర్గనైజింగ్ సెక్రటరి బి. సురేష్ గౌడ్, ఈసీ సభ్యులు ఎం. కవితా దేవి, ఆర్. వేణు తదితరలు డైరి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నిక
- 26 నోటిఫికేషన్.. మార్చి 16న పోలింగ్
- మార్చి 5 నుంచి నామినేషన్లు.. మార్చి 9 నామినేషన్ల ఉపసంహరణకు గడువు
- బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కేఆర్ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీల పదవీ కాలం ఏప్రిల్ 9తో పూర్తి




తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 10 రాష్ట్రాల్లోని 37 మంది రాజ్యసభ సభ్యుల పదవీ కాలం పూర్తికాబోతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆయా స్థానాల్లో సభ్యులను ఎన్నుకోవడానికి షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 26 నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. మార్చి 16న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 5 నామినేషన్లకు.. మార్చి 9 నామినేషన్ల ఉపసంహరణకు గడువు. మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజున ఫలితాలు ప్రకటించనున్నారు. తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కేఆర్ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీల పదవీ కాలం ఏప్రిల్ 9తో పూర్తికానుంది. ఆ రెండు స్థానాలకూ ఎన్నికలు జరగనున్నాయి.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

- నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ
- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః : గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము




కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్(క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.

మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్‌పీజీ+) సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీ) మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు.

కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ గా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**ఫారం - 7**
(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1) సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**రూఢీ ప్రకటన**

జి1/4805/2025 తేదీ: 06-02-2026
ఫైల్ నెం. సి/137/2025 తేదీ: .01-2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశాను సారం నల్లగొండ జిల్లా మరియు నార్కెట్పల్లి మండలం శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో విస్తీర్ణం: ఎ. 0.09 గుంటల పట్టా సర్వే. నెం, 586 ప్రజా ప్రయోజనార్థం ఉదయాసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో భాగంగా ఎడమ ప్రధాన కాలువ యొక్క ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (U.S.L.I.S) యందలి ఎడమ ప్రధాన కాలువ యొక్క డి-1 యందు కి.మీ. 6.900 నుండి 7.000 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో విస్తీర్ణం ఎ. 0.09 గు.లు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారిచేయనైనది.

**షెడ్యూల్**
గ్రామం: శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం మండలం: నార్కెట్ పల్లి జిల్లా: నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. భూమి స్వభావం ఖుష్కి/తరి/ పట్టా/ప్రభుత్వ విస్తీర్ణం | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం. | భూమిని కోల్పోయే రైతు పేరు తండ్రి/ భర్త పేరు | ప్రదేశము పై ఉన్న చెట్లు/ నిర్మాణములో ఉన్న ఇతరములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 586 ఖుష్కి/పట్టా 0.09 | 0.09 | పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి | -- |
| మొత్తం విస్తీర్ణం | | ఎ.0.09 గుం.లు | | |

ప్రతిపాదిత భూమి భూసేకరణ చట్టము, 2013 నెం. 30/2013 లోని సెక్షన్ 15 ప్రకారం సంబంధిత భూ యజమానుల నుండి ముసాయిద నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో అభ్యంతరములు స్వీకరణ మరియు తగిన విచారణ తదుపరి సెక్షన్ 19/1 ప్రకారం డిక్లరేషన్ జారిచేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరం లేదు.

ప్రతిపాదిత భూ సేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాన్ ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్ & ఆర్ & ఎల్.ఏ, యూనిట్-2, నల్లగొండ కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టరు ఆర్ & ఆర్ ఎల్.ఏ. విభాగం-2, నల్లగొండ | సం/ అదనపు కలెక్టర్ నల్లగొండ | సం/ జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR.Ro.No.1186/LA-PP/ADVT/PUB/2025-26



**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
EE-II, (56-కొంపల్లి, దుండిగల్ & మేడ్చల్), కుత్బుల్లాపూర్ జోన్
**సీల్డ్ కొటేషన్ ప్రకటన**

నోటీసు నెం.02/Sealed Quotation/(C-56,59&60)/CMC/2025-26, తేదీ: 18-02-2026

క్రమ సంఖ్య: 1. క్రింద ప్రస్తావించబడిన పనికి అధీకృత డీలర్లు/ఏజన్సీల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనది. పని పేరు: కుత్బుల్లాపూర్ జోన్, సిఎంసి అర్బన్ బయోడైవర్సిటీ విభాగం కోసం పూర్తి స్పెసిఫికేషన్లతో పాటు 5000 లీటర్ల సామర్థ్యం కలిగిన (8) వాటర్ ట్యాంకర్ వాహనాల సేకరణకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి. కొటేషన్లు సమర్పించుటకు ప్రారంభతేదీ మరియు సమయం: 19-02-2026 మ॥ 12.00 గం॥లు. కొటేషన్లు సమర్పించుటకు ముగింపు తేదీ మరియు సమయం : 27-02-2026 మ॥ 12.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: సీల్డ్ కొటేషన్లు సమర్పించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC, సర్కిల్ - 20, ఎస్ఎల్‌పి జోన్, GHMC, సెల్: 7995468066/7331181426. గమనిక: యూనిట్లతో రేట్లు ప్రతిపాదించబడతాయి
సంబంధిత అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC మరియు హెడ్ డ్రాఫ్ట్‌మన్, QBZ, CMC చిరునామా. పైన పేర్కొన్న పనికి సంబంధించిన మరిన్ని వివరాలను O/o ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC నుండి పొందవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-56, 59&60, QBZ, CMC
DIPR.RO.No.15557-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-02-2026



**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)
AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)
**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 22630000038200, పెండ్లి విశ్వ తేజ, పెండ్లి లక్ష్మీ | 27-May-25 Rs. 33,30,761/- 26-మే-25 నాటికి ముప్పై మూడు లక్షల ముప్పై వేల ఏడు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 13-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** హనుమకొండ రెవెన్యూ గ్రామం మరియు మండలం యొక్క 1218/B, 1219, 1221 మరియు 1222 సర్వే నంబర్లలోని ప్లాట్ నంబర్ E -7లో 266.66 చదరపు గజాలు లేదా 222.00 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్‌తో ఉన్న ప్రస్తుత RCC గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల ఇల్లు, హనుమకొండ రెవెన్యూ గ్రామం మరియు మండలం యొక్క 1215.50 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ వైశాల్యం మరియు 1285.62 చదరపు అడుగుల మొదటి అంతస్తు ప్లింత్ వైశాల్యం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని హనుమకొండ జిల్లాలోని రెడ్డి కాలనీలో ఉంది మరియు ఇది సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వరంగల్ R 0 పరిధిలో ఉంది మరియు సరిహద్దు: తూర్పు: ప్లాట్ నంబర్ E-2లో R కుమారస్వామి యొక్క ఇల్లు నంబర్ 3-9-55/20/A, పశ్చిమం: 30-0 వెడల్పు గల సిసి రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. E-8లో Ch శృతిమ ఇంటి నెం. 3-9-55/19/B, దక్షిణం: ప్లాట్ నెం. E-6లో A రాజు ఇంటి నెం. 3-9-55/18/1 మరియు ఇంటి నెం. 3-9-55/18/3 | | |
| (Loan A/C No.) 22660000629798, పులిచెరి రజిత, పులిచెరి అంజయ్య | 3-Oct-25 Rs. 8,93,903/- 26-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల తొంబై మూడు వేల తొమ్మిది వందల మూడు రూపాయలు మాత్రమే | 14-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి నంబర్ 20-5-37/1 లో ఓపెన్ ప్లేస్ ఉన్న ఇల్లు 232.22 చదరపు గజాలకు సమానం. 194.16 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అకౌంటెంట్ షీట్ రూఫ్ ప్లింత్ వైశాల్యం 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. వరంగల్ కోట, పశ్చిమ కోట వద్ద ఉంది. వరంగల్ నగరం మరియు జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితిలో మరియు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో వరంగల్ మరియు ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క అధికార పరిధి వరంగల్ కోట మరియు కింది సరిహద్దులలో తూర్పున; 12 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇంటి నంబర్ 20-5-44/1, వి నరేందర్, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నంబర్ 20-5-37 భాగం. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 18/02/2026
స్థలం : వరంగల్, తెలంగాణ
సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

రాష్ట్రీయం తెలంగాణ

# విశాఖ సముద్రతీరంలో అద్భుతం

- ఘనంగా అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ
- రాష్ట్రపతి సమక్షంలో భారత నౌకాదళ శక్తి ప్రదర్శన
- 71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఐఎన్ఎస్ సుమేధపై సముద్ర విన్యాసాలు వీక్షించిన గవర్నర్, ముఖ్యమంత్రి
- ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ దృఢ సంకల్పానికి ప్రతీకగా ఐఎఫ్ఆర్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తూర్పు తీరాన అలల నడుమ దేశ గర్వకారణమైన దృశ్యం ఆవిష్కృతమైంది. విశాఖ సముద్రతీరంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్ ) భారత నౌకాదళ శక్తి, శౌర్యం, వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన అతిథిగా హాజరై 71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించడం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తెచ్చింది. సముద్ర మధ్యలో సమచ్ఛన్నంగా నిలిచిన యుద్ధ నౌకల పరంపర భారత సముద్ర సరిహద్దుల భద్రతపై దేశం కలిగిన అంకితభావాన్ని ప్రతిబింబించింది. యుద్ధ నౌకల సైరన్లు, గౌరవ వందనాలతో విశాఖ తీరప్రాంతం దేశభక్తి భావాలతో మార్మోగింది.

విశాఖ సముద్ర తీరంలో బుధవారం ఉదయం నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఆర్ఎఫ్) కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధానంగా ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశేష అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రం నుంచి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, తూర్పు నౌకా దళ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాలు పాల్గొన్నారు. నేవీ సిబ్బంది గౌరవ వందనాన్ని రాష్ట్రపతి ముర్ము స్వీకరించారు.



**నౌకాదళ విన్యాసాల అద్భుత ప్రదర్శన**

అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ సందర్భంగా యుద్ధ నౌకల పరేడ్, సాంకేతిక సామర్థ్యాల ప్రదర్శన, సముద్ర భద్రతా విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తూర్పు తీరంలో నిర్వహించిన ఈ మహత్తర కార్యక్రమం భారత నౌకాదళ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. సముద్ర మార్గాల భద్రత, వ్యూహాత్మక సిద్ధత, సాంకేతిక ఆధునీకరణలో భారత్ సాధించిన పురోగతి స్పష్టంగా కనిపించింది.

**ఐఎన్ఐఎస్ సుమేధ పై విన్యాసాల వీక్షణ**

రాష్ట్రపతి ప్రత్యేక నౌక ఐఎన్ఎస్ సుమేధ పై ప్రయాణిస్తూ సముద్ర విన్యాసాలను వీక్షించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ అద్భుత దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. యుద్ధ నౌకల పరేడ్, సముద్ర రక్షణ విన్యాసాలు, వ్యూహాత్మక సమన్వయం, సాంకేతిక సామర్థ్యాల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థమైన కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు, సముద్ర గస్తీ సామర్థ్యాలు స్పష్టంగా ప్రతిఫలించాయి.





**71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్**

ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నౌకాదళానికి చెందిన డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు, సబ్‌మరైన్‌లు, పేట్రోల్ వెసల్స్ తదితర యుద్ధ నౌకలు పాల్గొన్నాయి. 71 యుద్ధ నౌకలు రాష్ట్రపతికి గౌరవ వందనం ఇవ్వడం విశేషంగా నిలిచింది. ఇది దేశ రక్షణ శక్తి పెరుగుతున్న దిశకు సంకేతంగా భావించబడుతోంది. నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి, తూర్పు నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, పశ్చిమ నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

**ఆత్మనిర్భర్ భారత్, రక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ రక్షణ రంగం విప్లవాత్మక మార్పులను చవిచూస్తోందని నాయకులు పేర్కొన్నారు. స్వదేశీ నౌక నిర్మాణం, రక్షణ తయారీ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో ముందడుగు, సముద్ర భద్రతా మౌలిక సదుపాయాల విస్తరణ,ఇవన్నీ భారత నౌకాదళాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక స్పష్టతతో భారత్ తన పాత్రను మరింత బలపరుచుకుంటోంది. సముద్ర మార్గాల భద్రత, అంతర్జాతీయ సహకారం, శాంతి పరిరక్షణలో భారత్ కీలక భాగస్వామిగా నిలుస్తోంది.

**ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ గుర్తింపు**

ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ నౌకాదళ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్రానికి గౌరవకారణంగా నిలిచింది. విశాఖపట్నం మరోసారి దేశ రక్షణ చరిత్రలో ప్రత్యేక మైలురాయిగా నిలిచింది. ప్రపంచ దేశాల నౌకాదళ ప్రతినిధులు హాజరుకావడం ద్వారా విశాఖ నగరానికి అంతర్జాతీయ ప్రాధాన్యం మరింత పెరిగింది. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ భారత సముద్ర శక్తి, వ్యూహాత్మక దృఢ సంకల్పం, శాంతి కోసం శక్తి అనే సిద్ధాంతానికి ప్రతీకగా నిలిచింది. అలల మధ్య ఆవిష్కృతమైన ఈ వైభవం భారత్ ప్రపంచ వేదికపై మరింత విశ్వాసంతో ముందుకు సాగుతోందనే సందేశాన్ని స్పష్టంగా తెలియజేసింది.

**ప్రముఖుల హాజరు**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపు, నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి, తూర్పు నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, పశ్చిమ నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ దేశాల నౌకాదళ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఇళ్ల మంజూరీలో పారదర్శకత

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం
- ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ (ఎల్1) కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఎల్2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ం 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2బిహెచ్‌కె ఇల్లు పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్ధిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2బిహెచ్‌కె లబ్ధిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

- జీవో నెం.317తో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తున్నాం
- పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన సందర్బంగా మంత్రి సీతక్క
- మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్యదర్శులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను అభినందించిన మంత్రి, గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. జీవో నెం.317 కారణంగా స్థానికత కోల్పోయి దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాల పాటు అంతర్ జిల్లా డిప్యూటేషన్‌పై నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. జీవో ప్రతులను మంత్రి సీతక్క చేతుల మీదుగా స్వీకరించిన కార్యదర్శులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూలమైన ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందని, అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించి అంతర్ జిల్లా డిప్యూటేషన్లకు అనుమతి ఇచ్చామని తెలిపారు. ఈ నిర్ణయంతో 223 మంది పంచాయతీ కార్యదర్శులకు గణనీయమైన ఊరట లభించిందన్నారు. మిగిలిన సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. జీవో నెం.317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తూ అంతర్ జిల్లా డిప్యూటేషన్లకు అనుమతులు మంజూరు చేసినందుకు మంత్రి సీతక్కకు కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క కృషి వల్లే జీవో నెం.317లో ఉన్న లోపాలను సరిదిద్దే దిశగా పంచాయతీ రాజ్ శాఖ ముందంజలో నిలిచిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఏ అధ్యక్షుడు పి. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీనివాస్, ట్రెజరర్ జె. పాండరినాథ్, ఉపాధ్యక్షుడు సి. నాగేశ్, అర్గనైజింగ్ సెక్రటరి బి. సురేష్ గౌడ్, ఈసీ సభ్యులు ఎం. కవితా దేవి, ఆర్. వేణు తదితరలు డైరి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నిక
- 26 నోటిఫికేషన్.. మార్చి 16న పోలింగ్
- మార్చి 5 నుంచి నామినేషన్లు.. మార్చి 9 నామినేషన్ల ఉపసంహరణకు గడువు
- బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కేఆర్ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీల పదవీ కాలం ఏప్రిల్ 9తో పూర్తి




తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 10 రాష్ట్రాల్లోని 37 మంది రాజ్యసభ సభ్యుల పదవీ కాలం పూర్తికాబోతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆయా స్థానాల్లో సభ్యులను ఎన్నుకోవడానికి షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 26 నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. మార్చి 16న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 5 నామినేషన్లకు.. మార్చి 9 నామినేషన్ల ఉపసంహరణకు గడువు. మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజున ఫలితాలు ప్రకటించనున్నారు. తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కేఆర్ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీల పదవీ కాలం ఏప్రిల్ 9తో పూర్తికానుంది. ఆ రెండు స్థానాలకూ ఎన్నికలు జరగనున్నాయి.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

- నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ
- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః : గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము




కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్(క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.

మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్పీజీ+) సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (+జిసిసి) మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు.

కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ గా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు.


తెలంగాణ ప్రభుత్వము
ఫారం - 7
(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1) సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
రూఢీ ప్రకటన

జి1/4805/2025 తేది: 06-02-2026
ఫైల్ నెం. సి/137/2025 తేది: .01-2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశాను సారం నల్లగొండ జిల్లా మరియు నార్కెట్పల్లి మండలం శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో విస్తీర్ణం: ఎ. 0.09 గుంటల పట్టా సర్వే. నెం, 586 ప్రజా ప్రయోజనార్థం ఉదయాసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో భాగంగా ఎడమ ప్రధాన కాలువ యొక్క ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (U.S.L.I.S) యందలి ఎడమ ప్రధాన కాలువ యొక్క డి-1 యందు కి.మీ. 6.900 నుండి 7.000 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో విస్తీర్ణం ఎ. 0.09 గు.లు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారిచేయనైనది.

షెడ్యూల్
గ్రామం: శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం మండలం: నార్కెట్ పల్లి జిల్లా: నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. భూమి స్వభావం ఖుష్కి/తరి/ పట్టా/ప్రభుత్వ విస్తీర్ణం | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం. | భూమిని కోల్పోయే రైతు పేరు తండ్రి/ భర్త పేరు | ప్రదేశము పై ఉన్న చెట్లు/ నిర్మాణములో ఉన్న ఇతర ములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 586 ఖుష్కి/పట్టా 0.09 | 0.09 | పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి | -- |
| మొత్తం విస్తీర్ణం | | ఎ.0.09 గుం.లు | | |

ప్రతిపాదిత భూమి భూసేకరణ చట్టము, 2013 నెం. 30/2013 లోని సెక్షన్ 15 ప్రకారం సంబంధిత భూ యజమానుల నుండి ముసాయిద నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో అభ్యంతరములు స్వీకరణ మరియు తగిన విచారణ తదుపరి సెక్షన్ 19/1 ప్రకారం డిక్లరేషన్ జారిచేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరం లేదు.

ప్రతిపాదిత భూ సేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాన్ ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్ & ఆర్ & ఎల్.ఏ, యూనిట్-2, నల్లగొండ కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టరు ఆర్ & ఆర్ ఎల్.ఏ. విభాగం-2, నల్లగొండ | సం/ అదనపు కలెక్టర్ నల్లగొండ | సం/ జిల్లా కలెక్టర్ నల్లగొండ
DIPR.Ro.No.1186/LA-PP/ADVT/PUB/2025-26



గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
EE-II, (56-కొంపల్లి, దుండిగల్ & మేడ్చల్), కుత్బుల్లాపూర్ జోన్
సీల్డ్ కొటేషన్ ప్రకటన

నోటీసు నెం.02/Sealed Quotation/(C-56,59&60)/CMC/2025-26, తేది: 18-02-2026
క్రమ సంఖ్య: 1. క్రింద ప్రస్తావించబడిన పనికి అధీకృత డీలర్లు/ఏజన్సీల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనది. పని పేరు: కుత్బుల్లాపూర్ జోన్, సిఎంసి అర్బన్ బయోడైవర్సిటీ విభాగం కోసం పూర్తి స్పెసిఫికేషన్లతో పాటు 5000 లీటర్ల సామర్థ్యం కలిగిన (8) వాటర్ ట్యాంకర్ వాహనాల సేకరణకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి. కొటేషన్లు సమర్పించుటకు ప్రారంభతేది మరియు సమయం: 19-02-2026 మ॥ 12.00 గం॥లు. కొటేషన్లు సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం : 27-02-2026 మ॥ 12.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: సీల్డ్ కొటేషన్లు సమర్పించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC, సర్కిల్ - 20, ఎస్ఎల్‌పి జోన్, GHMC, సెల్: 7995468066/7331181426. గమనిక: యూనిట్లతో రేట్లు ప్రతిపాదించబడతాయి
సంబంధిత అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC మరియు హెడ్ డ్రాఫ్ట్స్‌మన్, QBZ, CMC చిరునామా. పైన పేర్కొన్న పనికి సంబంధించిన మరిన్ని వివరాలను O/o ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC నుండి పొందవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-56, 59&60, QBZ, CMC
DIPR.RO.No.15557-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-02-2026



AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)
AU SMALL FINANCE BANK – A SCHEDULED COMMERCIAL BANK
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)
అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

“ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్”, “ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్” తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి “సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] [illegible]

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు మొత్తం | | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| (Loan A/C No.) 22630000038200, పెండ్ల వెళ్ళ తేజ, పెండ్ల లక్ష్మి | 27-May-25 | Rs. 33,30,761/- 26-మే-25 నాటికి ముప్పై మూడు లక్షల ముప్పై వేల ఏడు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 13-Feb-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: [illegible] | | | |
| (Loan A/C No.) 22660000629798, పులిపాక రజిత, పులిపాక అంజయ్య | 3-Oct-25 | Rs. 8,93,903/- 26-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల తొంబై మూడు వేల తొమ్మిది వందల మూడు రూపాయలు మాత్రమే | 14-Feb-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: [illegible] | | | |

[illegible]

తేదీ : 18/02/2026
స్థలం : వరంగల్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్




# విశాఖ సముద్రతీరంలో అద్భుతం

## ఇళ్ల మంజూరీలో పారదర్శకత

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం
- ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ (ఎల్1) కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఎల్2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ం 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2బిహెచ్కె ఇల్లు పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు. ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్ధిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2బిహెచ్కె లబ్ధిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

- జీవో నెం.317తో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తున్నాం
- పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన సందర్భంగా మంత్రి సీతక్క
- మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్యదర్శులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను అభినందించిన మంత్రి, గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. జీవో నెం.317 కారణంగా స్థానికత కోల్పోయి దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాల పాటు అంతర్ జిల్లా డిప్యూటేషన్‌పై నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. జీవో ప్రతులను మంత్రి సీతక్క చేతుల మీదుగా స్వీకరించిన కార్యదర్శులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూలమైన ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందని, అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించి అంతర్ జిల్లా డిప్యూటేషన్లకు అనుమతి ఇచ్చామని తెలిపారు. ఈ నిర్ణయంతో 223 మంది పంచాయతీ కార్యదర్శులకు గణనీయమైన ఊరట లభించిందన్నారు. మిగిలిన సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. జీవో నెం.317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తూ అంతర్ జిల్లా డిప్యూటేషన్లకు అనుమతులు మంజూరు చేసినందుకు మంత్రి సీతక్కకు కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క కృషి వల్లే జీవో నెం.317లో ఉన్న లోపాలను సరిదిద్దే దిశగా పంచాయతీ రాజ్ శాఖ ముందంజలో నిలిచిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఏ అధ్యక్షుడు పి. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీనివాస్, ట్రెజరర్ జె. పాండరినాథ్, ఉపాధ్యక్షుడు సి. నాగేశ్, అర్గనైజింగ్ సెక్రటరి బి. సురేష్ గౌడ్, ఈసీ సభ్యులు ఎం. కవితా దేవి, ఆర్. వేణు తదితరలు డైరి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నిక
- 26 నోటిఫికేషన్..
- మార్చి 16న పోలింగ్
- మార్చి 5 నుంచి నామినేషన్లు..
- మార్చి 9 నామినేషన్ల ఉపసంహరణకు గడువు
- బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కేఆర్ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీల పదవీ కాలం ఏప్రిల్ 9తో పూర్తి




తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 10 రాష్ట్రాల్లోని 37 మంది రాజ్యసభ సభ్యుల పదవీ కాలం పూర్తికాబోతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆయా స్థానాల్లో సభ్యులను ఎన్నుకోవడానికి షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 26 నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. మార్చి 16న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 5 నామినేషన్లకు.. మార్చి 9 నామినేషన్ల ఉపసంహరణకు గడువు. మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజున ఫలితాలు ప్రకటించనున్నారు. తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కేఆర్ సురేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీల పదవీ కాలం ఏప్రిల్ 9తో పూర్తికానుంది. ఆ రెండు స్థానాలకూ ఎన్నికలు జరగనున్నాయి.

- ఘనంగా అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ
- రాష్ట్రపతి సమక్షంలో భారత నౌకాదళ శక్తి ప్రదర్శన
- 71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఐఎన్ఎస్ సుమేధపై సముద్ర విన్యాసాలు వీక్షించిన గవర్నర్, ముఖ్యమంత్రి
- ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ దృఢ సంకల్పానికి ప్రతీకగా ఐఎఫ్ఆర్





ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తూర్పు తీరాన అలల నడుమ దేశ గర్వకారణమైన దృశ్యం ఆవిష్కృతమైంది. విశాఖ సముద్రతీరంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్ ) భారత నౌకాదళ శక్తి, శౌర్యం, వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన అతిథిగా హాజరై 71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరించడం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తెచ్చింది. సముద్ర మధ్యలో సమచ్ఛన్నంగా నిలిచిన యుద్ధ నౌకల పరంపర భారత సముద్ర సరిహద్దుల భద్రతపై దేశం కలిగిన అంకితభావాన్ని ప్రతిబింబించింది. యుద్ధ నౌకల సైరన్లు, గౌరవ వందనాలతో విశాఖ తీరప్రాంతం దేశభక్తి భావాలతో మార్మోగింది.



విశాఖ సముద్ర తీరంలో బుధవారం ఉదయం నిర్వహించిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఆర్ఎఫ్) కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధానంగా ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశేష అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రం నుంచి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, తూర్పు నౌకా దళ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాలు పాల్గొన్నారు. నేవీ సిబ్బంది గౌరవ వందనాన్ని రాష్ట్రపతి ముర్ము స్వీకరించారు.

### నౌకాదళ విన్యాసాల అద్భుత ప్రదర్శన

అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ సందర్భంగా యుద్ధ నౌకల పరేడ్, సాంకేతిక సామర్థ్యాల ప్రదర్శన, సముద్ర భద్రతా విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తూర్పు తీరంలో నిర్వహించిన ఈ మహత్తర కార్యక్రమం భారత నౌకాదళ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. సముద్ర మార్గాల భద్రత, వ్యూహాత్మక సిద్ధత, సాంకేతిక ఆధునీకరణలో భారత్ సాధించిన పురోగతి స్పష్టంగా కనిపించింది.

### ఐఎన్ఎస్ సుమేధ పై విన్యాసాల వీక్షణ

రాష్ట్రపతి ప్రత్యేక నౌక ఐఎన్ఎస్ సుమేధ పై ప్రయాణిస్తూ సముద్ర విన్యాసాలను వీక్షించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ అద్భుత దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. యుద్ధ నౌకల పరేడ్, సముద్ర రక్షణ విన్యాసాలు, వ్యూహాత్మక సమన్వయం, సాంకేతిక సామర్థ్యాల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థమైన కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు, సముద్ర గస్తీ సామర్థ్యాలు స్పష్టంగా ప్రతిఫలించాయి.



### 71 యుద్ధ నౌకల గార్డ్ ఆఫ్ ఆనర్

ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నౌకాదళానికి చెందిన డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు, సబ్‌మరైన్‌లు, పేట్రోల్ వెసల్స్ తదితర యుద్ధ నౌకలు పాల్గొన్నాయి. 71 యుద్ధ నౌకలు రాష్ట్రపతికి గౌరవ వందనం ఇవ్వడం విశేషంగా నిలిచింది. ఇది దేశ రక్షణ శక్తి పెరుగుతున్న దిశకు సంకేతంగా భావించబడుతోంది. నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి, తూర్పు నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, పశ్చిమ నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

### ఆత్మనిర్భర్ భారత్, రక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ రక్షణ రంగం విప్లవాత్మక మార్పులను చవిచూస్తోందని నాయకులు పేర్కొన్నారు. స్వదేశీ నౌక నిర్మాణం, రక్షణ తయారీ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో ముందడుగు, సముద్ర భద్రతా మౌలిక సదుపాయాల విస్తరణ,ఇవన్నీ భారత నౌకాదళాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక స్పష్టతతో భారత్ తన పాత్రను మరింత బలపరుచుకుంటోంది. సముద్ర మార్గాల భద్రత, అంతర్జాతీయ సహకారం, శాంతి పరిరక్షణలో భారత్ కీలక భాగస్వామిగా నిలుస్తోంది.

### ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ గుర్తింపు

ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ నౌకాదళ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇవ్వడం రాష్ట్రానికి గౌరవకారణంగా నిలిచింది. విశాఖపట్నం మరోసారి దేశ రక్షణ చరిత్రలో ప్రత్యేక మైలురాయిగా నిలిచింది. ప్రపంచ దేశాల నౌకాదళ ప్రతినిధులు హాజరుకావడం ద్వారా విశాఖ నగరానికి అంతర్జాతీయ ప్రాధాన్యం మరింత పెరిగింది. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ భారత సముద్ర శక్తి, వ్యూహాత్మక దృఢ సంకల్పం, శాంతి కోసం శక్తి అనే సిద్ధాంతానికి ప్రతీకగా నిలిచింది. అలల మధ్య ఆవిష్కృతమైన ఈ వైభవం భారత్ ప్రపంచ వేదికపై మరింత విశ్వాసంతో ముందుకు సాగుతోందనే సందేశాన్ని స్పష్టంగా తెలియజేసింది.

### ప్రముఖుల హాజరు

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరాపు, నౌకాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి, తూర్పు నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, పశ్చిమ నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ దేశాల నౌకాదళ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

- నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ
- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః : గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము




కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్(క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.

మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్పీజీ+) సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (+జజం) మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు.

కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ గా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**ఫారం - 7**
(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1) సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**రూఢీ ప్రకటన**

జి1/4805/2025 — తేది: 06-02-2026
ఫైల్ నెం. సి/137/2025 — తేది: .01-2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశాను సారం నల్లగొండ జిల్లా మరియు నార్కెట్పల్లి మండలం శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో విస్తీర్ణం: ఎ. 0.09 గుంటల పట్టా సర్వే. నెం, 586 ప్రజా ప్రయోజనార్థం ఉదయాసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో భాగంగా ఎడమ ప్రధాన కాలువ యొక్క ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (U.S.L.I.S) యందలి ఎడమ ప్రధాన కాలువ యొక్క డి-1 యందు కి.మీ. 6.900 నుండి 7.000 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో విస్తీర్ణం ఎ. 0.09 గు.లు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారిచేయనైనది.

**షెడ్యూల్**
గ్రామం: శేరిగూడెం మజీర ఎల్లారెడ్డిగూడెం మండలం: నార్కెట్ పల్లి జిల్లా: నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. భూమి స్వభావం ఖుష్కి/తరి/ పట్టా/ప్రభుత్వ విస్తీర్ణం | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం. | భూమిని కోల్పోయే రైతు పేరు తండ్రి/ భర్త పేరు | ప్రదేశము పై ఉన్న చెట్లు/ నిర్మాణములో ఉన్న ఇతర ములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 586 ఖుష్కి/పట్టా 0.09 | 0.09 | పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి | -- |
| మొత్తం విస్తీర్ణం | | ఎ.0.09 గుం.లు | | |

ప్రతిపాదిత భూమి భూసేకరణ చట్టము, 2013 నెం. 30/2013 లోని సెక్షన్ 15 ప్రకారం సంబంధిత భూ యజమానుల నుండి ముసాయుద నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో అభ్యంతరములు స్వీకరణ మరియు తగిన విచారణ తదుపరి సెక్షన్ 19/1 ప్రకారం డిక్లరేషన్ జారిచేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరం లేదు.

ప్రతిపాదిత భూ సేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాన్ ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్ & ఆర్ & ఎల్.ఏ, యూనిట్-2, నల్లగొండ కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టరు ఆర్ & ఆర్ ఎల్.ఏ. విభాగం-2, నల్లగొండ — సం/ అదనపు కలెక్టర్ నల్లగొండ — సం/ జిల్లా కలెక్టర్ నల్లగొండ
DIPR.Ro.No.1186/LA-PP/ADVT/PUB/2025-26



**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
EE-II, (56-కొంపల్లి, దుండిగల్ & మేడ్చల్), కుత్బుల్లాపూర్ జోన్
సీల్డ్ కొటేషన్ ప్రకటన
నోటీసు నెం.02/Sealed Quotation/(C-56,59&60)/CMC/2025-26, తేది: 18-02-2026
క్రమ సంఖ్య: 1. క్రింద ప్రస్తావించిన పనికి [illegible] ఆహ్వానించడమైనది. పని పేరు: [illegible] పూర్తి స్పెసిఫికేషన్లతో పాటు 5000 [illegible] సేకరణకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనది. [illegible]
సమయం: 19-02-2026 మ॥ 12.00 గంటలు. [illegible]
సమయం : 27-02-2026 మ॥ 12.00 గంటలు. [illegible]
సమర్పించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC, సర్కిల్ - 20, [illegible] GHMC, సెల్: 7995468066/7331181426. [illegible]
సంబంధిత అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC మరియు [illegible] చిరునామా. పైన పేర్కొన్న పని [illegible] QBZ, CMC నుండి పొందవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-56, 59&60, QBZ, CMC
DIPR.RO.No.15557-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-02-2026



**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)
AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)
అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి [illegible] తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ [illegible] 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత [illegible] 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీ [illegible]

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేది మరియు వ్యయం | | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|---|
| (Loan A/C No.) 22630000038200, [illegible] | 27-May-25 | Rs. 33,30,761/- 26-మే-25 నాటికి [illegible] | 13-Feb-26 |
| (Loan A/C No.) 22660000629798, పులిపాక రజిత, పులిపాక అంజయ్య | 3-Oct-25 | Rs. 8,93,903/- 26-సెప్టెంబర్-25 నాటికి [illegible] | 14-Feb-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ [illegible]

తేది : 18/02/2026
స్థలం : వరంగల్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్




suryaeditpage@gmail.com

## భారత ఆర్థిక శంఖారావం

అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన తాజా వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ జనవరి 2026 నివేదిక ప్రకారం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం ఒక తిరుగులేని శక్తిగా అవతరిస్తోంది. ఈ నివేదికలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటు అంచనాలను గతంలో కంటే గణనీయంగా పెంచి 7%కి పైగా పేర్కొనడం విశేషం. కొన్ని ఆర్థిక విశ్లేషణలు అయితే ఈ వృద్ధి 7.8% వరకు కూడా వెళ్లే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆర్థిక మాంద్యం భయంతో వృద్ధి కుంటుపడి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, భారత్ మాత్రం తన పటిష్టమైన అంతర్గత డిమాండ్, మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టిన భారీ పెట్టుబడుల వల్ల వేగంగా దూసుకుపోతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, పన్నుల వసూళ్లలో కనిపిస్తున్న పారదర్శకత భారతదేశ ఆర్థిక రథానికి ప్రధాన చక్రాలుగా మారాయని ఈ నివేదిక విశ్లేషించింది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులను గమనిస్తే భారతదేశం కేవలం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగానే కాకుండా, ప్రపంచ వృద్ధికి దిక్సూచిగా నిలుస్తోంది. 2026 నాటికి ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ వాటా సుమారు 17% చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు, ఇది అమెరికా వంటి అగ్రరాజ్యాల వాటా 9.9% కంటే చాలా ఎక్కువ. చైనా తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తున్న ప్రధాన దేశంగా భారత్ నిలవడం గమనార్హం. అమెరికా వంటి దేశాల వృద్ధి కేవలం 2% లేదా 2.2% పరిమితం కాగా, భారత్ అంతకంటే మూడు రెట్ల కంటే ఎక్కువ వేగంతో రాణిస్తోంది. ఈ పరిణామం ప్రపంచ ఆర్థిక కేంద్రం పశ్చిమ దేశాల నుంచి ఆసియా వైపు, ముఖ్యంగా భారత్ వైపు మళ్లుతోందని స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం సుమారు 4.12 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, 2030 నాటికి 7 ట్రిలియన్ డాలర్ల మార్కును చేరుకుని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే దిశగా అడుగులు వేస్తోంది.

అగ్రరాజ్యాల కంటే భారత్ మెరుగ్గా రాణించడానికి ప్రధాన కారణం మన దేశం అనుసరిస్తున్న బహుముఖ ఆర్థిక వ్యూహాలు. చైనాలో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలడం, జపాన్ వంటి దేశాలు వృద్ధాప్య జనాభా సమస్యలతో ఆర్థికంగా వెనుకబడి ఉండటం వంటి పరిస్థితులు ఉన్నాయి. వీటికి భిన్నంగా భారత్ లో సేవా రంగం 9.1% వృద్ధిని నమోదు చేస్తూ శరవేగంగా విస్తరిస్తోంది. సాంకేతికత, విదేశీ కంపెనీల సేవా కేంద్రాలు మన వృద్ధికి ఊతాన్నిస్తున్నాయి. దేశీయంగా తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రవేశపెట్టిన పథకాల వల్ల ఎలక్ట్రానిక్స్, చిప్ ల తయారీలో భారత్ ఇప్పుడు ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధిస్తోంది. విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తడం, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో భారత్ సాధించిన ప్రగతి నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. అయితే ఈ అద్భుతమైన వృద్ధి ప్రయాణంలో కొన్ని సవాళ్లు కూడా పొంచి ఉన్నాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. భూసేకరణ ప్రక్రియలో ఉన్న జాప్యం, కార్మిక చట్టాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత వంటివి ఆర్థిక వ్యవస్థకు అడ్డంకులుగా మారే అవకాశం ఉంది. ఈ లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అడాప్షన్ వంటి సంస్కరణలు విజయవంతమైతే భారత్ తన వృద్ధి రేటును మరింత కాలం స్థిరంగా కొనసాగించగలదు. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పులు, యుద్ధ వాతావరణం వంటి అస్థిరతలు ఉన్నప్పటికీ భారత్ తన ధరల నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూ సామాన్యుల ఆర్థిక స్థితిని కాపాడుతోంది. ఈ క్రమబద్ధమైన వృద్ధి కారణంగానే రాబోయే దశాబ్ద కాలం పాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు భారత్ ఒక బలమైన వెన్నెముకగా నిలవబోతోందని జనవరి 2026 నివేదిక స్పష్టం చేస్తోంది. ప్రపంచ అగ్రరాజ్యాలు ఆర్థికంగా వెనుకబడటానికి, భారత్ వారిని అధిగమించ డానికి గల ప్రధాన కారణాలను విశ్లేషిస్తే అనేక ఆసక్తికరమైన అంశాలు కనిపి స్తాయి. అమెరికా, యూరోపియన్ దేశాలు ప్రస్తుతం అధిక వడ్డీ రేట్లు, పెరుగుతున్న ప్రభుత్వ అప్పులు, వృద్ధాప్య జనాభా వంటి తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటు న్నాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధి 2% లేదా 2.2% వద్ద నిలిచిపోవడానికి అక్కడి వినియోగదారుల ఖర్చులు తగ్గడం, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి సెంట్రల్ బ్యాంకులు తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు ప్రధాన కారణం. దీనికి విరుద్ధంగా భారత్ లో సగటు వయస్సు 28 ఏళ్లు మాత్రమే ఉండటం వల్ల, మన దేశం ప్రపంచానికి ఒక భారీ శ్రామిక శక్తిని, వినియోగదారుల మార్కెట్‌ను ఒకేసారి అందిస్తోంది. చైనా విషయానికి వస్తే, అక్కడ దశాబ్దాలుగా కొనసాగిన రియల్ ఎస్టేట్ రంగం సంక్షోభంలో పడటం, జనాభా తగ్గిపోతుండటం వల్ల వారి వృద్ధి రేటు 4% కంటే తక్కువకు పడిపోయింది. ఒకప్పుడు ప్రపంచ తయారీ కేంద్రంగా వెలిగిన చైనా స్థానాన్ని ఇప్పుడు భారత్ ఆక్రమిస్తోంది. గ్లోబల్ సప్లై చైన్ లో భాగంగా అనేక అంతర్జాతీయ కంపెనీలు తమ ప్లాంట్లను భారత్ కు తరలిస్తుండటం వల్ల మన తయారీ రంగం ఊపందుకుంది. సూపర్ పవర్స్ లో ఉన్న రాజకీయ అస్థిరత, సామాజిక భద్రతా వ్యయం పెరగడం వల్ల వారి బడ్జెట్ లో మౌలిక సదుపాయాలకు నిధులు తగ్గగా, భారత్ మాత్రం గత కొన్ని ఏళ్లుగా తన బడ్జెట్‌లో దాదాపు 3.3% జిడిపిని కేవలం రోడ్లు, రైల్వేలు, ఓడరేవుల అభివృద్ధికి కేటాయిస్తూ వస్తోంది. డిజిటల్ విప్లవం విషయంలో కూడా అగ్రరాజ్యాల కంటే భారత్ ఎంతో ముందుంది. అమెరికా లేదా ఐరోపా దేశాల్లో ఇప్పటికీ పాత తరం బ్యాంకింగ్ వ్యవస్థలు కొనసాగుతుండగా, భారత్ లో యూపిఐ వంటి పద్ధతుల ద్వారా మారుమూల గ్రామాల వరకు డిజిటల్ ఆర్థిక లావాదేవీలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సాంకేతిక పరిజ్ఞానం వల్ల వ్యాపార నిర్వహణ వ్యయం తగ్గడమే కాకుండా, పారదర్శకత పెరిగి ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజ లకు చేరుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంలో కూడా భారతీయ ఐటి కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉంటూ 9.1% సేవా రంగ వృద్ధికి తోడ్పడుతున్నాయి. పర్యావరణ హితమైన ఇంధన వనరుల వైపు భారత్ వేగంగా మళ్లడం కూడా ఒక వ్యూహాత్మక ప్రయోజనాన్ని ఇస్తోంది. చమురు దిగు మతులపై ఆధారపడటం తగ్గించుకోవడానికి సోలార్, హైడ్రోజన్ ఫ్యూయల్ వంటి రంగాల్లో భారత్ చేస్తున్న కృషి వల్ల భవిష్యత్తులో ఇంధన భద్రత లభిస్తుంది. అగ్ర రాజ్యాలు తమ పాత మౌలిక సదుపాయాలను మార్చుకోవడానికి ఇబ్బంది పడు తుంటే, భారత్ నేరుగా అత్యాధునిక సాంకేతికతతో కొత్త ప్రాజెక్టులను నిర్మిస్తోంది. ఈ అన్ని కారణాల వల్ల 7.5% వృద్ధి రేటుతో భారత్ సూపర్ పవర్లను వెనక్కి నెట్టి, రాబోయే దశాబ్దంలో ప్రపంచ ఆర్థిక క్రమాన్ని శాసించే శక్తిగా అవతరిస్తోంది. సూపర్ పవర్స్ వెనుకబడటానికి మరో ప్రధాన కారణం వారి తయారీ వ్యయం విపరీతంగా పెరగడం. అమెరికా, ఐరోపా దేశాల్లో వస్తువుల ఉత్పత్తి ఖరీదైన వ్యవహారంగా మారగా, భారత్ తన తక్కువ వేతన శ్రమశక్తి, ఆధునిక మౌలిక సదుపాయాల కలయికతో నాణ్యమైన ఉత్పత్తులను తక్కువ ధరకే ప్రపంచానికి అందిస్తోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాల ద్వారా 2026 లో ఎలక్ట్రానిక్స్, వాహనాల తయారీలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరువలో ఉంది. ఇది కేవలం ఆర్థిక వృద్ధిని ఇవ్వడమే కాకుండా, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ నిరుద్యోగ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి తోడ్పడుతోంది. మొత్తం మీద చెప్పాలంటే, జనవరి 2026 నాటి వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ నివేదిక భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతను ప్రపంచ చాటిచెప్పింది. అగ్రరాజ్యాలు ఆర్థిక మందగమనంతో సతమ తమవుతున్న వేళ, భారత్ 7.5% వృద్ధి రేటుతో దూసుకుపోవడం విశేషం. పటిష్ట మైన సంస్కరణలు, సాంకేతిక విప్లవం, యువశక్తి కలయికతో భారతదేశం 2030 నాటికి 7 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం వైపు స్థిరంగా పయనిస్తోంది, ఇది రాబోయే కాలంలో ప్రపంచ ఆర్థిక గమనాన్ని శాసించే మహాశక్తిగా భారత్ నిలవబోతోందని స్పష్టం చేస్తోంది.

# ఏఐ కి 'పరిశోధన'లే ప్రాణం!

- ఆశలకు ఊపిరి ఊదిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్
- ప్రపంచ స్థాయిలో అగ్ర దేశాలతో పోలిస్తే ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది మనం
- ఇందుకు అనుగుణంగా మన విద్యా వ్యవస్థలో రావాలి విప్లవాత్మక మార్పులు
- 22 అధికారిక భాషలకు సరిపోయేలా సార్వభౌమ ఏఐ నమూనాలను అభివృద్ధి అవశ్యం
- ఇండియా ఏఐ కంప్యూటింగ్ ప్లాట్‌ఫారమ్ ను మరింత విస్తరించాల్సిన అవసరం

**తేజస్విని**
**హైదరాబాద్**




కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగంలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ఒక భారీ ప్రకటన చేశారు. ఫిబ్రవరి 17, 2026న జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ, రాబోయే రెండు ఏళ్లలో భారత ఏఐ వ్యవస్థలోకి సుమారు 200 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. భారతదేశం కేవలం ఏఐని ఉపయోగించే దేశంగానే కాకుండా, దానిని సొంతంగా సృష్టించే అగ్రగామిగా ఎదగాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. దీని కోసం ప్రకటించిన భారీ పెట్టుబడులు ముఖ్యంగా ఐదు కీలక రంగాలపై దృష్టి సారిస్తున్నాయి. అందులో మొదటిది ఏఐ డేటా సెంటర్ల నిర్వహణకు అవసరమైన అపారమైన విద్యుత్ శక్తిని సమకూర్చడం కాగా, రెండోది సెమీకండక్టర్ల తయారీ ద్వారా చిప్స్ రంగంలో స్వయం సమృద్ధి సాధించడం. అలాగే కంప్యూటింగ్ సామర్థ్యాన్ని పెంచేలా మౌలిక సదుపాయాలను కల్పించడం, మన దేశీ అవసరాలకు తగ్గట్టుగా స్వదేశీ భాషా నమూనాలను అభివృద్ధి చేయడం, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించే వినూత్నమైన అప్లికేషన్లను రూపొందించడం వంటివి ఈ ప్రణాళికలో ప్రధాన భాగాలుగా ఉన్నాయి. వీటితో పాటు ఇండియా ఏఐ మిషన్ 2.0 ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న 38,000 జీపీయూ లకు అదనంగా మరో 20,000 జీపీయూలను చేర్చడం ద్వారా, భారతీయ స్టార్టప్‌లకు, యువ పరిశోధకులకు అత్యంత తక్కువ ధరకే అధునాతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది.

**ప్రపంచ దేశాలతో పోలిస్తే మన పెట్టుబడులు ఎక్కడ ఉన్నాయి?**

మంత్రి ప్రకటించిన 200 బిలియన్ డాలర్ల అంచనా చాలా గొప్పదిగా అనిపించినప్పటికీ, ప్రపంచ స్థాయిలో అగ్ర దేశాలతో పోలిస్తే మనం ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. ముఖ్యంగా ఏఐ పరిశోధన , అభివృద్ధి విషయంలో అమెరికా, చైనా వంటి దేశాలు నేరుగా ప్రభుత్వ నిధులతో భారీగా ఖర్చు చేస్తున్నాయి.

భారతదేశం ఏఐ రంగంలో కేవలం ఒక వినియోగదారుగా మిగిలిపోకూడదంటే, పరిశోధన విషయంలో మనం అసాధారణమైన వేగంతో ముందుకు సాగాలి. దీని కోసం కేవలం నిధులు కేటాయించడమే కాకుండా, ఒక పటిష్టమైన పరిశోధనా వ్యవస్థను నిర్మించడం అత్యంత ముఖ్యం.

**విద్యాసంస్థల ఆధునీకరణ , పరిశ్రమలతో అనుసంధానం**

భారతదేశం ఏఐ పరిశోధనలో ప్రపంచ స్థాయికి చేరాలంటే ముందుగా మన విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రావాలి. ఐఐటీ , ఐఐఎస్సీ వంటి అగ్రశ్రేణి సంస్థలతో పాటు ఇతర ప్రాంతీయ విశ్వవిద్యాలయాలలో కూడా ఏఐ ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలి. కేవలం నిధులు కేటాయించడమే కాకుండా, విద్యార్థులకు అత్యాధునికమైన సూపర్‌కంప్యూటింగ్ సదుపాయాలను , ప్రయోగశాలలను అందుబాటులోకి తేవాలి. పరిశోధకులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న వాస్తవ **సమస్యలపై దృష్టి సారించేలా పాఠ్యప్రణాళికను మార్చాలి.**

మరోవైపు, విద్యాసంస్థలు , ప్రైవేట్ పరిశ్రమల మధ్య బలమైన అనుసంధానం ఏర్పడాలి. పరిశ్రమలకు అవసరమైన సాంకేతికతను విశ్వవిద్యాలయాలు అందించడం ద్వారా నిధుల కొరత తీరడమే కాకుండా, విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం లభిస్తుంది. కార్పొరేట్ సంస్థలు తమ సమస్యల పరిష్కారం కోసం విద్యాసంస్థలతో కలిసి పని చేయడం వల్ల దేశీయంగా కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయి. దీనివల్ల పరిశోధనలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, మార్కెట్లోకి ఉపయోగపడే ఉత్పత్తులుగా మారుతాయి.

కృత్రిమ మేధస్సు అభివృద్ధికి డేటా అనేది అత్యంత కీలకమైన ఇంధనం. భారతదేశం వంటి వైవిధ్యభరితమైన దేశంలో ఆరోగ్య రంగం, వ్యవసాయం , విద్య వంటి విభాగాలకు సంబంధించిన అపారమైన డేటా అందుబాటులో ఉంది. ఈ డేటాను క్రమబద్ధీకరించి, పరిశోధకులకు సులభంగా , ఉచితంగా అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం ఒక జాతీయ స్థాయి డేటా బ్యాంకును ఏర్పాటు చేయాలి. ఇలాంటి నాణ్యమైన డేటా అందుబాటులో ఉన్నప్పుడే మన దేశ అవసరాలకు తగ్గట్టుగా ఖచ్చితమైన ఫలితాలను ఇచ్చే ఏఐ మోడల్స్ తయారు చేయడం సాధ్యమవుతుంది.

ముఖ్యంగా మన దేశంలోని 22 అధికారిక భాషలకు సరిపోయేలా సార్వభౌమ ఏఐ నమూనాలను అభివృద్ధి చేయాలి. ప్రస్తుతం ఉన్న గూగుల్, చాట్‌జిపిటి వంటి మోడల్స్ ప్రధానంగా ఆంగ్ల భాషా ప్రాతిపదికన పనిచేస్తాయి. కానీ, గ్రామీణ భారతంలోని ప్రజలకు ఏఐ ఫలాలు అందాలంటే మన సొంత భాషల్లో పనిచేసే భారీ భాషా నమూనాలను సృష్టించాలి. ఇది మన డిజిటల్ సార్వభౌమత్వాన్ని కాపాడటమే కాకుండా, విదేశీ సాంకేతికతపై మన ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

ప్రైవేట్ పెట్టుబడుల ప్రోత్సాహం , మేధో వలసల నివారణ

ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేట్ రంగం కూడా ఏఐ పరిశోధనల్లో భాగస్వామ్యం పంచుకోవాలి. పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ వార్షిక లాభాల్లో కొంత శాతాన్ని తప్పనిసరిగా పరిశోధన , అభివృద్ధి కోసం కేటాయించేలా ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించాలి. ముఖ్యంగా పన్ను రాయితీలు, సులభతరమైన వ్యాపార నిబంధనల ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహించినప్పుడు, వారు కొత్త అల్గారిథమ్స్ తయారు చేసే దిశగా అడుగులు వేస్తారు. ఇది భారత ఏఐ ఎకోసిస్టమ్‌ను ప్రపంచ స్థాయిలో నిలబెడుతుంది.

**ఏఐ పరిశోధనపై అత్యధికంగా ఖర్చు చేస్తున్న దేశాలు (2025 అంచనా)**

| ర్యాంక్ దేశం | 2025 అంచనా పెట్టుబడి | ప్రధాన దృష్టి రంగాలు |
|---|---|---|
| 1. యునైటెడ్ స్టేట్స్ | 470.9 బిలియన్ | జనరేటివ్ ఏఐ, సెమీకండక్టర్లు, జాతీయ భద్రత |
| 2. చైనా, | 119.3 బిలియన్, | స్మార్ట్ తయారీ, ఆటో వాహనాలు, ఆరోగ్యం |
| 3. యునైటెడ్ కింగ్‌డమ్, | 28.2 బిలియన్, | ప్రజా సేవలు, ఏఐ భద్రత పరిశోధన |
| 4 . కెనడా | 15.3 బిలియన్, | సూపర్‌కంప్యూటింగ్ చిన్న-మధ్య తరహా సంస్థలకు ఏఐ ప్రాప్యత |
| 5. ఇజ్రాయెల్, | 15.0 బిలియన్, | రక్షణ, సైబర్ భద్రత, పరిశోధన & అభివృద్ధి సదుపాయాలు |
| 6. జర్మనీ, | 11.3 బిలియన్, | పరిశ్రమ ఆటోమేషన్, తయారీ |
| 7. భారతదేశం | 11.1 బిలియన్, | కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, వ్యవసాయం |
| 8. ఫ్రాన్స్ | 9.0 బిలియన్ | నైతిక ఏఐ రవాణా, సైబర్ భద్రత |
| 9. దక్షిణ కొరియా | 7.3 బిలియన్ | సెమీకండక్టర్లు, రోబోటిక్స్, స్మార్ట్ నగరాలు |
| 10. సింగపూర్, | 7.3 బిలియన్, | పట్టణ నిర్వహణ, ఫైనాన్స్ ఏఐ |

అన్నింటికంటే ముఖ్యంగా, మన దేశంలోని మేధావులు విదేశాలకు వెళ్లిపోకుండా చూడటం పెద్ద సవాలు. భారతీయ ప్రతిభావంతులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడానికి ప్రధాన కారణం అక్కడి వనరులు , జీతభత్యాలు. దీనిని అధిగమించడానికి, భారత ప్రభుత్వం , ప్రైవేట్ రంగం కలిసి ఇక్కడే అంతర్జాతీయ స్థాయి పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయాలి. విదేశాల్లో ఉన్న భారతీయ శాస్త్రవేత్తలను తిరిగి దేశానికి రప్పించేలా ప్రత్యేక పథకాలు అమలు చేయాలి. మన మేధస్సు మన దేశాభివృద్ధికి ఉపయోగపడినప్పుడే భారత్ ఏఐ రంగంలో అగ్రరాజ్యంగా మారుతుంది. ఏఐ పరిశోధనలు కేవలం సాఫ్ట్‌వేర్‌పైనే కాకుండా, బలమైన హార్డ్‌వేర్ మౌలిక సదుపాయాలపై కూడా ఆధారపడి ఉంటాయి. అధునాతన ఏఐ నమూనాలను శిక్షణ ఇవ్వడానికి వేల సంఖ్యలో జీపీయూ లు , సూపర్‌కంప్యూటర్లు అవసరం. ప్రస్తుతం భారత్ ఈ విషయంలో విదేశీ క్లౌడ్ సేవలపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ పరిస్థితిని మార్చడానికి ప్రభుత్వం ఇండియా ఏఐ కంప్యూటింగ్ ప్లాట్‌ఫారమ్‌ను మరింత విస్తరించాలి. దీనివల్ల మన దేశీయ స్టార్టప్‌లు , పరిశోధకులు తక్కువ ఖర్చుతో అత్యుత్తమ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని పొందే అవకాశం ఉంటుంది. మరోవైపు, డేటా సెంటర్ల నిర్వహణకు భారీగా విద్యుత్ శక్తి అవసరమవుతుంది. దీనికోసం గ్రీన్ ఎనర్జీ (హరిత శక్తి) వనరులను డేటా సెంటర్లతో అనుసంధానించాలి. తద్వారా పర్యావరణానికి హాని కలగకుండా స్థిరమైన ఏఐ ఎకోసిస్టమ్‌ను నిర్మించవచ్చు. స్వదేశీ చిప్ తయారీ రంగంలో మనం సాధించే పురోగతి, ఏఐ హార్డ్‌వేర్ ధరలను తగ్గించి, పరిశోధనలను సామాన్యులకు కూడా చేరువ చేస్తుంది. మన దేశంలో ఉన్న యువశక్తిని ఏఐ నిపుణులుగా మార్చడం అనేది ఒక గొప్ప అవకాశం , సవాలు కూడా. కేవలం ఇంజనీరింగ్ విద్యార్థులకే కాకుండా, అన్ని రంగాల విద్యార్థులకు ఏఐ ప్రాథమికాంశాలపై అవగాహన కల్పించాలి. పాఠశాల స్థాయి నుంచే కృత్రిమ మేధస్సుపై ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో మన దేశం నుండి ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తలు పుట్టుకొస్తారు. ఇది కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా, సమస్యలను పరిష్కరించే తత్వాన్ని పెంచడానికి దోహదపడుతుంది.

ముఖ్యంగా, ఏఐ వల్ల కలిగే లాభాలు కేవలం నగరాలకే పరిమితం కాకూడదు. వ్యవసాయ రంగంలో పంటల దిగుబడి పెంచడానికి, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి పరిశోధనలు జరగాలి. మన స్థానిక సమస్యలకు, మన భాషల్లోనే పరిష్కారాలు చూపగలిగే ఏఐ అప్లికేషన్లను రూపొందించినప్పుడే ఆ పరిశోధనలకు నిజమైన సార్థకత లభిస్తుంది. దీనికోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్షేత్రస్థాయి సమస్యలను డేటా రూపంలో సేకరించి, వాటిపై పరిశోధనలు చేసేలా యువతను ప్రోత్సహించాలి. ఏదైనా కొత్త సాంకేతికత అభివృద్ధి చెందుతున్నప్పుడు దానితో పాటు వచ్చే ప్రమాదాలను అరికట్టడం చాలా ముఖ్యం. ఏఐ పరిశోధనల్లో నైతికత () , పారదర్శకతను పెంపొందించడానికి భారతదేశంఒక ప్రత్యేకనియంత్రణ వ్యవస్థను రూపొందించాలి. డేటా దుర్వినియోగం కాకుండా చూడటం, డీప్‌ఫేక్స్ వంటి తప్పుడు సమాచారాన్ని గుర్తించే సాంకేతికతపై పరిశోధనలు జరగాలి. వినియోగదారుల వ్యక్తిగత గోప్యతను కాపాడుతూనే ఆవిష్కరణలను ప్రోత్సహించే సమతుల్యమైన చట్టాలు మనకు అవసరం. పరిశోధకులు తమ మోడల్స్‌లో పక్షపాత వైఖరిలేకుండా చూడాలి. అంటే, అన్ని కులాలు, మతాలు , ప్రాంతాల ప్రజలకు సమానమైన మరియు సరైన ఫలితాలను ఇచ్చేలా అల్గారిథమ్స్‌ను తీర్చిదిద్దాలి. దీనికోసం రెస్పాన్సిబుల్ ఏఐవిభాగంలో ప్రత్యేక నిధులు కేటాయించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భద్రతా పరీక్షలు నిర్వహించాలి. ఇది మన సాంకేతికతపై ప్రపంచ దేశాలకు నమ్మకాన్ని కలిగిస్తుంది.

**అంతర్జాతీయ భాగస్వామ్యాలు:**

భారతదేశం తన ఒంటరి పోరాటం కాకుండా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో కలిసి ఒక ఏఐ కూటమిని ఏర్పాటు చేయాలి. పాశ్చాత్య దేశాల ఏకఛత్రాధిపత్యాన్ని అడ్డుకోవడానికి మనకు ఇలాంటి భాగస్వామ్యాలు ఎంతో అవసరం. ఇతర దేశాల పరిశోధకులతో కలిసి పనిచేయడం, మేధో సంపత్తిని పంచుకోవడం ద్వారా మనం తక్కువ సమయంలోనే ఎక్కువ ఫలితాలను సాధించవచ్చు. దీనివల్ల మన దేశం ప్రపంచ ఏఐ వేదికపై ఒక శక్తివంతమైన గొంతుకగా మారుతుంది. ముఖ్యంగా, ఐరోపా సమాఖ్య లేదా జపాన్ వంటి దేశాలతో కలిసి చిప్ తయారీ మరియు సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో జాయింట్ రీసెర్చ్ ప్రాజెక్టులను చేపట్టాలి. ఇది మన పరిశోధకులకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. భారతదేశం కేవలం తన కోసం మాత్రమే కాకుండా, ప్రపంచంలోని పేద మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలను పరిష్కరించే ఏఐ హబ్‌గా ఎదగాలి.

**స్టార్టప్ ఎకోసిస్టమ్**

భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థను కలిగి ఉంది. అయితే, ఏఐ పరిశోధనలో రాణించాలంటే మన స్టార్టప్‌లు కేవలం సర్వీస్ ఆధారితంగా కాకుండా, డీప్‌టెక్ రంగంలో కొత్త అల్గారిథమ్స్ సృష్టించే దిశగా సాగాలి. దీనికోసం ప్రభుత్వం , ప్రైవేట్ వెంచర్ క్యాపిటలిస్టులు కలిసి ఒక ప్రత్యేక ఏఐ రీసెర్చ్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలి. ఈ నిధులు కేవలం లాభాల కోసం కాకుండా, దీర్ఘకాలిక పరిశోధనలు చేసే స్టార్టప్‌లకు అండగా ఉండాలి. పెద్ద టెక్ సంస్థలు తమ సొంత ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేసి, నూతన ఆవిష్కరణలు చేసే చిన్న స్టార్టప్‌లకు సాంకేతిక సహకారాన్ని , డేటా సెంటర్ల యాక్సెస్‌ను అందించాలి. ఇలాంటి సహకారం ఉన్నప్పుడే మన దేశీయ స్టార్టప్‌లు అంతర్జాతీయ స్థాయి ఏఐ దిగ్గజాలకు పోటీ ఇవ్వగలవు.

**పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్స్:**

కేవలం ప్రభుత్వం మాత్రమే ఇంత భారీ స్థాయిలో పరిశోధనలు చేయడం సాధ్యం కాదు. అందుకే ప్రభుత్వ సంస్థలు , ప్రైవేట్ దిగ్గజాలు కలిసి పనిచేసే పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్స్‌ను ప్రోత్సహించాలి. ఉదాహరణకు, వ్యవసాయ రంగంలో ఏఐ పరిష్కారాల కోసం ప్రభుత్వం తన వద్ద ఉన్న సాగు డేటాను అందిస్తే, ప్రైవేట్ సంస్థలు ఆ డేటా ఆధారంగా తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను అభివృద్ధి చేయవచ్చు. ఇలాంటి భాగస్వామ్యాల ద్వారా దేశవ్యాప్తంగా ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలి. ఇవి కేవలం నగరాలకే పరిమితం కాకుండా, వివిధ రాష్ట్రాల్లోని క్షేత్రస్థాయి సమస్యలపై పరిశోధనలు జరపాలి. ఇక్కడ తయారైన మేధో సంపత్తి భారతదేశ సొంతంగా ఉం టుంది, దీనివల్ల భవిష్యత్తులో మనం ఇతర దేశాలకు ఈ సాంకేతికతను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటాము. పరిశోధనలో స్వయం సమృద్ధి సాధించాలంటే భారతదేశం తన స్వంత క్లౌడ్ మౌలిక సదుపాయాలను నిర్మించుకోవడం అత్యంత ఆవశ్యకం. ప్రస్తుతం మన డేటా చాలావరకు విదేశీ సర్వర్లలో నిక్షిప్తమవుతోంది, దీనివల్ల భవిష్యత్తులో డేటా సార్వభౌమత్వానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ప్రకటించిన 200 బిలియన్ల పెట్టుబడులలో ప్రధాన భాగం స్వదేశీ డేటా సెంటర్లు , క్లౌడ్ నెట్‌వర్క్‌ల స్థాపనకు మళ్లించాలి. ఇది మన పరిశోధకులకు భద్రతతో కూడిన మరియు వేగవంతమైన కంప్యూటింగ్ శక్తిని అందిస్తుంది. అంతేకాకుండా, ఈ మౌలిక సదు-పాయాలు కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా విస్తరించాలి. కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారు అంచనా వేసిన 200 బిలియన్ల పెట్టుబడి ప్రణాళిక భారతదేశాన్ని ఏఐ ప్రపంచ పటంలో ఒక తిరుగులేని శక్తిగా నిలబెట్టడానికి వేసిన బలమైన పునాది. అయితే, పైన చర్చించినట్లుగా మనం అమెరికా (470.9 బిలియన్లు) లేదా చైనా (119.3 బిలియన్లు) వంటి దేశాలకు నిజమైన పోటీ ఇవ్వాలంటే, కేవలం నిధులు మాత్రమే సరిపోవు. ఆ నిధులను ప్రాథమిక పరిశోధన , స్వదేశీ భాషా నమూనాల అభివృద్ధి , ప్రతిభావంతులైన మానవ వనరుల పెంపకంపై వ్యూహాత్మకంగా ఖర్చు చేయాలి. పరిశోధనను అభివృద్ధి చేయడం ద్వారా మనం కేవలం సాంకేతికతను వాడే దేశంగా కాకుండా, ప్రపంచానికి సాంకేతికతను అందించే దేశంగా ఎదగాలి. ఇండియా ఏఐ మిషన్ 2.0 విజయవంతం కావాలంటే ప్రభుత్వం, విద్యాసంస్థలు , ప్రైవేట్ పరిశ్రమలు చేతులు కలిపి ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలి. అప్పుడే ఏఐ రంగంలో యూపీఐ' వంటి అద్భుతమైన విప్లవాన్ని మనం చూడగలం , భారతదేశం నిజమైన ఏఐ అగ్రరాజ్యంగా అవతరిస్తుంది.

# భద్రత దృష్టితో ఆంథ్రోపిక్ ఏఐ ఆశయాల విస్తరణ

**ప్రొ . ముచ్చుకోట సురేష్ బాబు**
**9989988912**

2021లో స్థాపించబడిన ఆంత్రోపిక్ ప్రముఖ అమెరికన్ కృత్రిమ మేధస్సు పరిశోధనా సంస్థ. ఈ సంస్థను ఓపెన్ ఏఐ లో పనిచేసిన మాజీ అధికారులు డారియో అమోడై, డేనిలా అమోడై ప్రముఖులు స్థాపించారు. పబ్లిక్ బెనిఫిట్ కార్పొరేషన్ (గా ఏర్పాటైన ఈ సంస్థ వాణిజ్య విజయాన్ని సాధించడంతో పాటు సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విశ్వసనీయమైన, అర్థం చేసుకోగలిగే మరియు మానవుల దీర్ఘకాల ప్రయోజనాలకు అనుగుణమైన ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. వేగవంతమైన విస్తరణపై దృష్టి పెట్టే ఇతర ఏఐ సంస్థలతో పోలిస్తే, ఆంత్రోపిక్ తన సంస్థ స్వరూపంలోనే భద్రతను కేంద్రంగా ఉంచింది. "ఉపయోగకరమైన, నిజాయితీగల మరియు హానికరం కాని" ఏఐ అభివృద్ధి చేయడం తమ ప్రధాన లక్ష్యమని సంస్థ స్పష్టంగా ప్రకటిస్తోంది. భద్రతను అనుబంధ అంశంగా కాకుండా, ప్రాథమిక రూపకల్పన సూత్రంగా స్వీకరించింది.

**కాన్స్టిట్యూషనల్ ఆధారిత ఏఐ రూపకల్పనలోనే భద్రత**

ఆంత్రోపిక్ వ్యూహంలో ముఖ్యమైన అంశం కాన్స్టిట్యూషనల్ ఏఐ ఫ్రేమ్‌వర్క్. ఈ విధానంలో ఏఐ నమూనాలు స్పష్టమైన నైతిక సూత్రాలు మరియు ప్రవర్తనా నియమాలతో కూడిన "కాన్స్టిట్యూషన్" ఆధారంగా మార్గనిర్దేశం చేయబడతాయి. శిక్షణ సమయంలో మోడల్ తన ప్రతిస్పందనలను ఈ సూత్రాల ప్రకారం స్వయంగా సమీక్షించి సవరిస్తుంది; కేవలం మానవ అభిప్రాయాలపై మాత్రమే ఆధారపడదు. ఈ పద్ధతి ఆంత్రోపిక్ యొక్క విస్తృత పరిపాలనా తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. పబ్లిక్ బెనిఫిట్ కార్పొరేషన్‌గా, లాభాలతో పాటు సామాజిక ప్రభావాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవడం సంస్థకు చట్టపరమైన బాధ్యత. ఏఐ పర్యవేక్షణ మరియు బాధ్యతపై ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఈ విధానం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.

**క్లౌడి చాట్ అసిస్టెంట్ నుంచి ఎంటర్‌ప్రైజ్ ప్లాట్‌ఫారమ్ వరకు**

ఆంత్రోపిక్ యొక్క ప్రధాన ఉత్పత్తి క్లౌడి. ఇది ఆలోచన, రచన, కోడింగ్ పత్రా ల విశ్లేషణ కోసం రూపొందించబడిన పెద్ద భాషా నమూనాల కుటుంబం. ప్రారంభంలో సంభాషణాత్మక చాట్‌బాట్‌గా ఉన్న క్లౌడి, క్రమంగా కార్యాలయ ఉత్పాదకత వ్యవస్థగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం సంస్థ సాధారణ రచన మరియు పరిశోధన కోసం క్లౌడి, డెవలపర్ పనుల కోసం కౌడి కోడ్ , మరియు విస్తృత వృత్తిపర కార్యకలాపాల కోసం డెస్క్‌టాప్ ఆధారిత క్లౌడి కోవర్క్ ను అందిస్తోంది. ఇవన్నీ ఒకే మౌలిక మోడల్‌పై ఆధారపడినా, వేర్వేరు పనివాతా వరణాలు మరియు అనుమతుల నిర్మాణాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి.

**క్లౌడి కోవర్క్ వైపు మార్పు**

క్లౌడి కోవర్క్ కార్యనిర్వాహక ఏఐ దిశగా ఒక ముఖ్యమైన అడుగు. వినియోగదారుడి అనుమతితో ఇది కంప్యూటర్ లో ఎంపిక చేసిన ఫోల్డర్లను యాక్సెస్ చేసి ఫైళ్లను చదవడం, క్రమబద్ధీకరించడం, చెల్లాచెదురైన గమనికల నుంచి నివేదికలు రూపొందించడం, స్క్రీన్‌షాట్ల ఆధారంగా స్ప్రెడ్‌షీట్లు తయారు చేయడం వంటి బహుళ దశల పనులను పూర్తి చేయగలదు. ఇది సాధారణ ప్రశ్న-జవాబు వ్యవస్థ నుంచి పనితీరును నిర్వహించే ఏఐ వ్యవస్థగా మార్పును సూచిస్తుంది. డెస్క్‌టాప్ వాతావరణంలో నేరుగా ఏకీకృతం చేయడం ద్వారా పునరావృత పనులను తగ్గించి జ్ఞానాధారిత పనుల్లో సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

**ప్లగిన్ పాత్ర ఆధారిత ప్రత్యేకీకరణ**

క్లౌడిను వాస్తవ ప్రపంచ కార్యాలయం అవసరాలకు మరింత అనుకూలంగా మార్చేందుకు ఆంత్రోపిక్ ప్లగిన్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. న్యాయ సేవలు, ఆర్థిక వ్యవహారాలు, విక్రయాలు, మార్కెటింగ్, కస్టమర్ సపోర్ట్, ఉత్పత్తి నిర్వహణ, డేటా విశ్లేషణ, ఎంటర్‌ప్రైజ్ సెర్చ్ జీవశాస్త్ర పరిశోధన వంటి రంగాలకు సంబంధించిన పలు ప్రారంభ ప్లగిన్లను ఓపెన్ సోర్స్ చేసింది. ఈ ప్లగిన్ల ద్వారా సంస్థలు తమ అంతర్గత సాధనాలు మరియు డేటా వనరులతో క్లౌడిను అనుసంధానం చేసి నిర్దిష్ట పాత్రలకు అనుగుణంగా ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు, న్యాయ బృందాలు ఒప్పందాలను మీక్షించి అసాధారణ షరతులను గుర్తించవచ్చు; విక్రయ బృందాలు సిఆర్ఎం వ్యవస్థలతో అనుసంధానం చేసి ఫాలో-అప్ గమనికలు సిద్ధం చేయవచ్చు; సంస్థ వినియోగదారులు ఒకే ఇంటర్‌ఫేస్‌లో ఇమెయిల్స్ మరియు పత్రాలను శోధించవచ్చు. ఈ వ్యవస్థకు సాంకేతిక పునాది మోడల్ కాంటెక్స్ట్ ప్రోటోకాల్ . ఇది ఏఐ వ్యవస్థలను రిపోజిటరీలు, వ్యాపార సాధనాలు మరియు అభివృద్ధి వాతావరణాలతో సురక్షితంగా అనుసంధానిస్తుంది. సంబంధిత సమాచారానికి నిర్మిత యాక్సెస్ ఇవ్వడం ద్వారా ఎంసీపీ ఉపయోగకరతను మరియు భద్రతను పెంచుతుంది.

**నిధులు మరియు మౌలిక వసతుల వ్యూహం**

ఆంత్రోపిక్ సుమారు 7.3 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. అమెజాన్ మరియు గూగుల్ వంటి ప్రధాన సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. అమెజాన్ ఒక్కటే సుమారు 4 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. అధునాతన ఏఐ వ్యవస్థల శిక్షణ మరియు అమలుకు అవసరమైన విస్తృత గణన వనరుల దృష్ట్యా, సంస్థ అమెరికాలో డేటా సెంటర్ల నిర్మాణానికి 50 బిలియన్ డాలర్లు కేటాయించింది. అలాగే మైక్రోసాఫ్ట్ మరియు గూగుల్ వంటి భాగస్వాముల నుండి కంప్యూటింగ్ సామర్థ్యాన్ని కొనుగోలు చేస్తోంది. ఆంత్రోపిక్ నేరుగా ఓపెన్ ఏఐ తో పోటీ పడుతోంది. ఓపెన్ ఏఐ , ఎన్వీడియా , ఒరాకిల్ మరియు బ్రాడ్ కామ్ తో భాగస్వామ్యంగా ట్రిలియన్ డాలర్లకు పైగా మౌలిక వసతుల ప్రణాళికలను ప్రకటించింది. ఈ పెట్టుబడుల పరిమాణం గ్లోబల్ ఏఐ పోటీ తీవ్రతను స్పష్టంగా చూపిస్తుంది.



పనితీరు మరియు మార్కెట్ స్థానంఆంత్రోపిక్ యొక్క క్లౌడి 3 మోడళ్లు, ముఖ్యంగా ఓపస్, కోడింగ్, తార్కిక విశ్లేషణ మరియు గణిత ఆధారిత పనుల్లో మెరుగైన పనితీరు చూపినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. పరిశ్రమలో జీపీటీ 4 వంటి ఇతర మోడళ్లతో క్లౌడి ను సామర్థ్యం, ధర మరియు మల్టీ మోడల్ లక్షణాల పరంగా తరచుగా పోల్చుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏఐ వ్యవస్థల ఎంపిక ఇప్పుడు ఒకే ఉత్తమ మోడల్‌పై కాకుండా సంస్థల అవసరాలపై ఆధారపడి ఉంటుంది. ఏకీకరణ, వ్యయ నిర్మాణం మరియు పరిపాలనా తత్వం వంటి అంశాలు కూడా కీలకంగా మారుతున్నాయి.

**నియంత్రణలు మరియు బాధ్యతాయుత వినియోగం**

కోవర్క్, ప్లగిన్ల ద్వారా క్లౌడి కు అధిక స్వయంప్రతిపత్తి లభిస్తున్న నేపథ్యంలో, ప్రాంప్ట్ ఇంజెక్షన్ దాడులు, అస్పష్ట ఆదేశాలు మరియు ఫైల్ యాక్సెస్ దుర్వినియోగం వంటి ప్రమాదాలను ఆంత్రోపిక్ గుర్తించింది. వినియోగదారుల నియంత్రిత అనుమతులు మరియు తుది నిర్ణయాల్లో మానవ పర్యవేక్షణ అవసరాన్ని సంస్థ స్పష్టం చేస్తోంది. సామర్థ్యం మరియు నియంత్రణ మధ్య సమతుల్యత ఉంటుంది. ఆంత్రోపిక్ కేవలం పెద్ద భాషా నమూనాలను అభివృద్ధి చేసే సంస్థగా కాకుండా, భద్రతను కేంద్రంగా ఉంచుకుని వాస్తవ ప్రపంచ పనితీరుకు అనుగుణమైన సంపూర్ణ ఏఐ వ్యవస్థలను నిర్మించే సంస్థగా తనను స్థాపించుకుంటోంది. ఆధునాతన మోడళ్లు, ఎంటర్‌ప్రైజ్ సాధనాలు మరియు ప్రజా ప్రయోజనాలను ఆధారంగా చేసుకున్న పరిపాలనా నిర్మాణాన్ని కలిపి, అత్యాధునిక ఏఐ మరియు బాధ్యతాయుత అభివృద్ధి కలిసి సాగగలవని నిరూపించాలనుకుంటోంది. ఏఐ రంగం వేగంగా మారుతున్న ఈ కాలంలో, భద్రత ప్రథమ తత్వాన్ని సాంకేతిక పురోగతితో సమన్వయం చేయగలిగితే ఆంత్రోపిక్ యొక్క దీర్ఘకాల విజయానికి బలమైన పునాది ఏర్పడుతుంది

# బిజినెస్

# మూడో రోజూ లాభాల్లో సూచీలు



**సెన్సెక్స్ 283.29 పాయింట్ల లాభం**

**నిఫ్టీ 93.95 పాయింట్ల లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ట్రేడైన సూచీలు.. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. ముఖ్యంగా మెటల్, ప్రభుత్వరంగ బ్యాంక్ స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగియగా.. నిఫ్టీ 25800 ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 83,553.59 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,450.96) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 83,163.62 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. తర్వాత మళ్లీ లాభాల బాట పట్టింది. చివరికి 283.29 పాయింట్ల లాభంతో 83,734.25 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 93.95 పాయింట్ల లాభంతో 25,819.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.66గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. ఎటర్నల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఆసియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4922 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

దేశీయ స్టాక్ మార్కెట్లో మెటల్ రంగం, ప్రభుత్వ రంగ బ్యాంకుల స్టాక్స్ అత్యధిక లాభాలు సాధించాయి. టాటా స్టీల్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్ల లాభాల గణనీయమైన పెరుగుదల ఈ రోజు మార్కెట్‌ని ముందుకు నడిపించింది. మెటల్ రంగం ప్రస్తుత బలమైన ఆర్థిక మార్కెట్ పరిణామాలు, సామాన్యమైన జాతీయ మరియు అంతర్జాతీయ పరిస్థితులతో నెమ్మదిగా పుంజుకుంటోంది, దీంతో ఇన్వెస్టర్లు ఈ రంగంలో పెట్టుబడులు పెంచడంలో ప్రోత్సాహించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా పలు అంతర్గత మార్పులతో అధిక మార్కెట్ షేర్లను ఆకర్షిస్తున్నాయి, వాటి ప్రభావం సెన్సెక్స్‌లో మరింత పెరిగింది.

ఉదయం మార్కెట్ ప్రారంభంలో నష్టాల్లో ఉన్నప్పటికీ, చివరికి కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లో ముగియడం మార్కెట్‌లోని సంక్లిష్టతని సూచిస్తోంది. ఈ రోజు ట్రేడింగ్ సందర్భంగా, మార్కెట్ వివిధ రంగాల నుండి వచ్చిన గమనించవచ్చు. సెన్సెక్స్ మరియు నిఫ్టీ మధ్య సూచనలు ఎప్పటికప్పుడు మారుతుంటే, ఇంట్రాడేలో ఒకప్పుడు సూచీ కనిష్ఠ స్థాయిని తాకిన తర్వాత లాభాలను తిరిగి సాధించింది. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో, ఇన్వెస్టర్లు వివిధ రంగాల స్టాక్స్‌కు సరైన సమయంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మంచి లాభాలను పొందారు. దేశీయ మార్కెట్ లో అనుకున్న లాభాలను సాధించినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం కూడా కనిపించింది. బ్రెంట్ క్రూడ్ బారెల్ ధర 67 డాలర్ల వద్ద కొనసాగడం, బంగారం ఔన్సు ధర 4922 డాలర్ల వద్ద ట్రేడవడం ఇది సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. ఈ తరహా ధరల మార్పులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని అస్థిరతలు, గణనీయమైన వాణిజ్య యుద్ధాలు దేశీయ మార్కెట్ పై ప్రభావం చూపుతున్నాయి. కానీ, మెటల్ మరియు ప్రభుత్వ రంగ బ్యాంకులు వీటికి వ్యతిరేకంగా మంచి పనితీరు ప్రదర్శించి, సూచీలను ముందుకు నడిపించాయి.

## పెర్పెచువల్ క్యాపిటల్ - హురున్ ఇండియా ఇంపాక్ట్ 50 - 2026 నివేదిక విడుదల

పెర్పెచువల్ క్యాపిటల్ మరియు హురున్ ఇండియా సంయుక్తంగా విడుదల చేసిన "పెర్పెచువల్ క్యాపిటల్ హురున్ ఇండియా ఇంపాక్ట్ 50 – 2026" నివేదిక భారతదేశంలో ఉన్న 50 అగ్రశ్రేణి కంపెనీల సుస్థిర అభివృద్ధి ప్రయాణాన్ని వివరించింది. ఈ నివేదిక ఐక్యరాజ్యసమితి యొక్క 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్న కంపెనీలను గుర్తించి వాటి ఘనతలను ప్రముఖంగా పేర్కొంది. హిందుస్తాన్ యూనిలీవర్ 97% పునరుత్పాదక ఇంధనంతో పనిచేసి అగ్రస్థానాన్ని దక్కించుకోగా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మహీంద్రా & మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ వంటి సంస్థలు తమ పరిశీలనలో సామాజిక, పర్యావరణ ప్రభావాలను కాపాడుతూ కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో ప్రావీణ్యాన్ని చాటాయి. ఈ సంస్థలు కార్బన్ న్యూట్రాలిటీని సాధించడం, నీటి పొదుపు, వ్యర్థాల రీసైక్లింగ్ వంటి చర్యలను అమలు చేసి భవిష్యత్తు వృద్ధికి బలమైన పునాది వేశాయి.

"ఇంపాక్ట్ 50" జాబితాలో ముంబయి కీలక స్థానం ఆక్రమించింది, ఎందుకంటే ఇందులో 26 కంపెనీలు ముంబయి నుంచి వచ్చాయి. ఈ జాబితాలో "మెటల్స్ & మైనింగ్" రంగం నుండి ఎక్కువగా 7 కంపెనీలు ఉన్నాయి, అలాగే "సాఫ్ట్‌వేర్ & సర్వీసెస్", "ఎనర్జీ" మరియు "కన్స్యూమర్ గూడ్స్" రంగాల నుండి 6 కంపెనీలు నిలిచాయి. ఈ నివేదిక భారతదేశంలో సుస్థిర అభివృద్ధి క్రమంలో ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ రంగాల్లో నూతన మార్గదర్శకత్వాన్ని ఏర్పరుస్తోంది. ముంబయి పరిశ్రమలలో విజ్ఞానం, పరిజ్ఞానం మరియు సామర్థ్యాలు పెరిగినందున ఈ నగరం సుస్థిర అభివృద్ధి పరంగా దేశవ్యాప్తంగా కేంద్రస్థానంగా నిలిచింది.

ఈ నివేదిక కంపెనీలకు భవిష్యత్తు లక్ష్యాలను ఆవిష్కరించుకునే అవకాశం ఇచ్చింది. డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, హీరో మోటోకార్ప్ వంటి కంపెనీలు 2030 నాటికి కార్బన్ న్యూట్రాలిటీని సాధించడానికి సంకల్పించాయి. అలాగే, పర్సిస్టెంట్ సిస్టమ్స్ మరియు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ వంటి సంస్థలు 100% కార్బన్ తటస్థతను సాధించాయి. ఈ ర్యాంకింగ్స్, కంపెనీలు వాణిజ్య విభాగంలో మాత్రమే కాకుండా సామాజిక మౌలిక సదుపాయాలను కూడా మెరుగుపరుస్తున్నాయని సూచిస్తాయి. వారు ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలను ప్రోత్సహిస్తూ, సమాజం కోసం లాభదాయకమైన మార్పులను సృష్టిస్తున్నారు. భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు పయనిస్తున్న సమయంలో, ఈ సంస్థల సామాజిక బాధ్యత మరియు పర్యావరణ పరిరక్షణతో భవిష్యత్తును నిర్మించేందుకు దోహదపడుతున్నాయి.



## క్లీన్‌మాక్స్ ఐపీఓ ప్రారంభం





క్లీన్‌మాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్, భారతదేశపు అతి పెద్ద కమర్షియల్ మరియు ఇండస్ట్రియల్ పునరుత్పాదక ఇంధన సంస్థ, తన మొదటి ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)ను 2026 ఫిబ్రవరి 23న ప్రారంభించనుంది. ఈ ఐపీఓలో ఒక్కో ఈక్విటీ షేరు ధర రూ. 1,000 నుండి రూ. 1,053 మధ్య నిర్ణయించబడింది. పెట్టుబడిదారులు కనీసం 14 షేర్లకు బిడ్ చేయవచ్చు మరియు ఆ తర్వాత 14 షేర్ల గుణకాలలో బిడ్లను పెంచవచ్చు.

ఈ ఐపీఓ ద్వారా కంపెనీ రూ. 1,200 కోట్లు సేకరించడానికి సిద్ధమైంది. సేకరించబడిన ఈ నిధులతో, కంపెనీ దాని బ్యాలెన్స్ షీట్‌ను బలోపేతం చేయడానికి మరియు రుణాల్ని చెల్లించడానికి వినియోగించనుంది. ఇంకా, ఐపీఓలో పాల్గొనే ప్రమోటర్లు మరియు ఇతర పెట్టుబడిదారులు కూడా తమ వాటాలను విక్రయించనున్నారు.

సామాన్య పెట్టుబడిదారులు, ఈ ఐపీఓను 2026 ఫిబ్రవరి 25 వరకు సబ్స్క్రైబ్ చేయవచ్చు. ఈ ఐపీఓ నుండి వస్తున్న నిధులతో సంస్థ తన వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు, ప్రత్యేకించి డేటా సెంటర్లు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కస్టమర్లకు సేవలు అందించడంలో జోరుగా కొనసాగనుంది. ఇండియన్ మార్కెట్‌లో, పునరుత్పాదక ఇంధన విభాగంలో సంస్థకు మంచి స్థాయి విజయాన్ని సాధించనుంది.

క్లీన్‌మాక్స్, భారతదేశంలో సి అండ్ ఐ పునరుత్పాదక ఇంధన మార్కెట్లో ఒక కీలక ఆటగాడిగా కొనసాగుతోంది. విశ్వసనీయ, తక్కువ ఖర్చుతో కూడిన మరియు స్థిరమైన విద్యుత్ పరిష్కారాల కోసం డిమాండ్ పెరిగిపోవడంతో, ఈ రంగంలో సంస్థ యొక్క వృద్ధి అవకాశాలు మరింత బలపడతాయి.

క్లీన్‌మాక్స్, పునరుత్పాదక ఇంధన రంగంలో ఒక ప్రధానమైన సంస్థగా, పరిశ్రమలో మార్పులు, అభివృద్ధి, మరియు ఆవిష్కరణలను సృష్టించడంలో కీలక పాత్ర పోషించింది. ఇక్కడ, సంస్థ వృద్ధి మార్గాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. డేటా సెంటర్ల పెరుగుదల, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞాన రంగాలలో విద్యుత్ అవసరాలు అధికంగా ఉంటున్న నేపథ్యంలో, ఈ రంగానికి కావలసిన విశ్వసనీయ, స్థిరమైన, మరియు సమర్థవంతమైన విద్యుత్ పరిష్కారాలు అందించడానికి క్లీన్‌మాక్స్ ముందుకు వస్తోంది.

ఇప్పటి వరకు క్లీన్‌మాక్స్ తన వ్యాపారాన్ని క్రియాశీలంగా, గుణాత్మకంగా విస్తరించింది. డేటా సెంటర్లు మరియు ఏఐ కస్టమర్లకు అందించే పునరుత్పాదక ఇంధన పరిష్కారాలలో దాదాపు 43% వాటా ఉంది. భవిష్యత్తులో ఈ మార్కెట్ మరింత వేగంగా పెరుగుతాయని అంచనా వేయబడుతోంది. క్లీన్‌మాక్స్ ఈ విస్తరణకు అనుగుణంగా కొత్త సాంకేతికతను, పరిష్కారాలను ప్రవేశపెట్టడానికి కట్టుబడి ఉంది.

## నియో-క్లాసికల్ శైలికి చెందిన జావా 42 ఇప్పుడు ఐవరీ రంగులో ఉపలబ్ధం





జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ తన కొత్త మోటార్ సైకిల్ జావా 42 ఐవరీని ప్రవేశపెట్టింది. ఈ మోటార్ సైకిల్ తన ఆందమైన ఐవరీ రంగుతో, సుందరమైన నయన ఆకర్షణతో, ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుత రైడర్ల మధ్య పెరుగుతున్న అభిరుచిని ప్రతిబింబిస్తుంది. జావా 42 ఈ కొత్త రంగుతో, 2026 సంవత్సరానికి సంబంధించిన ఎంపిక చేయబడిన రంగు ఫీచర్లను చూపిస్తుంది. నంబర్ 42 యొక్క రెట్రో డిజైన్, క్లాస్ ఫినిష్ లుక్స్‌తో మేళవించి, ఈ సైకిల్ ఆధునిక ఇంజినీరింగ్ మరియు క్లాసిక్ లుక్స్‌ను సమకూర్చుతోంది.

జావా 42 తన డిజైన్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపింది. ఈ మోటార్ సైకిల్ చెకర్డ్-ఫ్లాగ్ గ్రాఫిక్స్, వింటేజ్ స్టైల్ డీకాల్స్, మరియు క్రోమ్ బ్యాడ్జింగ్‌ను కలిగి ఉంది, ఇవి దీని సౌందర్యాత్మకమైన మరియు క్లాసిక్ స్వభావాన్ని ప్రదర్శిస్తాయి. ఈ సైకిల్ యొక్క 294సిసి లిక్విడ్-కూల్డ్ ఇంజన్ 27.32 హా పవర్ మరియు 26.84 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది, ఇది రైడింగ్ అనుభవాన్ని మరింత ఉత్సాహవంతంగా, సురక్షితంగా చేస్తుంది.

ఈ మోటార్ సైకిల్ యొక్క అదనపు విశేషాలు, దీని రైడర్-ఫ్రెండ్లీ లక్షణాలు, మరియు సురక్షితమైన రైడింగ్ ఫీచర్లు, దీనిని ప్రస్తుత కాలపు ట్రెండ్‌కు అనుగుణంగా మార్చాయి. జావా 42 ఐవరీ, సాఫీ 6-స్పీడ్ గేర్ బాక్స్, ఎ అండ్ ఎస్ క్లచ్, మరియు భారతదేశంలోని రహదారులకు అనుగుణంగా సస్పెన్షన్ తో ప్రేరేపించబడింది. ఈ సైకిల్ యొక్క ధర ₹1,82,950 (ఎక్స్-షోరూమ్ న్యూఢిల్లీ)గా నిర్ణయించబడింది, ఇది మరింత ఆందమైన మరియు ప్రీమియం లుక్‌తో అందుబాటులో ఉంది.

జావా 42 ఐవరీ ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఒక యజమాని ప్రయోజనాలను కూడా అందిస్తుంది. 4 సంవత్సరాల/50,000 కి.మీ వారంటీ, 450కు పైగా కేంద్రాలతో దేశవ్యాప్తంగా సేవలు, మరియు 8 సంవత్సరాల వరకు రోడ్డుసైడ్ సహాయం వంటి ప్రోగ్రామ్స్‌తో ఇది మరింత సులభంగా యజమానులకు సేవలందిస్తుంది. అలాగే, దీని యొక్క నమ్మకమైన ఇంజనీరింగ్, దీర్ఘకాలిక విశ్వసనీయతను అందించడం కోసం జావా 42 ఐవరీ ఒక గొప్ప ఎంపికగా నిలుస్తోంది.

## వాలంటైన్స్ డే: అమేజాన్‌లో వేగవంతమైన కొనుగోళ్లు మరియు డెలివరీ





ఈ వాలంటైన్స్ డే సందర్భంగా అమేజాన్ ఇండియా కస్టమర్లకు ప్రత్యేకమైన బహుమతులను కొన్నిన ఎంపికలు, ఏఐ ఆధారిత అభిరుచులు, మరియు అత్యంత వేగవంతమైన డెలివరీతో సేవలు అందించింది. ముఖ్యంగా, చాక్లెట్లు, తాజా పూలు, జ్యువెలరీ, ఫ్రాగ్రెన్స్, బ్యూటీ, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ వంటి విభిన్న ఉత్పత్తులు ఈ ఏడాది ప్రాధాన్యం పొందాయి. వాటిలో చాక్లెట్లు మరియు తాజా పూలు అగ్ర బహుమతులుగా నిలిచాయి, వాటి ప్రాముఖ్యత గత సంవత్సరం కంటే 1.4 రెట్లు పెరిగింది.

అమేజాన్ రుఫస్ వంటి ఏఐ-శక్తితో కూడిన సాధనాలను పరిచయం చేసింది, కస్టమర్లు తక్కువ సమయంలో సరైన ఉత్పత్తులను కనుగొని, ధరలు పోల్చి, సమీక్షలు చదివి మరింత సులభంగా కొనుగోళ్లు చేసుకుగలిగారు. ప్రత్యేక సందర్భాలకు, అర్ధరాత్రి తక్షణమే, మరుసటి రోజు, లేదా అదే రోజు డెలివరీతో అందించడం కస్టమర్లకు చాలా సహాయపడింది. ఈ వేగవంతమైన డెలివరీ ఎంపికలు, ముఖ్యంగా నగరాల్లో, కస్టమర్లకు ఆనందించాయి.

అగ్రశ్రేణి చాక్లెట్లు, ప్రీమియం కూర్పిన హ్యాంపర్లు మరియు ఇతర ఖచ్చితమైన బహుమతులకు కూడా 1.3 రెట్లు పెరిగాయి. తాజా పూలు, చెర్రీ మరియు గులాబీలు వంటి ప్యాక్స్ 1.7 రెట్లు ఎక్కువగా విక్రయించబడ్డాయి. వినూత్న బహుమతులు, ప్రత్యేకమైన ప్యాకేజింగ్‌తో కస్టమర్లను ఆకర్షించినాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కొత్త కస్టమర్లు బహుమతుల ఎంపికను సమకూర్చాయి, టైర్-2 మరియు ఇతర నగరాలలో కూడా పెరిగాయి.

యువత తరగతికి చెందిన షాపర్లు ఎక్కువగా కొనుగోళ్లు చేసినట్లు నమోదైంది, ముఖ్యంగా ఫ్యాషన్, బ్యూటీ, మరియు జ్యువెలరీ ఉత్పత్తులు. ఈసారి, ఫ్యాషన్ శ్రేణి, ప్రత్యేకంగా యువ బ్రాండ్లతో 2 రెట్లు పెరిగింది. చివరగా, ప్రత్యేక ఆఫర్లు మరియు సమయానుసారమైన డెలివరీతో కస్టమర్లు తమ అర్డర్లను త్వరగా పొందగలిగారు.

## మైండ్‌స్పేస్ ఎకోరన్ 2.0: పర్యావరణ పరిరక్షణకు కట్టుబాటు



మైండ్‌స్పేస్ ఆర్‌ఈఐటీ, సైబరాబాద్ పోలీసుల సహకారంతో ఫిబ్రవరి 18, 2026న మైండ్‌స్పేస్ ఎకోరన్ 2.0కి సంబంధించిన అధికారిక జెర్సీని ఆవిష్కరించింది. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ, సురక్షితమైన రీతిలో రేస్ నిర్వహణ మరియు జనసమూహ భద్రతపై దృష్టి సారించి, సైబరాబాద్ పోలీసుల కీలక పాత్రను గుర్తించింది. ఈ 100% సేంద్రియ పదార్థాలతో తయారు చేసిన జెర్సీ, తక్కువ కార్బన్ ఉద్గారాలను కలిగి, ఆరోగ్యకరమైన జీవనశైలి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేసేందుకు ప్రజలను ప్రోత్సహిస్తుంది. జెర్సీపై "వేర్ వెల్నెస్ ఫైండ్స్ ఇట్స్ మొమెంటం" అనే సందేశం ప్రదర్శించబడింది. మైండ్‌స్పేస్ ఆర్‌ఈఐటీ సీఈవో రమేష్ కుమార్ నాయర్ చెప్పారు, ఈ కార్యక్రమం సమాజంలో సస్టైనబిలిటీని పెంచడం, వృద్ధిచెందిన ప్రోత్సాహించడం, అలాగే ఆరోగ్యకరమైన పద్ధతుల కోసం ఎక్కువ పచ్చదనాన్ని సాధించడం అని. ఈ నెల 22న మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్‌లో 5 కి.మీ, 10 కి.మీ మరియు 21 కి.మీ విభాగాలతో ఈ రేసు ప్రారంభం అవుతుంది.

## గోల్డ్ లోన్ బ్రాంచులు ప్రారంభించిన ఎయు స్మాల్ ఫైనాన్స్





ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ భారతదేశంలో ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచ్‌లను ప్రారంభించింది. ఈ కార్యక్రమం మొదట గుజరాత్‌లోని జామ్‌నగర్ మరియు జునాగఢ్‌లో ప్రారంభమైంది. 2026 మార్చి 31 నాటికి మరిన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు ప్లాన్ చేశారు. ఈ బ్రాంచ్‌లు సులభమైన, వేగవంతమైన, కస్టమర్-ఫ్రెండ్లీ సేవలను అందించేందుకు ప్రత్యేకంగా రూపకల్పన చేయబడ్డాయి. గోల్డ్ లోన్ రంగంలో వేగంగా వృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో, ఈ సేవలు స్వయం ఉపాధి పొందే వ్యక్తులు, చిన్న వ్యాపారాలు మరియు ఉద్యోగులకు సత్వర నిధులను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఎ యు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రత్యేకమైన బ్యాంకింగ్ ప్రమాణాలతో ఈ సేవలను అందిస్తుంది.

### ఎన్‌పిసిఐ వృద్ధుల కోసం డిజిటల్ చెల్లింపుల భద్రత అవగాహన

ప్రాధాన్యత ఉన్న ఒక అంశంగా, డిజిటల్ చెల్లింపులు వృద్ధుల జీవన శైలిని మారుస్తున్నాయి. ఈ విధానం వారికి సులభంగా, స్వతంత్రంగా మరియు భద్రంగా కొనుగోళ్లు, ఔషధాలు కొనడం లేదా ప్రయాణ బుకింగ్‌లను నిర్వహించడానికి సహాయపడుతుంది. అయితే, డిజిటల్ చెల్లింపులు పెరిగే కొద్దీ, మోసగాళ్లు పాతవైపు సున్నితమైన వృద్ధులను నమ్మించి డబ్బును దోచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. న్యాయమూర్తులుగా చెల్లింపులు తీసుకుంటున్నట్లు మోసగాళ్లు చెప్పడం, పెట్టుబడి మోసాలు, ఫిషింగ్ / విశింగ్ స్కామ్స్, టెక్ సపోర్ట్ స్కామ్స్ వంటి కొన్ని సాధారణ మోసాలు వృద్ధులకు ఎదురవుతాయి. దీని నివారించడానికి వారు పాస్‌వర్డ్లు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరికీ పంచుకోవడం వద్దు. అన్యాయం చేస్తున్నట్లు కనిపించే సందేశాలను సరైన సంస్థలను సంప్రదించి పరిశీలించాలి.

### కోటక్ లైఫ్ 'కోటక్ సిగ్నేచర్ లెగసీ' ప్రణాళిక ప్రారంభించింది





కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ "కోటక్ సిగ్నేచర్ లెగసీ" ప్రణాళికను ప్రారంభించింది, ఇది 99 సంవత్సరాల వయస్సు వరకు పెరుగుతున్న జీవిత భద్రతను అందిస్తుంది. ఈ ప్రణాళిక వ్యక్తుల కుటుంబానికి దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను పెంచి, వారసత్వాన్ని నిర్మించడానికి సహాయం చేస్తుంది. ఈ కొత్త జీవితం కవర్ ప్లాన్ 40 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తుల కోసం రూపొందించబడింది, వారు పెరుగుతున్న ఆర్థిక బాధ్యతలను నిర్వహించేందుకు అవసరమైన భద్రతను అందించనున్నది. కోటక్ సిగ్నేచర్ లెగసీ, శాశ్వత ఆర్థిక భద్రతను సాధించడంలో వ్యక్తులకు సహాయపడుతుంది, ఇందులో రెండు ప్రణాళిక ఎంపికలు ఉన్నాయి --- లెగసీ ప్లాన్ మరియు లెగసీ ప్లస్ ప్లాన్. ఈ ప్రణాళికలు అనారోగ్య కవర్, ప్రమాదవశాత్తు మరణ ప్రయోజనం, మరియు ఆరోగ్య ప్రయోజనాలు వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

## రాక్‌స్టార్ అనిరుధ్ ఎక్స్‌వి: 15 ఇయర్స్





రాక్‌స్టార్ అనిరుధ్, 15 ఏళ్ల సంగీత ప్రయాణాన్ని జరుపుకునే ఉత్సవంగా "రాక్‌స్టార్ అనిరుధ్ ఎక్స్‌వి - 15 ఇయర్స్ విత్ యూ" అనే ప్రత్యేక లైవ్ కన్సర్ట్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం గచ్చిబౌలి అవుట్‌డోర్ స్టేడియంలో 2026 మార్చి 21న జరుగుతుంది. అనిరుధ్ నగరంలో మొదటి సారి ప్రదర్శన ఇవ్వడంతో ఇది ఈ కచేరీ అభిమానులకు ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ టూర్‌ను బ్రాండ్ అవతార్ మరియు ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ప్రీ-రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి, మరియు టికెట్లు బుక్‌మైషోలో మాత్రమే అందుబాటులో ఉంటాయి.

## క్వాల్కమ్ 150 మిలియన్ డాలర్ల పెట్టుబడులు

Qualcomm ventures

క్వాల్కమ్ సంస్థ, భారతదేశంలో పెరుగుతున్న సాంకేతిక మరియు కృత్రిమ మేధా స్టార్టప్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు 150 మిలియన్ డాలర్ల వరకు నిధులు కేటాయించడానికి సంకల్పించింది. ఈ పెట్టుబడులు క్వాల్కమ్ వెంచర్స్ ద్వారా ఏరియల్, ఐఓటీ, రోబోటిక్స్, మరియు మొబైల్ రంగాలలోని స్టార్టప్‌లకు అందించబడతాయి. కృత్రిమ మేధా రంగంలో ఉన్న అవకాశాలను గుర్తించి, ఈ పెట్టుబడులు భారతదేశం యొక్క ఆవిష్కరణ సామర్థ్యాలను మరింత పెంచేందుకు తోడ్పడతాయి. 2007 నుంచి భారతదేశంలోని స్టార్టప్‌లలో పెట్టుబడులు పెడుతున్న క్వాల్కమ్, ఈ కొత్త పెట్టుబడితో మరిన్ని పరివర్తనాత్మక టెక్నాలజీలకు మార్గం సుగమం చేస్తోంది.

### టాటా ఆటోకాంప్ ఐఏసీ స్లోవాకియాను కొనుగోలు



టాటా ఆటోకాంప్, తన సబ్సిడియరీ అయిన ఆర్టిఫెక్స్ ఇంటీరియర్ సిస్టమ్స్ ద్వారా, ఐఏసీ స్లోవాకియాను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఈ కొనుగోలు, యూరోపియన్ యూనియన్‌లో తమ ప్రస్థానాన్ని మరింత బలపరిచేలా చేస్తుంది. ఆర్టిఫెక్స్ సిస్టమ్స్ స్లోవాకియా పేరుతో మారిన ఈ సంస్థ, జాగ్వార్ ల్యాండ్ రోవర్, వోక్స్‌వ్యాగన్, ఆడి, మరియు స్కోడా వంటి ప్రఖ్యాత ఆటోమొబైల్ కంపెనీలకు కీలక సరఫరాదారు. ఈ ఒప్పందం, టాటా ఆటోకాంప్‌ను యూరోపియన్ ఆటోమొబైల్ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మక భాగస్వామిగా నిలిపి, తమ అభివృద్ధి వ్యూహాలకు మన్నించేస్తుంది. స్లోవేకియా గోతెన్‌బర్గ్‌లో కొత్త ఇంజినీరింగ్ సెంటర్ ప్రారంభించాలని, అదేవిధంగా ఐఏసీ స్లోవాకియాను ఆర్టిఫెక్స్ సిస్టమ్స్‌గా విలీనం చేయడంపై నిర్ణయాలు తీసుకున్నాయి.

## డైసన్‌తో పెట్ కేర్‌ను మెరుగుపరచడం



ఈ ప్రేమ మీ పెట్ డేలో, మీరు మీ పెట్‌కు మరింత ప్రేమను చూపించేందుకు కేవలం ఆప్యాయతలు మరియు ఆడుకునే పరికరాలు మాత్రమే కాకుండా, వారి ఆరోగ్యం మరియు సంతోషాన్ని పెంచుకునే సులభమైన మార్గాలు తెలుసుకోండి. కుక్కలు ఇతరులతో సంబంధం పెట్టుకోవాలని కోరుకుంటాయి, అందుకే వాటిని సాంఘికతకు ప్రోత్సాహించడం చాలా ముఖ్యం. పెట్ గ్రూమింగ్, వంశాల పరిశీలన, బొమ్మలు మార్చడం వంటి చర్యలు, వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. డైసన్ పెట్ గ్రూమింగ్ టూల్‌తో, మీరు పెట్‌ను ఎలాంటి గందరగోళం లేకుండా, త్వరగా, సులభంగా గ్రూమింగ్ చేయవచ్చు. పెట్ బెడ్ మరియు విశ్రాంతి ప్రాంతాలను క్లీన్ గా ఉంచడం, పొడులు మరియు అలర్జీ కారకాలను తగ్గించడం, అలాగే సరైన పోషణ ఇచ్చే ట్రీట్స్‌తో, మీ పెట్‌ను శారీరక మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉంచవచ్చు. పెట్ పంజాలను పరిశీలించడం, వాటి ఆరోగ్యానికి జాగ్రత్త తీసుకోవడంలో కీలక భాగం. ఇలాంటి అన్ని చిట్కాలు, మీ పెట్‌తో ఉన్న బంధాన్ని మరింత బలపరచడంతో పాటు, మీ పెట్‌ను సంతోషంగా ఉంచుతుంది.

## భారత్ 1.ఏఐ ప్రపంచపు తొలి ఎఐ నగరం

Bharat 1.ai
Humanity Centric AI City

భారత్ 1.ఏఐ బెంగళూరులో ప్రపంచపు మొదటి "హ్యూమానిటీ ఫస్ట్ ఎఐ నగరం"ను నిర్మించేందుకు తన కార్యచరణను ప్రకటించింది. ఈ నగరం, రియల్-వరల్డ్ పరిసరాలలో అన్వేషణ చేసే జెనరిక్ మరియు ఫిజికల్ ఎఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుంది. దీనికి ప్రారంభం అవ్వడంతో బి1 ఎఐ సూపర్‌పార్క్, 500,000 చదరపు అడుగుల ప్రాంతంలో రూపొందించబడుతుంది, ఇది 10,000 మందికి పైగా పరిశోధకులు, ఇన్వెస్టర్లు మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలోని నిపుణులను కలిపి ఒక వేదికగా పని చేస్తుంది. ఈ నగరం, సురక్షితమైన, సరైన మరియు మానవ విలువలతో అనుగుణంగా ఉండే ఎఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి, సమగ్ర పరిశోధన మరియు సామాజిక సరిపోలికను ప్రాధాన్యం ఇస్తుంది.

## ఈక్విరస్ ఇండస్ట్రియల్ రంగంలో దృష్టి పెంచుతుంది



ఈక్విరస్, భారతలో ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ, తన పెట్టుబడి బ్యాంకింగ్ విభాగంలో మోహిత్ కపూర్‌ను అసోసియేట్ డైరెక్టర్‌గా నియమించింది. ఈ నియామకంతో సంస్థ ఇండస్ట్రియల్ రంగంలో మరింత దృష్టి పెట్టి, ఆర్థిక నిధుల సమీకరణ మరియు విలీనాలు, అధిగ్రహణలు వంటి కార్యాచరణలో దూసుకెళ్లడానికి సిద్ధమవుతోంది. మోహిత్ కపూర్‌కు మంచి, ప్రైవేట్ ఈక్విటీ లావాదేవీలలో దశాబ్దం పైన అనుభవం ఉంది, ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ రంగంలో ఆయనకు పటిష్ఠమైన అవగాహన ఉంది. ఈక్విరస్ సంస్థకు అతని అనుభవం, విశ్లేషణ సామర్థ్యం, మరియు లావాదేవీలలో లోతైన అవగాహన, సంస్థకు మరింత మెరుగైన సలహాలు మరియు వ్యూహాత్మక పరిష్కారాలు అందించడంలో సహాయపడతాయి.

### బరోడా బిఎన్‌పి పరిబాస్ ఇన్నెస్ట్ స్ట్రాటజీ ఫండ్ ప్రారంభం

Baroda BNP PARIBAS MUTUAL FUND

బరోడా బిఎన్‌పి పరిబాస్ మ్యూచువల్ ఫండ్, "బరోడా బిఎన్‌పి పరిబాస్ ఇఎస్‌జీ బెస్ట్-ఇన్-క్లాస్ స్ట్రాటజీ ఫండ్"ని ప్రారంభించింది, ఇది పెట్టుబడిదారులకు పర్యావరణ, సామాజిక మరియు పాలనా ప్రమాణాలను గల సంస్థలలో పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని అందిస్తుంది. ఈ ఫండ్, నిఫ్టీ 100 ఇఎస్‌జీ ఇండెక్స్‌ను బెంచ్‌మార్క్‌గా తీసుకొని, పర్యావరణ ప్రమాణాలు, స్థిరత్వం మరియు ఆర్థిక పనితీరు పై దృష్టి పెడుతుంది. పెరుగుతున్న ఇఎస్‌జీ పెట్టుబడుల ప్రాధాన్యతను, భారతదేశంలోని కంపెనీలు వాటి వ్యాపార విధానాలు మరియు ఇఎస్‌జీ ప్రమాణాలను సమర్థంగా అంగీకరించుకుంటున్నాయి. ఈ పథకం, దీర్ఘకాలిక వృద్ధి మరియు స్థిరత్వాన్ని లక్ష్యంగా పెట్టుకొని, పెట్టుబడిదారులకు వృద్ధి అవకాశాలు అందిస్తుంది.

### ఫెడెక్స్ నవీ ముంబైలో ఆటోమేటెడ్ ఎయిర్ కార్గో హబ్





ఫెడెక్స్ తన పూర్తి ఆటోమేటెడ్ ఎయిర్ కార్గో హబ్‌ను నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రారంభించడానికి భూమి ఉత్తరి చేసింది, ఇది భారతదేశం యొక్క అంతర్జాతీయ వాణిజ్య వాహకంగా పునరుద్ధరించనున్నది. ₹2,500 కోట్లు పెట్టుబడితో, ఈ 300,000 చదరపు అడుగుల హబ్, రీజనల్ కన్సాలిడేషన్ మరియు పంపిణీ కేంద్రంగా పని చేస్తుంది, ఇది దక్షిణ పశ్చిమాసియాతో పాటు యూరప్, అమెరికా మరియు ఇతర ప్రాంతాలకు దేశంలో వాణిజ్య మార్గాలను పటిష్ఠం చేస్తుంది. ఈ హబ్ ప్రత్యేకంగా ఆధునిక ఆటోమేటెడ్ సార్టింగ్, స్కానింగ్, హై స్పీడ్ ట్రాకింగ్, మరియు ప్రత్యేక విమానయాన పార్కింగ్ బేస్‌లను ఉపయోగించి, వేగవంతమైన మరియు నమ్మకమైన సరఫరా గొలుసుల నిర్వహణను సాధ్యం చేస్తుంది.

### అల్లెన్ హైదరాబాద్ జేఈఈలో అద్భుత ఫలితాలు సాధించు



జేఈఈ మెయిన్ 2026 జనవరి సెషన్‌లో, అల్లెన్ హైదరాబాద్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. సమీడేం రఘు కరిష్, అక్షిత్ మరియు నీల్ కొటెన్లా 99.99 పెర్సంటైల్ సాధించారు, 7 మంది విద్యార్థులు 99.9 పెర్సంటైల్ సాధించారు. మొత్తం 51 మంది 99 పెర్సంటైల్ స్కోర్లు సాధించారు. ఈ ఫలితాలు అల్లెన్ హైదరాబాద్ యొక్క సక్రమమైన పాఠ్యక్రమం, నిరంతర పనితీరు విశ్లేషణ మరియు వ్యక్తిగత మార్గదర్శకత వ్యవస్థలో ఉన్న శక్తిని ప్రతిబింబిస్తున్నాయి. అల్లెన్ యొక్క విజయాలు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులలో ఉత్తమమైన ఫలితాలను అందించాయి.

## టాటా భారత్ యువిఏ హ్యాకథాన్

**1,800 విద్యార్థుల సృజనాత్మక విజయం**



టాటా భారత్ యువిఏ హ్యాకథాన్ 2026లో 1,800 మంది కళాశాల విద్యార్థులు కేవలం 90 నిమిషాల్లో 1,500 వర్కింగ్ యాప్ ప్రోటోటైపులను సృష్టించారు. ఈ పోటీ కాని-ఇంజినీరింగ్ విద్యార్థులకు, ప్రత్యేకంగా కళ, విజ్ఞానం, వాణిజ్యం రంగాల నుంచి, కోడింగ్ గెట్లు లేకుండా AI టూల్స్ ఉపయోగించి సృజనాత్మక పరిష్కారాలు తయారుచేసే అవకాశం ఇచ్చింది. దీని ద్వారా డిజిటల్ సృష్టికర్తలుగా మారే అవకాశాలు, వారు పాఠ్యక్రమాన్ని తప్ప మరింతో కోర్సులను ఎంచుకోవడమే కాకుండా, సమాజంలోని మౌలిక సమస్యల పరిష్కారాలపై దృష్టి సారించారు. 10,000ల విద్యార్థుల కోసం దేశవ్యాప్తంగా జరిగిన ఈ పోటీలో 93% విద్యార్థులు పూర్తి చేశారు.




# అమెరికా-భారత్ మధ్య 'సబ్సీ కేబుల్ రూట్'

- విశాఖలో గిగావాట్ స్థాయి ఏఐ డేటా సెంటర్
- లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- అదానీ ఏఐతో చేతులు కలిపిన గూగుల్
- జెమినై యాప్‌నకు భారతే అతిపెద్ద మార్కెట్!
- లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు : సుందర్ పిచాయ్



న్యూఢిల్లీ : ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ అసాధారణ రీతిలో ముందుకు సాగుతోందని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ చెప్పారు. భారత ఏఐ పరివర్తనలో భాగస్వామ్యం అయ్యేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. దిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐ హబ్‌ను గుర్తుచేసిన ఆయన, తాజాగా అమెరికా-భారత్ పేరిట కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. అమెరికా, భారత్, దక్షిణ గోళార్ధంలోని పలు ప్రాంతాల మధ్య ఏఐ కనెక్టివిటీని మెరుగుపర్చడానికి కొత్త సబ్‌సీ కేబుల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మరోవైపు ఏఐ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నట్లు వివరించిన సుందర్ పిచాయ్, ఆరోగ్య సంరక్షణ డయాగ్నస్టిక్స్‌ను మెరుగుపర్చడం నుంచి రైతులకు రియల్-టైమ్ అలర్ట్‌లు అందించడం వరకు అనేక సమస్యలను పరిష్కరించవచ్చని వివరించారు. భారతదేశ వైవిధ్యం, భాషా వ్యవస్థ, బలమైన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నూతన ఆవిష్కరణలకు శక్తిమంతమైన పునాది అని పేర్కొన్నారు. ఏఐ వినియోగంలో విశ్వాసం, భద్రత, సమగ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సుందర్ పిచాయ్ సూచించారు. సాంకేతికత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, ఫలితాల ఆధారంగా ఉన్నప్పుడు ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

**జెమినైకు భారత్ పెద్ద మార్కెట్**

"పర్సనల్ ఏఐ అసిస్టెంట్ జెమినై యాప్ ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇందులో భారత్ మా అతిపెద్ద మార్కెట్లలో ఒకటి. భారత్‌లో మాట్లాడే పది భాషల్లో ఇది అందుబాటులో ఉంది. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గత ఏడాది 15బిలియన్ డాలర్లతో విశాఖలో ఏఐ హబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించాం. ఇది గిగావాట్ స్థాయిలో ఏర్పాటవుతుంది. సరికొత్త ప్రపంచస్థాయి సముద్ర కేబుల్ గేట్‌గా మారుతుంది. కటింగ్ ఎడ్జ్ ఏఐ ద్వారా ఉద్యోగాలు వస్తాయి. భారత్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలు, వ్యాపారవేత్తలకు సేవలు అందుతాయి" అని తెలిపారు.

**అమెరికా-భారత్ మధ్య సముద్ర కేబుల్**

"ఇవాళ కొత్తగా భారత్-అమెరికా అనుసంధాన ప్రక్రియను ప్రకటిస్తున్నాం. దీని ద్వారా సరికొత్త సముద్ర కేబుల్స్ వస్తాయి. అమెరికా-భారత్ మధ్య ఏఐ అనుసంధానం మరింత పెరుగుతుంది. దక్షిణార్ధ గోళంలోని అనేక ప్రాంతాల్లో ఈ కేబుల్స్ వస్తాయి. ఈ మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా యువతలో నైపుణ్యాలు పెంచేందుకు పెట్టుబడులు పెడతాం. ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమమని స్పష్టంగా చెబుతున్నాను. ఎందుకంటే యువత, ఉద్యోగులు తమ పనుల్లో ఏఐని పెద్దఎత్తున ఉపయోగించుకునేలా సర్టిఫికేషన్ కోర్సులను అందిస్తాం. భారత్‌లో ఈ సేవల కోసం అదానీ ఏఐతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకున్నాం. ఈ సేవలను మొదట ఆంగ్లం, హిందీలో అందుబాటులోకి తెస్తాం. తర్వాత మిగతా భాషల్లోనూ ప్రవేశపెడతాం. ఇది గిగావాట్-స్థాయి కంప్యూట్, అంతర్జాతీయ సబ్‌సీ కేబుల్ గేట్‌వేను కలిగి ఉంటుంది. దీనివల్ల ఉద్యోగాలు, అధునాతన ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దేశానికి వస్తాయి" అని సుందర్ పిచాయ్ చెప్పారు.

**ఇంగ్లీష్, హిందీలలో గూగుల్ ఏఐ**

విద్యార్థులు, ఎర్లీ-కెరీర్ ప్రొఫెషనల్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఇంగ్లీష్, హిందీలలో గూగుల్ ఏఐ ప్రొఫెషనల్ సర్టిఫికెట్ ప్రోగ్రాం సహా ఆశాజనకమైన స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లను ఆయన వివరించారు. "ఇతర ఇనిషియేటివ్‌లలో కర్మ యోగి భారత్‌తో భాగస్వామ్యం ద్వారా 20 మిలియన్లకు పైగా పబ్లిక్ సర్వెంట్స్‌కు మద్దతు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో 10,000 పాఠశాలల్లో జెన్ ఏఐ టూల్స్ పరిచయం, గ్లోబల్ రీసెర్చ్‌ను ముందుకు తీసుకెళ్లడానికి యుఎస్‌డి 30 మిలియన్ ఏఐ ఫర్ సైన్స్ ఇంపాక్ట్ ఛాలెంజ్ ఉన్నాయి. సమాజాలను బాగా అర్థం చేసుకున్న సంస్థలతో కలిసి అభివృద్ధి చేసి, అమలు చేసినప్పుడు ఏఐకు అతిపెద్ద ప్రభావం ఉంటుంది" అని పిచాయ్ అన్నారు. ఐఐటీలు, ప్రభుత్వ ఏజెన్సీలు, స్థానిక సంస్థలతో సహకారాల ద్వారా బాధ్యతాయుతంగా, స్థాయిలో ఏఐ యాక్సెస్‌ను విస్తరించడాన్ని ఆయన సూచించారు.

**భారత్ నుంచి తదుపరి గ్లోబల్ ఏఐ ఛాంపియన్!**

ప్రపంచస్థాయి ఏఐ దిగ్గజ సంస్థను సృష్టించేందుకు భారత్ అన్ని విధాలా సిద్ధంగా ఉందని, అందుకు ఎటువంటి అడ్డంకులు లేవని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అభిప్రాయపడ్డారు. దేశంలో అద్భుతమైన స్వదేశీ కంపెనీలు పుట్టుకొస్తున్నాయని, ఇక్కడి ఇకోసిస్టమ్ గణనీయంగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలోని డెవలపర్ల శక్తిని, స్టార్టప్ వ్యవస్థను ఆయన కొనియాడారు. ఫ్లిప్‌కార్ట్, ఓయో వంటి స్వదేశీ స్టార్టప్‌ల ఎదుగుదలను ప్రస్తావిస్తూ, "భారత్లో ఇప్పటికే గొప్ప కంపెనీలు ఉద్భవించాయి.

ఫ్లిప్‌కార్ట్, ఓయో వంటి సంస్థలు ఇక్కడే పుట్టి, అంతర్జాతీయ స్థాయిలో విజయవంతంగా రాణిస్తున్నాయి" అని ఆయన అన్నారు. ముఖ్యంగా బెంగళూరు వంటి నగరాల్లో డెవలపర్ల ఉత్సాహం ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా ఉందని, ఇక్కడి పారిశ్రామిక వాతావరణం అత్యంత క్రియాశీలకంగా ఉందని పిచాయ్ పేర్కొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జరుగుతున్న తాజా పురోగతిని ప్రస్తావిస్తూ, 'సర్వం' లాంటి కంపెనీలు స్థానిక ఏఐ మోడళ్లను అభివృద్ధి చేస్తున్నాయని, ఇది దేశీయంగా అత్యాధునిక ఆవిష్కరణలకు నిదర్శనమని చెప్పారు. ప్రపంచస్థాయి ఏఐ సంస్థలను నిర్మించడంలో భారత్‌కు ఎటువంటి ఆటంకాలు కనిపించడం లేదని, దేశం సరైన దిశలోనే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. "సర్వం వంటి సంస్థలు చేస్తున్న పనిని చూస్తుంటే, మీరు ఆశించిన మార్పు ఇప్పటికే జరుగుతోందని అర్థమవుతోంది. దీనికి అడ్డుకట్ట వేసే ఆటంకాలేవీ నాకు కనిపించడం లేదు. భారత్ చాలా బలమైన స్థితిలో ఉంది" అని పిచాయ్ అన్నారు.

# చైనా రోబోలు పట్టుకొచ్చి.. మనవని చెప్తారా?

- ఏఐ శిఖరాగ్ర సమావేశంలో దేశాన్ని తప్పుదోవపట్టించిన మోడీ
- కేంద్రాన్ని ఏకిపారేసిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : కృత్రిమ మేధ విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం యావత్ ప్రపంచం ముందు భారతదేశాన్ని అపహాస్యం చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశ రాజధాని దిల్లీ లో జరుగుతున్న ఏఐ శిఖరాగ్ర సమావేశంలో చైనా రోబోట్లను మన సొంత రోబోలుగా చిత్రీకరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇదే విషయంపై చైనా మీడియా భారత దేశాన్ని ఎగతాళి చేసిందని పేర్కొన్నారు. ఇది దేశానికే సిగ్గుచేటని ఎక్స్ వేదికగా ఆరోపించారు. కేంద్రం మంత్రి అశ్విని వైష్ణవ్ సైతం ఇదే అబద్ధంలో మునిగి తేలుతుండటం మరింత సిగ్గుచేటని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. భారత సమ్మిట్ లో చైనా రోబ్ లను ప్రచారం చేయడాన్ని ఈ సందర్భంగా రాహుల్ తీవ్రంగా తప్పుబట్టారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఎక్స్ వేదికగా చేసిన పోస్టును రీ-ట్వీట్ చేస్తూ.. రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. చైనా రోబోల వాడకం గురించి ప్రస్తావిస్తూ.. అంతముందు కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టింది. 'మోదీ ప్రభుత్వం దేశ ప్రతిష్టకు కోలుకోలేని నష్టం కలిగించింది. వారు ఏఐ సమ్మిట్ అపహాస్యంగా మార్చారు. మనకు ఉన్న డేటా శక్తితో భారత్ ప్రపంచ శక్తిగా ఎదగగలదు' అంటూ కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. భారత్ కు చెందిన గల్గోటియా విశ్వవిద్యాలయం దిల్లీలోని ఏఐ సమ్మిట్ లో పాల్గొని 'ఒరియన్' లేబుల్ కలిగిన ఓ రోబోటిక్ డాగ్ ను ప్రదర్శించింది. అది అచ్చం చైనాకు చెందిన రోబోటిక్ డాగ్ ఆకృతిలో ఉండటంతో ఒక్కసారిగా వివాదం రాజుకుంది. ఇది చైనాలో ఆవిష్కరించబడిన 'యునిట్రీ గో 2' రొబోటిక్ శ్రేణికి చెందినది విమర్శకులు ఆరోపిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి తీవ్రమైన విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. ఏఐ సమ్మిట్ ఎక్స్‌పోలో ఉన్న గల్గోటియా యూనివర్శిటీ స్టాల్ ను వెంటనే తొలగించాలని నిర్వాహకులు ఆదేశించినట్లు సమాచారం. తద్వారా ఈ వివాదానికి ముంగింపు పలికించేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

# న్యూఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో గందరగోళం..

**యువతలో ఉన్న అపార ఆసక్తి వల్లే జరిగిందన్న బీజేపీ**



న్యూఢిల్లీ : న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ తొలి రోజే భారీ గందరగోళానికి గురైంది. ఇది యువతలో ఉన్న అపార ఆసక్తి వల్లే జరిగిందని కేరళ బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఈ సమ్మిట్ ప్రధాని నరేంద్ర మోడీ టెక్నాలజీ విజన్‌లో కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమ్మిట్ మొదటి రోజు భారీ క్యూలు, ప్రవేశ విధానంపై స్పష్టత లేకపోవడం, హాల్‌లలో గందరగోళం వంటి సమస్యలు ఎదురైనా.. నిర్వహణ బృందం ఇప్పటికే క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. కానీ ఇంత పెద్ద సంఖ్యలో యువత ఏఐ భవిష్యత్తులో భాగస్వాములు కావాలనే ఉత్సాహంతో రావడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. చిన్న చిన్న నిర్వహణ లోపాలు ఉన్నా, ఈ కార్యక్రమాన్ని పెద్ద దృక్కోణంలో చూడాలని సూచించారు. భారత్ డిజిటల్ ప్రయాణాన్ని కేరళ బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. టెక్నాలజీ అనేది కేవలం ల్యాబ్‌లకే పరిమితం కాదని, పాలన, ప్రజాస్వామ్యం, ఆర్థికాభివృద్ధి, ప్రజల జీవితాల్లో నమ్మకం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. భారతదేశం 1.4 బిలియన్ ప్రజలకు టెక్నాలజీ ద్వారా మార్పు తీసుకువచ్చిన దేశంగా ప్రపంచానికి చూపించిందని పేర్కొన్నారు. ఇతర దేశాల్లో జరిగే సమ్మిట్‌లతో పోలిస్తే ఈ కార్యక్రమానికి మూడు లక్షల మందికిపైగా హాజరు కావడం భారత డిజిటల్ భవిష్యత్తుపై ప్రజల ఆసక్తిని చూపుతోందన్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొనేవారికి ఎదురైన ఇబ్బందులపై క్షమాపణ చెప్పారు. అందరి ఫీడ్‌బ్యాక్‌ను స్వీకరిస్తున్నామని, సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు రాత్రింబవళ్లు కృషి చేస్తున్నామని చెప్పారు.

అయితే మరోవైపు ఈ కార్యక్రమంపై తీవ్ర విమర్శలు కూడా వచ్చాయి. ప్రవేశానికి స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం, క్యూ ఆర్ కోడ్‌లు, పాస్‌ల విషయంలో గందరగోళం, మీడియాకు సరైన సదుపాయాలు లేకపోవడం వంటి అంశాలు ప్రతినిధులు ప్రస్తావించారు. హాల్‌లలో సరిపడా సీట్లు లేకపోవడం, దారిచూపే బోర్డులు లేకపోవడం అసంతృప్తికి కారణమయ్యాయి. మైత్రేయ వాఫ్ అనే స్టార్టప్ వ్యవస్థాపకుడు గేట్లు మూసివేయడంతో తన స్టాల్‌కే వెళ్లలేకపోయానని సోషల్ మీడియాలో వాపోయాడు. మరో స్టార్టప్ అధినేత ధనంజయ్ యాదవ్ భద్రతా కారణాల పేరుతో బయటకు పంపించారని, తరువాత తమ పరికరాలు కనిపించలేదని ఆరోపించాడు. భద్రతా సిబ్బంది మాత్రమే ఉన్న చోట ఇలా ఎలా జరిగిందని ప్రశ్నించాడు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా కూడా ఈ కార్యక్రమంపై విమర్శలు గుప్పించారు. బయటకు మెరిసేలా కనిపించినా లోపల సరైన ప్రణాళిక లేదని, ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు.

# హార్ముజ్ జలసంధిని మూసివేసిన ఇరాన్

- చరిత్రలో ఇదే తొలిసారంటున్న నిపుణులు
- అమెరికాతో చర్చల వేళ కీలక ప్రకటన
- హార్ముజ్ తాత్కాలికంగా మూసేయడంపై సర్వత్రా కలకలం
- ప్రపంచ చమురు మార్కెట్‌లో కలవరం
- ఇరాన్ చుట్టూ అమెరికా భారీ సైనిక మోహరింపులు
- ట్రంప్‌పై ఒత్తిడి పెంచేందుకు ఇరాన్ వ్యూహం



న్యూఢిల్లీ : అణ్వస్త్ర కార్యక్రమంపై అమెరికాతో చర్చలు జరుపుతున్న ఇరాన్ మంగళవారం(ఫిబ్రవరి 17న) సంచలన ప్రకటన చేసింది. తాత్కాలికంగా హార్ముజ్ జలసంధిని మూసివేశామని వెల్లడించింది. తద్వారా ఎన్నో దేశాల ముడి చమురు రవాణాకు అత్యంత కీలకమైన అంతర్జాతీయ జలమార్గం హార్ముజ్‌పై తమకు పట్టు ఉందనే పరోక్ష సందేశాన్ని అమెరికాకు ఇరాన్ పంపింది. హార్ముజ్ జలసంధి వద్ద తాము చేస్తున్న సైనిక విన్యాసాల ప్రభావం అమెరికాతో జరుపుతున్న చర్చలపై పడుతుందని ఇరాన్ భావిస్తోంది. హార్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడం ఇదే తొలిసారి. ఇంతకీ 'హార్ముజ్' ఎక్కడుంది? ఇది భారత్‌కు, ప్రపంచ చమురు మార్కెట్‌కు ఎంత ముఖ్యమైంది? ఈ కథనంలో తెలుసుకుందాం.

**హార్ముజ్ మూసివేతపై హెచ్చరికల పర్వం**

మనం చరిత్రను తిరగేస్తే ఒక విషయం క్లియర్‌గా తెలిసిపోతుంది. 'హార్ముజ్' జలసంధిని మూసివేస్తామని చాలాసార్లు ఇరాన్ హెచ్చరించిందే కానీ, ఎన్నడూ ఆ పని చేయలేదు. 1980 నుంచి 1988 వరకు ఇరాన్-ఇరాక్ యుద్ధం జరిగింది. అప్పట్లో పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్ సముద్ర జలాల మీదుగా రాకపోకలు సాగించే వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకొని ఇరుదేశాలు పరస్పర దాడులు చేశాయి. అంతే తప్ప హార్ముజ్‌ను మూసివేయలేదు. తమ చమురు ఎగుమతులపై పశ్చిమ దేశాలు మరిన్ని ఆంక్షలను విధిస్తే హార్ముజ్‌ను మూసేస్తామని 2011, 2012 సంవత్సరాల్లో నాటి ఇరాన్ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ రెజా రహీమీ హెచ్చరించారు. ఇరాన్‌తో అమెరికా కుదుర్చుకున్న అణు ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు 2018లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో హార్ముజ్‌ను మూసేస్తామని ఇరాన్ బెదిరించింది. 2019లో ఇరాన్ - అమెరికా మధ్య సైనిక ఉద్రిక్తతలు పెరిగాయి. ఈక్రమంలో యూఏఈ వైపునున్న హార్ముజ్ జలసంధి భాగంలోని నాలుగు నౌకలపై దాడి జరిగింది. ఈ ఎటాక్‌ను తాము చేయలేదని ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతల నడుమ 2024 ఏప్రిల్‌లో హార్ముజ్ వద్ద ఒక కంటైనర్ నౌకను ఇరాన్ ఆర్మీ సీజ్ చేసింది. 2025 జూన్‌లో ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలు లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ 12 రోజుల పాటు దాడులు చేశాయి. అప్పట్లో కూడా హార్ముజ్‌ను మూసివేస్తామని ఇరాన్ వార్నింగ్ ఇచ్చిందే కానీ, ఆ పనిని చేయలేదు.

**తొలిసారిగా హార్ముజ్‌ను ఎందుకు మూసివేశారు?**

ఈసారి ఇరాన్ పూర్తి భిన్నమైన నిర్ణయాన్ని తీసుకుంది. అకస్మాత్తుగా ఫిబ్రవరి 17న కొన్ని గంటల పాటు 'హార్ముజ్' జలసంధిని మూసివేసింది. ఆ వెంటనే ఇరాన్ సైన్యం అక్కడ సైనిక విన్యాసాలు చేసింది. సైనిక విన్యాసాలు ముగియగానే 'హార్ముజ్'ను తెరిచారు. తొలిసారిగా హార్ముజ్‌ను ఇరాన్ ఎందుకు మూసివేసింది? అక్కడ సైనిక విన్యాసాలు ఎందుకు చేసింది? అంటే, ఇరాన్ లక్ష్యంగా పశ్చిమాసియా దేశాల్లో అమెరికా భారీగా సైన్యాన్ని మోహరిస్తోంది. ఇరాన్ అణ్వస్త్ర కార్యక్రమం పూర్తిగా ఆగాల్సిందే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే హెచ్చరిస్తున్నారు. ఓ వైపు ఈ హెచ్చరికలను చేస్తూనే, మరోవైపు ఇరాన్ చుట్టూ సముద్ర జలాల్లో, పొరుగుదేశాల్లో సైనిక మోహరింపులను ఆయన పెంచుతున్నారు. యుద్ధ విమానాలు, మిస్సైళ్లతో కూడిన 12 అమెరికా యుద్ధ నౌకలు ఇప్పుడు ఇరాన్ దరిదాపుల్లోనే చక్కర్లు కొడుతున్నాయి.

దీంతోపాటు 2025 డిసెంబరు 28 నుంచి జనవరి నెలాఖరు వరకు ఇరాన్‌లో పెద్దఎత్తున ప్రజా నిరసనలు జరిగాయి. దీని వెనుక అమెరికా, ఇజ్రాయెల్ గూఢచార సంస్థల హస్తం ఉందని ఇరాన్ ఆరోపిస్తోంది. గత నెల రోజుల వ్యవధిలో ఇరాన్‌లో పలుచోట్ల ఉగ్రదాడులు కూడా జరిగాయి. ఈ పరిణామాలను ఇరాన్‌లోని ఆయతుల్లా అలీ ఖమేనీ సర్కారు తీవ్రంగా పరిగణించింది. అమెరికాతో పాటు అమెరికా సైనిక స్థావరాలకు నెలవుగా ఉన్న అరబ్ దేశాలకు బలమైన హెచ్చరికను పంపే ఉద్దేశంతో మంగళవారం ఉదయం కొన్నిగంటల పాటు 'హార్ముజ్'ను మూసివేశారు. హార్ముజ్ తాత్కాలిక మూసివేతపై ఇప్పటివరకు అమెరికా వైపు నుంచి ఎలాంటి స్పందనా రాలేదు.

**అమెరికాతో చర్చలపై హార్ముజ్ ఎఫెక్ట్**

మంగళవారం రోజు (ఫిబ్రవరి 17న) స్విట్జర్లాండ్‌లోని జెనీవా నగరం వేదికగా అమెరికాతో ఇరాన్ చర్చలు జరిపింది. సరిగ్గా అదే రోజు(మంగళవారం) ఉదయం ఇరాన్ ప్రభుత్వ మీడియాలో ఓ సంచలన కథనం ప్రసారమైంది. దేశ భద్రత కోసం హార్ముజ్ జలసంధిని ఇరాన్ తాత్కాలికంగా మూసివేసింది అనేది ఆ కథనం సారాంశం.

**హార్ముజ్ ఎక్కడుంది ?**

మధ్యధరా సముద్రంలోని పర్షియన్ గల్ఫ్, హిందూ మహా సముద్రంలోని గల్ఫ్ ఆఫ్ ఒమన్ మధ్య 33 కిలోమీటర్ల వెడల్పుతో హార్ముజ్ జలసంధి ఉంది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుంచి బహిరంగ సముద్ర జలాల్లోకి నౌకలు ఎంటర్ కావాలంటే మార్గం మధ్యనున్న అత్యంత ఇరుకైన హార్ముజ్ జలసంధిని దాటాల్సిందే. ఈ జలసంధిపై ఇరాన్‌కు పూర్తి పట్టు ఉంది. సైనికపరంగా ఇరాన్‌కు ఇది వ్యూహాత్మక ప్రాంతం. హార్ముజ్ జలసంధికి ఓ వైపున ఇరాన్, మరోవైపున ఒమన్, యూఏఈ దేశాలు ఉన్నాయి.

**భారత్‌కు హార్ముజ్ ఎందుకు ముఖ్యం?**

రోజూ ప్రపంచవ్యాప్తంగా జరిగే ముడిచమురు సప్లైలో 20 శాతం హార్ముజ్ జలసంధి మీదుగానే వెళ్తుంటుంది. రోజూ భారత్‌కు వచ్చే 5.5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురులో దాదాపు 2 మిలియన్ బ్యారెళ్లు హార్ముజ్ మీదుగానే వస్తుంది. భారత్‌కు చెందిన 40 శాతం ముడి చమురు దిగుమతులు, 54 శాతం లిక్విఫైడ్ సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) దిగుమతులు హార్ముజ్ మీదుగానే వస్తుంటాయి. హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేస్తే భారత్‌పై తక్షణ ప్రభావమేదీ పడదని వాణిజ్యరంగ పరిశీలకులు అంటున్నారు.

**ప్రపంచ వాణిజ్యానికి పట్టుకొమ్మ హార్ముజ్**

ఇరాన్ పరిధిలో ఉన్న హార్ముజ్ జలసంధి అనేది ప్రపంచ వాణిజ్యానికి పట్టుకొమ్మ లాంటిది. ఈ మార్గం మీదుగా నిత్యం పెద్దసంఖ్యలో ముడి చమురు, సహజ వాయువు ట్యాంకర్లు రాకపోకలు సాగిస్తుంటాయి. సౌదీ అరేబియా, కువైట్, ఇరాక్, ఖతర్, బహ్రెయిన్, యూఏఈ దేశాలు ఈ రూట్ మీదుగా ముడి చమురు, సహజ వాయువును సప్లై చేస్తుంటాయి. ఈ అరబ్ దేశాల నుంచి ఎక్కువగా ఆసియా దేశాలకే ఎగుమతులు జరుగుతుంటాయి. ఇక ఇరాన్ ముడి చమురుకు అతిపెద్ద కస్టమర్ చైనా. చైనాకు సైతం వాణిజ్యపరంగా ఈ జలసంధి మార్గం కీలకమైంది. సిరామిక్ ఉత్పత్తులు, ఏనుగు దంతాలు, సిల్క్, వస్త్ర ఉత్పత్తుల సప్లై కూడా ఈ రూట్‌లోనే జరుగుతుంటుంది.

**సౌదీ, యూఏఈ ముందు జాగ్రత్త చర్యలు**

ఎప్పుడైనా హార్ముజ్ జలసంధి మార్గంలో రాకపోకలు ఆగితే ఇబ్బంది అనే ఉద్దేశంతో సౌదీ అరేబియా పెట్రో పైప్‌లైన్‌ను నిర్మించుకుంది. సౌదీలోని సముద్ర తీర నగరం యంబు నుంచి సముద్రజల మార్గంలో నేరుగా ఈజిప్టు, సూడాన్, ఎరిత్రియా దేశాలను ఇది కనెక్ట్ చేస్తుంది. యూఏఈ సైతం తమ దేశంలోని ఫుజైరా ఓడరేవు నుంచి నేరుగా గల్ఫ్ ఆఫ్ ఒమన్‌ను కనెక్ట్ చేసే పెట్రో పైప్‌లైన్‌ను నిర్మించుకుంది. దీనివల్ల హార్ముజ్ జలసంధిని టచ్ చేయకుండానే, తమ 70 శాతం ముడి చమురును ఆసియా దేశాలకు యూఏఈ సప్లై చేయగలుగుతోంది.

# దేశభద్రతకు రాహుల్ గాంధీ అత్యంత ప్రమాదకరం..

- ఆయనకు జార్జ్ సోరోస్, దేశ వ్యతిరేకులతో సంబంధం
- సంచలన ఆరోపణలు చేసిన కేంద్రమంత్రి కిరెన్ రిజిజు



న్యూఢిల్లీ : రాహుల్ గాంధీ భారతదేశ భద్రతకు అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిగా మారారని, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు కలిగి ఉన్నారని, మావోయిస్టులు, తీవ్రవాదుల్ని కలుస్తున్నారని కేంద్ర మంత్రి కిరెణ్ రిజిజు ఆరోపించారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ చరిత్రలో ఇలాంటి ప్రతిపక్ష నాయకుడిని ఇప్పటి వరకు చూడలేదని చెప్పారు. తాజాగా జరిగిన పార్లమెంటరీ వ్యవహారాలపై రిజిజు మాట్లాడుతూ.. "పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎల్లప్పుడూ శబ్దం మరియు గందరగోళం ఉంటుంది. ప్రతి పార్టీకి దాని స్వంత ఎజెండా ఉంటుంది, దానిపై సభలో ఒత్తిడి చేయడానికి ప్రయత్నిస్తుంది. అది స్వయంగా వైఫల్యం కాదు. కానీ గందరగోళంతో పాటు, ఎలాంటి చర్యలకు పాల్పడ్డారో మనం చూడాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, మేము స్పీకర్‌పై కాగితాలు విసిరలేదు, పాలక పక్షానికి వ్యతిరేకంగా బ్యానర్‌లను తీసుకెళ్లలేదు. ఇవన్నీ నేను కలత చెందడానికి ఇదే కారణం." అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచిపోయి, పిల్లతనం, బాధ్యతారహితంగా వ్యవహరించారని కేంద్రమంత్రి అన్నారు. ప్రతిపక్ష నేత మొత్తం ప్రతిపక్షానికి ప్రాతినిధ్యం వహిస్తారని, సభ వెలుపలికి వెళ్లడం, ప్రజలను దేశద్రోహులుగా పిలవడం, నిరసనల పేరుతో డ్రామాలు చేయడం, ప్రచురించని పుస్తకాన్ని ప్రస్తావించడం ఇవన్నీ చిన్న పిల్లల చేష్టలు అని ఆయన అన్నారు. పార్లమెంట్ బయట కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టును రాహుల్ గాంధీ "ద్రోహి"గా పిలవడాన్ని కిరెన్ రిజిజు తప్పుపట్టారు. రాహుల్ గాంధీకి దేశవ్యతిరేక శక్తులు, జార్జ్ సోరోస్ వంటి వ్యక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ఆయన భారతదేశ భద్రతకు ప్రమాదకరంగా మారారని, విదేశాల్లో దేశవ్యతిరేకుల్ని కలుస్తున్నారని రిజిజు అన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ లో పరిణితి చెందిన నాయకులు ఉండేవారని, నెమ్మదిగా కాంగ్రెస్ రాహుల్ గాంధీలా మారిందని, అతడి చుట్టూ తిరుగుతోందని విమర్శించారు. మూడు సార్లు ఓడిపోయిన తర్వాత కూడా అదే వ్యక్తిని నాయకుడిగా కొనసాగిస్తున్నారని, బీజేపీలో ఇలా ఉండదు అని చెప్పారు.

# భారత్ గిన్నిస్ వరల్డ్ రికార్డు

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో సంచలనాలు
- 24 గంటల్లో 2.5లక్షల 'ఏఐ ప్రతిజ్ఞలు'!
- బాధ్యతాయుత కృత్రిమ మేధపై లక్షలాది మంది ఆసక్తి



న్యూఢిల్లీ : దిల్లీలో ప్రతిష్ఠాత్మక ఏఐ సదస్సు జరుగుతున్న వేళ భారత్ గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించింది. ఈ సదస్సు సందర్భంగా 24 గంటల్లోనే (ఫిబ్రవరి 16 - 17) అత్యధికంగా 2,50,946 మంది ఏఐ రెస్పాన్సిబిలిటీ ప్రతిజ్ఞలు చేయడంతో భారత్ పేరు గిన్నిస్ వరల్డ్ రికార్డు పుటల్లోకి ఎక్కింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని బాధ్యతాయుతంగా వినియోగిస్తామంటూ అతిస్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రతిజ్ఞలు చేయడం విశేషం. దిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు జరుగుతున్న భారత్ మండపం వేదికగా ఈ వివరాలను కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు సాక్షిగా 2.50 లక్షల మందికిపైగా ప్రజలు ఏఐ రెస్పాన్సిబిలిటీ ప్రతిజ్ఞలు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ రికార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ న్యాయనిర్ణేత ప్రవీణ్ పటేల్ అధికారికంగా ధ్రువీకరించారు.

# కల్తీ నెయ్యిపై అసెంబ్లీలో చర్చకు సవాల్

**మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారం పై ప్రజాహితం కోసం ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీలో స్పష్టం చేశారు. కానీ, వైసీపీ సభ్యులకు ఆధారాలతో రావాలని సవాల్ విసిరారు. అదే సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇప్పటికే అసెంబ్లీ లో దీనిపై చర్చకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు, సిట్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం కల్తీ నెయ్యి వాస్తవానికి నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమే. ప్రజల హితం కోసం అన్ని అంశాలపై స్పష్టమైన, ఆధారపూర్వక చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రులిద్దరూ సవాల్ విసిరారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభా సమయాన్ని వృథా చేశారని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని...ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. వైఎస్ జగన్ తన సొంత పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ తన పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్నిదుర్వినియోగం చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల మాదిరిగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఈ అంశంపై ఒకరోజు కాకుండా, 100 రోజులు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హెరిటేజ్ కంపెనీకి లడ్డూలతో ఏ కనెక్ట్ ఉంది? ఒక ఆధారాన్ని తీసుకు రండి" అని చెబుతూ, వైఎస్సార్సీపీ సీటింగ్‌ను విఘటించడం, శాసన మండలి కార్యకలాపాలను నిలిపివేయడం వారి దృష్టిలోనే ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలోని హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరిగాయని, వైఎస్సార్సీపీ నేత తిరుమల పర్యటనలో మినహాయించి ప్రమాణాల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వకపోవడం వారి హిందూ సంప్రదాయాలపై గౌరవం లేకపోవడాన్ని చూపిస్తుందని పేర్కొన్నారు.




# ధరణి దోపిడీపై ఉక్కుపాదం

● తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం
● అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు ● కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు
● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్:– తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ ఢ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ ఢ రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధుడు, అంబేద్కర్ మార్గంలోనే

# మా పాలన

● వారి ఆలోచనలే సమస్యలకు పరిష్కారం ● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
● పాదయాత్ర చేస్తున్న థాయిలాండ్, భారతీయ బౌద్ధ సన్యాసులతో భేటీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గౌతమ బుద్ధుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ దార్శనిక మార్గంలో మా ప్రజాప్రభుత్వం పరిపాలన కొనసాగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా పేర్కొన్నారు. బుద్ధుడు, అంబేద్కర్ లు ఆలోచనల విధానమే సకల సమస్యలకు పరిష్కార మార్గమని అయన చెప్పారు. నెక్లెస్ రోడ్ సర్కిల్ వద్దనున్న అబేద్కర్ స్మృతివనం వద్ద విశ్వశాంతిని కాంక్షిస్తూ పాదయాత్ర చేస్తున్న థాయిలాండ్, భారతీయ బౌద్ధ సన్యాసులతో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా కార్మిక శాఖమంత్రి వివేక్ వెంకట స్వామి, బుద్ధవనం ప్రాజెక్ట్ ఓఎస్డీ మల్లేపల్లి లక్ష్మయ్య, కాకి మాధవరావ్ ఐఏఎస్ (మాజీ ప్రధాన కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బుద్ధవనం గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. అందులో భాగంగా నిధులు కేటాయించడమే కాకుండా ఓఎస్డీ మల్లేపల్లి లక్ష్మయ్యను నియమించి అన్ని కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. నాగార్జున సాగర్ వద్దనున్న బుద్ధవనం చాలా అద్భుతంగా ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం బుద్ధవనం ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

అక్కడకు వెళితే మానసిక ప్రశాంతత ఏర్పడుంది. బౌద్ధులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. బుద్ధవనం ఒక అద్భుతమైన పర్యాటక మరియు ఆధ్యాత్మిక కేంద్రమని ఆయన చెప్పారు. ఇక్కడ వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంటుంది.

బౌద్ధ భిక్షువులకు, పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలను మేము ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. నెక్లెస్ రోడ్ లోని బాబా సాహెబ్ అంబేద్కర్ సెంటర్ లో మనమంతా సమావేశం కావడం మంచి విషయమని అన్నారు.

ఈ కేంద్రంలో బాబా సాహెబ్ అబేద్కర్ జీవిత చరిత్రను, వారి సందేశాలను, వారి చూపించిన మార్గాన్ని రేపటి తరాలకు తరానికి తెలియజేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

అంబేద్కర్ గారు మన దేశానికి అందించిన రాజ్యాంగం, సామాజిక న్యాయం పట్ల వారికి ఉన్న నిబద్ధతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. థాయిలాండ్ నుంచి 70 మంది, మరో 30 మంది భారతీయ బౌద్ధ బిక్షువులు ఫిబ్రవరి 2న కర్నాటకలోని కలబురిగి నుంచి పాదయాత్రను మొదలు పెట్టారు. మార్చి 1 నాటికి నాగార్జున సాగర్ లోని బుద్ధవనం వరకూ వారి పాదయాత్ర కొనసాగునుంది.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు

### ఐ అండ్ పి ఆర్ స్పెషల్ కమిషనర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు.

వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆన్లైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

● యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టండి ● దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
● సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పరిశీలన నిరంతరం జరగాలి ● లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుంది ● సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి ● ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బడ్జెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

తమ ప్రభుత్వం బీసీ లకు బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ ఢ కాస్మోటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అద్దెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అద్దెలు చెల్లిస్తుంది. ఈసారి బడ్జెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మీ ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మీ నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మీ కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మీ కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పోను ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆన్లైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు మిస్ చార్జీలు, అద్దెలు క్లియర్ చేయడం అభినందనీయమని అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, హాస్టల్లో మోడల్ కిచెన్లు ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని ఈ ప్రక్రియను దశలవారీగా ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. హ్యామ్, ఆర్‌ఆర్‌ఆర్ , హైదరాబాద్–విజయవాడ, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు, రావిర్యాల నుంచి శ్రీశైలం వరకు రహదారుల నిర్మాణం పనులు వివిధ దశలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి హడ్కో నుంచి రుణం తీసుకునేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రీ బడ్జెట్ సమావేశంలో సంతకం చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో, ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంలో సంవత్సరం పొడుగునా కల్చరల్ యాక్టివిటీ కొనసాగేలా సినిమాటోగ్రఫీ శాఖలో ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, రవాణా,రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సంక్షేమ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్రనేతలకు హరీశ్ రావు బహిరంగ లేఖ

● క్యాబినెట్‌ను ఢిల్లీకి పిలిపించుకుని 'సమీక్ష'లా? ● ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది
● స్వయం పాలన కోసం ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నాం ● ఇవాళ మీరు ఢిల్లీ దర్బార్‌లో మోకరిల్లడం ఈ నేల ఆత్మగౌరవాన్ని భంగపరుస్తున్నది ● బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిది : జాతీయ కాంగ్రెస్ పార్టీ నేతలకు మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు బుధవారం నాడు బహిరంగ లేఖ రాశారు. లేఖ రాసినవారిలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేతో సహా ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దారామయ్య ఉన్నారు. ఈ సందర్భంగా ఆ లేఖలో హరీష్ పలు అంశాలను ప్రస్తావించారు. లేఖలోని ముఖ్యాంశాలు ఇవీ.. తెలంగాణ క్యాబినెట్‌ను ఢిల్లీకి పిలిపించుకుని మీరు చేయబోయే 'సమీక్ష'ను చూస్తుంటే.. ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. స్వయం పాలన కోసం, స్వీయ రాజకీయ అస్తిత్వం కోసం ప్రాణత్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం.. ఇవాళ మీ ఢిల్లీ దర్బార్‌లో మోకరిల్లడం ఈ నేల ఆత్మగౌరవాన్ని భంగపరుస్తున్నది. క్యాబినెట్‌ను ఢిల్లీకి పిలిపించుకుని మీరు చేయబోయే 'సమీక్ష'ను చూస్తుంటే.. ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. తెలంగాణ ప్రజలు ఓట్లేసి ఎన్నుకున్నది ఒక స్వతంత్ర ప్రభుత్వాన్నా? లేక మీ ఢిల్లీకి గులాంగిరి చేసే సామంత ప్రభుత్వాన్నా? అని ప్రజలు వాపోతున్నారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై సమీక్ష నిర్వహిస్తున్న మీకు, ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చి ఇచ్చిన మీ హామీలను గుర్తు చేస్తున్నాను. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, ఇప్పటికే రెండేన్నరేండ్లు గడిచింది. మిగిలిన కొద్ది కాలంలో అయినా మీరు ఇచ్చిన హామీలకు కట్టుబడి త్వరగా నెరవేర్చాలని, ఆ దిశగా మీ ముఖ్యమంత్రికి హితబోధ చేయాలని కోరుతున్నాను. మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని మీరు హామి ఇచ్చారు. తీరా చూస్తే బిల్లు 'నిల్లయింది', ప్రజల విశ్వాసం 'కిల్లయింది'. ఈ ప్రజా విద్రోహానికి క్షమాపణలు చెబుతూ మీ సమీక్ష ప్రారంభించండి. సోనియా గాంధీ గారూ.. ఆరు గ్యారెంటీల అమలుకు మీరు స్వయంగా హామీ పడుతూ బాండ్ పేపర్లపై సంతకాలు పెట్టి ప్రజల ఓట్లు పొందారు. మీ ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఆ బాండులకు విలువ లేకుండా పోయింది. అవి నాలుక గీసుకోవడానికి కూడా పనికి రాకుండా పోయాయి. రాహుల్ గాంధీ గారూ.. వరంగల్ రైతు డిక్లరేషన్ లో మీరు ఇచ్చిన హామీలను మీరే విస్మరించారు. వాటిని మీకు మళ్లీ గుర్తు చేస్తున్నాను. రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా లబ్ది చేకూర్చుతామని, ఉపాధి హామి కూలీలకు ఏడాదికి 12వేలు ఇస్తామని, అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లిస్తామని, పంట బీమా కల్పిస్తామని నమ్మబలికారు. ఇప్పుడు ఈ హామీలన్నీ నీటి మూటలు అయ్యాయి. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టారు, రెండు పంటలకు రైతు భరోసా ఎగ్గొట్టారు, పంట బోనస్ ఒక పంటకే పరిమితం చేసారు, పంట బీమా అటకెక్కించారు. నమ్మిన రైతులను నట్టేట ముంచిన మీ ప్రభుత్వ నయవంచనపై సమీక్ష చేస్తారా? ప్రియాంక గాంధీ గారూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగ నియామకాలు చేస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి క్రమం తప్పకుండా ఖాళీలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు 4000 భృతి ఇస్తామని, 18 ఏళ్లు పై బడిన ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామని సరూర్ నగర్ స్టేడియంలో ఆర్భాటంగా ప్రకటించారు.

అంతే సౌకర్యంగా విస్మరించారు. ఇందులో ఏ ఒక్క హామి అమలు కాక పోగా, నిరుద్యోగుల మీద దమనకాండ జరుపుతున్నది ఘనత వహించిన మీ రేవంతు ప్రభుత్వం. యువత, నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేసి, వాళ్ల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్న మీ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరికి మీరు బాద్యులు కాదా? దీనిపై సమీక్ష చేస్తారా? ప్రజలకు సమాధానం చెబుతారా? మల్లికార్జున ఖర్గే గారూ.. ఎస్సీల రిజర్వేషన్లు 18శాతానికి పెంచుతామని, అన్ని ప్రభుత్వ ప్రొక్యూర్మెంట్లలో, కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో అనేక హామీలు గుప్పించారు. అమలు చేయక తప్పించారు. దళిత బిడ్డలను దగా చేసి ఓట్లు దండుకున్న మీ నమ్మక ద్రోహంపై ఏమని సమీక్ష చేసుకుంటారు? ఇంకా చెప్పాలంటే 420 హామీలను ప్రస్తావించాలి, వాటన్నింటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. రాష్ట్రంలో ప్రజలు నానా రకాల పాట్లు పడుతున్నారు. సజావుగా ఎరువులు కూడా సప్లై చేయలేని మీ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రైతులు అనేక తిప్పలు పడ్డారు. ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ, పాలన గాలికి వదిలేస్తూ ఢిల్లీకి చక్కర్లు కొడుతున్న ముఖ్యమంత్రి వైఖరితో తెలంగాణ బతుకు తెల్లారిపోతున్నది. ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ పరమ బూతు, రోత ప్రసంగాలతో చెలరేగి పోతున్న ముఖ్యమంత్రిని చూసి సభ్య సమాజం తలదించుకుంటున్నది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా బిఆర్ఎస్ సర్కారు అందించిన సంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చి, ప్రజా ప్రయోజనాలను కాలరాస్తున్న మీ ముఖ్యమంత్రి తీరు రాష్ట్రానికి గ్రహపాటుగా మారింది. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, దళిత బంధు, బీసీ బంధు, కంటి వెలుగు, చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ, మన ఊరు మన బడి, సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం, రంజాన్ తోఫా, క్రిస్మస్ తోఫా, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి అనేక సంక్షేమ పథకాలను వచ్చిరాగానే నిలిపేసాడు. ప్రజా సంక్షేమ దీపాన్ని మలిపేసాడు. ఫీజు రియింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయక 20లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది మీ కాంగ్రెస్ పాలన కేసీఆర్ గారి పాలనలో చదువులమ్మ గుడులుగా పేరుపొందిన గురుకులాల్లో నేడు చావు డప్పు మోగిస్తున్నది మీ కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని హరీష్ రావు విమర్శించారు.

# బీఆర్ఎస్, బీజేపీ పొత్తుకు మున్సిపల్ ఎన్నికలు తొలిమెట్టు

● మహిళలు, వృద్ధులు సహా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి ● మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు సహా హామీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్, బీజేపీ పొత్తుకు మున్సిపల్ ఎన్నికలు తొలిమెట్టు అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ మద్దతుతోనే బీజేపీ రాష్ట్రంలో ఒకటో, రెండో మున్సిపల్ చైర్మన్ పదవులు దక్కించుకుందన్నారు. ఈ రెండు పార్టీల పొత్తుపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలు నిజమని మున్సిపల్ ఎన్నికల్లో తేలిందన్నారు.

మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వాలని, వృద్ధాప్య, దివ్యాంగ సహా ఇతర పింఛన్లను పెంచాలని, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని, యువతులకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి మహిళా విభాగం నాయకులు, మహిళలతో కలిసి మంగళవారం బేగంపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ను ముట్టడించారు. ప్రజాభవన్ ఎదుట ఎండలో బైఠాయించి కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ జోక్యం చేసుకొని మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సహ ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయించాలని నినాదాలు చేశారు. జాగృతి నాయకుల ప్రజాభవన్ ముట్టడితో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి ప్రజావాణి అధికారులతో చర్చించి కల్వకుంట్ల కవిత సహా ఆందోళనకారులను ప్రజాభవన్ లోపలికి అనుమతించారు. కవిత సహా మహిళా నాయకులు ప్రజావాణి స్పెషల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ, కరీంనగర్, నారాయణపేట్ లో బీఆర్ఎస్ హాజరుకాకపోవడంతోనే బీజేపీకి మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులు దక్కాయన్నారు.

బీఆర్ఎస్, బీజేపీల అంతర్గత సహకారం ఈ ఎన్నికలతో బహిర్గతం అయ్యిందన్నారు. నారాయణపేటలో జాగృతి నాయకురాలికి దక్కాల్సిన వైస్ చైర్ పర్సన్ పదవిని రెండు పార్టీలు కలిసి రాకుండా చేశాయన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరులో బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తామని గతంలో లీకులు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీల అమలుకు ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, ఉద్యమకారులు సహా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో సెక్రటేరియట్, అసెంబ్లీ ముట్టడిస్తామని.. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం అయ్యింది కాబట్టే నిలదీసేందుకు ఈరోజు ప్రజాభవన్ కు వచ్చామన్నారు. రోజూ ప్రజావాణిలో ప్రజలను కలుస్తానని చెప్పి సీఎం ఒక్క రోజు మాత్రమే ఇక్కడికి వచ్చారని గుర్తు చేశారు.



# బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలి

● రాష్ట్ర బడ్జెట్‌లోనూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి
● బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలి ● 60% ఉన్నవారికి ఒక్క శాతం నిధులు ఇస్తే బీసీలు అభివృద్ధి చెందేది ఎలా? ● పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ భేటీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; వచ్చే ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించడంతోపాటు చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకురావాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు. బుధవారం పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలోని బీసీ జేఏసీ నేతలు భేటీ అయ్యారు ఈ సందర్భంగా బీసీ బడ్జెట్ పై మహేష్ కుమార్ గౌడు కు వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో తాము అధికారంలోకి రాగానే ప్రతి ఆర్థిక సంవత్సరానికి బీసీల బడ్జెట్ను 20 వేల కోట్లు పెంచుతామని, మహాత్మ జ్యోతిబా పూలే పేరుతో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీ కులవృత్తుల ఉపాధి కోసం బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించిందని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కామారెడ్డి హామీని అమలు చేయడం లేదని ఆయన మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా 2024–25, బడ్జెట్లో బీసీల సంక్షేమానికి 9, 200 కోట్లు,2025–26 బడ్జెట్ లో 11 4౦5 కోట్లు కేటాయించారని ఇందులో కేవలం ప్రతి ఆర్థిక సంవత్సరం మూడు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, 60 శాతం జనాభా ఉన్న బీసీలకు మూడు శాతం ఎదురు కేటాయించి కేటాయించిన నిధులలో కూడా ఒక్క శాతం బీసీల అభివృద్ధికి ఖర్చు చేస్తే బీసీలు ఎలా అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు.

ఈ 2025–26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లోనైనా కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించి, బీసీ సబ్ ప్లాన్ తీసుకురావాలని ఇందుకోసం పిసిసి అధ్యక్షులుగా ప్రభుత్వం తో బీసీల తరపున చర్చించి న్యాయం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, ఎం భాగయ్య, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి, దీటి మల్లయ్య, కాటేపల్లి వీరస్వామి, తారకేశ్వరి, ఉదయనేత, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# కలర్స్

LIFE IS A RAINBOW



## విశాఖ సాగర తీరంలో

# అద్భుతం

**యుద్ధనౌకల పరేడ్‌ను తిలకించిన రాష్ట్రపతి ముర్ము**

**ఐఎఫ్‌ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎంలు,**

**ఆరు వరుసల్లో 71 యుద్ధనౌకల పరేడ్ - అద్భుతాల సమాహారంగా నౌకాదళ విన్యాసాలు**

**గ్లోబల్ నావల్ మ్యాప్‌పై విశాఖకు ప్రత్యేక స్థానం - ప్రత్యేక ఆకర్షణగా ఫార్మేషన్ సైలింగ్**

**ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ--2026కు జనం తాకిడి**

**విశాఖ సాగర తీరంలోని అంతర్జాతీయ నౌకాదళ సమీక్షజరిగింది . ప్రధానంగా ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశేష అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రం నుంచి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి, చీఫ్ ఆఫ్ డిఫెన్సె స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, తూర్పు నౌకా దళ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాలు పాల్గొన్నారు. నేవీ సిబ్బంది గౌరవ వందనాన్ని రాష్ట్రపతి ముర్ము స్వీకరించారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలలోకి వెళితే....**







విశాఖపట్నం తీరంలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ--2026 కేవలం యుద్ధనౌకల పరేడ్‌కే పరిమితం కాకుండా, విస్తృత స్థాయిలో నౌకాదళాల సమాహారంగా నిలిచింది. ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అనేక దేశాల నౌకాదళాధిపతులు, రక్షణ ప్రతినిధులు హాజరయ్యారు. సముద్ర భద్రత, సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఉగ్రవాద నిరోధక చర్యలు వంటి అంశాలపై ద్వైపాక్షిక, బహుపాక్షిక చర్చలు కూడా నిర్వహించారు.

అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కేవలం సైనిక ప్రదర్శన మాత్రమే కాకుండా, సముద్రాల ద్వారా దేశాలు ఎలా ఐక్యమవుతాయో చూపించే మహత్తర వేదిక అవుతాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల నౌకలు ఒకే సముద్ర జలాల్లో వరుసగా నిలబడటం పరస్పర విశ్వాసానికి ప్రతీక అని చెప్పారు. విశాఖ తీరంలో జరిగిన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ--2026లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సముద్ర సమీక్ష నిర్వహించి, అనంతరం విస్తృత ప్రసంగం చేశారు. భారత నౌకాదళం సామర్థ్యం, అంతర్జాతీయ ఐక్యత, సముద్ర భద్రత, నీలి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక అంశాలపై ఆమె తన సందేశాన్ని వెల్లడించారు భారతదేశం శతాబ్దాలుగా సముద్రాల ద్వారా వాణిజ్యం, సాంస్కృతిక మార్పిడి, జ్ఞాన విస్తరణలో ముందంజలో నిలిచిందని ఆమె గుర్తుచేశారు. ప్రాచీన సముద్ర మార్గాలు భారతీయ నాగరికతను ప్రపంచంతో అనుసంధానించాయని తెలిపారు. నేటి కాలంలో కూడా సముద్రాలు ఆర్థికాభివృద్ధికి మూలాధారమని స్పష్టం చేశారు. భారత నౌకాదళం దేశ రక్షణలో అప్రమత్తంగా ఉండడమే కాకుండా, ప్రకృతి విపత్తుల సమయంలో మానవతా సహాయ కార్యక్రమాల్లో విశేష సేవలందిస్తోందని ప్రశంసించారు. సముద్ర దోపిడీ, అక్రమ రవాణా, ఉగ్రవాద కార్యకలాపాలు, వాతావరణ మార్పులు వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే దేశాలు సమిష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత, భద్రమైన, నియమావళి ఆధారిత సముద్ర వ్యవస్థకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. సముద్ర వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం, పర్యావరణాన్ని కాపాడటం, సముద్ర జీవవైవిధ్యాన్ని రక్షించడం ప్రతి దేశ బాధ్యత అని పేర్కొన్నారు.

"సముద్రాలు మనలను విడదీయవు -- అవి మనలను కలుపుతాయి" అని ఎర్కొంటూ, అదే భావన ప్రపంచ శాంతి, సుస్థిరాభివృద్ధికి మార్గదర్శకమని ఆమె స్పష్టం చేశారు. నౌకాదళ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, వారి క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం, దేశభక్తి భారత గర్వకారణమని కొనియాడారు. యువత నౌకాదళంలో చేరి దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమీక్షించిన ప్రధాన పరేడ్‌తో పాటు, సముద్ర మధ్యలో "ఫార్మేషన్ సైలింగ్" ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యుద్ధనౌకలు సమన్వయంతో ఒకే సరళిలో కదులుతూ తమ వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. అత్యాధునిక క్షిపణి వ్యవస్థలు, సర్వేలెన్స్ రాడార్లు, సముద్ర గస్తీ సామర్థ్యాలు ఈ సందర్భంగా చూపించారు. భారత నౌకాదళ గర్వకారణమైన విమాన వాహక నౌక ఐఎన్ ఎస్ విక్రాంత్ సముద్రంపై తన విస్తృత పరిమాణం, ఆపరేషన్ సామర్థ్యంతో సందర్శకులను ఆకట్టుకుంది. అలాగే ఐఎన్ ఎస్ సమేధ్ పై నుంచి నిర్వహించిన సమీక్ష కార్యక్రమం సాంకేతికంగా, భద్రతా పరంగా అత్యంత కట్టుదిట్టంగా జరిగింది.

అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రయాణించారు. విశేషం ఏంటంటే ఈ కార్యక్రమంలో రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ తదితర దేశాల నుంచి వచ్చినటువంటి మొత్తం 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన మరో 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు ఒక 7 అంతర్జాతీయ యుద్ధనౌకలు సమీక్షలో పాల్గొనడం గమనార్హం. అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్షలో భాగంగా ఆర్కేబీచ్ ప్రధాన కేంద్రంగా సిటీ పరేడ్, నౌకాదళం విన్యాసాలు, ఫైర్, డ్రోన్ షోలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### అలరించిన ప్రదర్శనలు

ఐఎఫ్ ఆర్ సందర్భంలో విశాఖలో అంతర్జాతీయ నౌకాదళ సదస్సు, సాంస్కృతిక కార్యక్రమాలు, నౌకాదళ బ్యాండ్ ప్రదర్శనలు, ప్రజలకు ఓపెన్ షిప్ సందర్శన వంటి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులు, యువతకు నేవీపై అవగాహన కల్పించే ప్రదర్శనలు, ఆయుధ వ్యవస్థల ఎగ్జిబిషన్లు నిర్వహించడం విశేషం. విశాఖ తీర ప్రాంతంలో భద్రతను అత్యున్నత స్థాయిలో అమలు చేశారు. సముద్రంలో కోస్ట్ గార్డ్ గస్తీ, గగనతలంలో పర్యవేక్షణ విమానాలు, తీర ప్రాంతంలో బహుళ స్థాయి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, వీక్షకుల కోసం ప్రత్యేక గ్యాలరీలు, మీడియా కేంద్రం వంటి సదుపాయాలు కల్పించారు. మెుత్తంగా ఐఎఫ్ఆర్--2026 భారతదేశం సముద్ర శక్తి, స్వదేశీ నౌకా నిర్మాణ సామర్థ్యం, అంతర్జాతీయ మైత్రిని ప్రతిబింబించిన ఘన వేడుకగా నిలిచింది. విశాఖపట్నం మళ్లీ ఒకసారి గ్లోబల్ నావల్ మ్యాప్‌పై ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.



## స్థానికులు పోటెత్తారు




విశాఖ నగరం నుంచి బీచ్‌రోడ్డుకు వచ్చే వారు కేజీహెచ్ డౌన్, పందిమెట్ట డౌన్, పాండురంగాపురం డౌన్‌తో పాటు వుడా పార్కు వైపు నుంచి విన్యాసాలు జరిగే ప్రాంగణానికి చేరుకోవచ్చు. ఏపీఐఐసీ స్థలం, కోస్టల్‌బ్యాటరీ, ఏయూ మైదానాల్లో వాహనాల పార్కింగ్‌కు అధికారులు అవకాశాన్ని కల్పించారు. బీచ్ వరకు రాలేకపోయిన వారికి సిటీ సెంట్రల్‌పార్క్, వుడా పార్క్, సిరిపురం కూడలి గురజాడ ప్రాంగణంలో భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. ఆర్కేబీచ్ నుంచి సబ్‌మెరైన్ మ్యూజియం వరకు 15 బ్లాకులను ఏర్పాటు చేశారు. పలు బ్లాకులకు అతిథులు, నౌకాదళం ఉద్యోగులు, ఇతర ముఖ్యులకు కేటాయించారు. బ్లాకుల్లోకి వెళ్లాలంటే ప్రతి ఒక్కరికీ పాస్ తప్పనిసరి . యుద్ధనౌకల పరేడ్‌ను తిలకించేందుకు విశాఖ సాగర తీరానికి స్థానికులు పోటెత్తారు.







### యుద్ధనౌకల పరేడ్‌ను తిలకించిన ముర్ము:

అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్ష ప్రపంచ దేశాల మధ్య ఐక్యతకు, పరస్పర సహకారానికి అద్దం పట్టిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. విశాఖలో నిర్వహించిన అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష -2026లో పాల్గొన్న రాష్ట్రపతి భారత నౌకాదళం ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ సమర్థంగా పని చేస్తుందని రాష్ట్రపతి ముర్ము కితాబిచ్చారు. అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్షలో భాగంగా నిర్వహించిన 71 యుద్ధనౌకల పరేడ్‌ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిలకించారు. -

**గొట్టిపాటి నాగేశ్వరరావు - ఒంగోలు బ్యూరో ప్రతినిధి**
**70360 00444**






## సభ వాతావరణం - మహత్తర సముద్ర దృశ్యం

విశాఖ తీర ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. సముద్రంలో వరుసగా నిలిచిన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, తీర రక్షణ నౌకలు అద్భుత దృశ్యాన్ని సృష్టించాయి. నౌకాదళ బ్యాండ్ వాద్యగానాలు, గార్డ్ ఆఫ్ హానర్, ఆకాశంలో ఫ్లైపాస్ట్ నిర్వహించిన యుద్ధ విమానాలు కార్యక్రమానికి మరింత గంభీరతను తెచ్చాయి. విదేశీ నౌకాదళాల పాల్గొనడం అంతర్జాతీయ స్నేహానికి చిహ్నంగా నిలిచింది. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండగా, వేలాది మంది ప్రజలు ప్రత్యేక వీక్షణ కేంద్రాల నుండి ఈ మహోత్సవాన్ని వీక్షించారు. తూర్పు నౌకాదళ కమాండ్ ప్రధాన కేంద్రంగా ఉన్న విశాఖపట్నం భారత సముద్ర భద్రతలో కీలక స్థానాన్ని కలిగి ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ సమీక్ష ద్వారా విశాఖ ప్రపంచ నౌకాదళ పటంలో మరింత గుర్తింపు పొందింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ప్రసంగాన్ని దేశ ఐక్యత, సముద్ర భద్రత, అంతర్జాతీయ సహకారం అనే మూడు ప్రధాన అంశాలతో ముగించారు. భారత సముద్ర శక్తి ప్రపంచ శాంతి, సుస్థిరాభివృద్ధికి అంకితం అయి ఉందని ఆమె స్పష్టం చేశారు. విశాఖ తీరంలో అలల మోతల మధ్య ముగిసిన ఈ ఫ్లీట్ రివ్యూ దేశ ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.



దక్షిణ ఆఫ్రికా VS యుఎఇ

# దక్షిణ ఆఫ్రికా విజయం



టీ20 ప్రపంచకప్ 2026లో దక్షిణాఫ్రికా తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఇప్పటికే సూపర్ 8 దశకు అర్హత సాధించిన సఫారీ జట్టు, గ్రూప్ దశలో తమ చివరి మ్యాచ్లోనూ ఘన విజయం సాధించింది. బుధవారం నాడు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో యూఏఈపై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో గ్రూప్-డిలో ఆడిన నాలుగు మ్యాచ్లోనూ గెలిచి, అజేయంగా నిలిచింది. మొత్తం 8 పాయింట్లతో గ్రూప్ టాపర్గా సూపర్ 8లోకి అడుగుపెట్టింది.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా, కట్టుదిట్టమైన బౌలింగ్తో యూఏఈని 20 ఓవర్లలో 6 వికెట్లకు 122 పరుగులకే పరిమితం చేసింది. సఫారీ బౌలర్లలో కార్బిన్ బాష్ అద్భుతంగా రాణించాడు. కేవలం 4 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. అతనికి తోడుగా అన్రిచ్ నోర్కియా రెండు వికెట్లు, జార్జ్ లిండే ఒక వికెట్ తీశారు. యూఏఈ బ్యాటర్లలో అలీషాన్ షరాఫు (38 బంతుల్లో 45) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. కెప్టెన్ ముహమ్మద్ వసీమ్ (22) మినహా మిగతా బ్యాటర్లు విఫలమవడంతో యూఏఈ సాధారణ స్కోరుకే పరిమితమైంది.అనంతరం 123 పరుగుల సాధారణ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికాకు కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ మెరుపు ఆరంభాన్నిచ్చాడు. కేవలం 11 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్తో 28 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ర్యాన్ రికెల్టన్ (16 బంతుల్లో 30), డెవాల్డ్ బ్రెవిస్ (25 బంతుల్లో 36) కూడా ధాటిగా ఆడారు. దీంతో సఫారీ జట్టు 13.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. ఈ టోర్నీలో ఇప్పటికే రేసు నుంచి నిష్క్రమించిన యూఏఈ, ఓటమితో తమ ప్రస్థానాన్ని ముగించింది. మరోవైపు, అద్భుతమైన ఫామ్తో దక్షిణాఫ్రికా సూపర్ 8లో అడుగుపెట్టడం ప్రత్యర్థి జట్లకు గట్టి హెచ్చరిక పంపినట్లయింది.

పాకిస్తాన్ VS నమీబియా

# పాకిస్తాన్ విజయం



పాకిస్తాన్ క్రికెట్ మళ్ళీ అంచున ఉంది - ప్రకాశం వెలుగులు తరువాత సుపరిచితమైన నిరాశ. యాసిర్ అరాఫత్ కంటే ఆ లయను చాలా తక్కువ మంది మాత్రమే బాగా అర్థం చేసుకుంటారు. 2009 వరల్డ్ ట్వంటీ 20 విజేత మరియు ప్రస్తుతం గ్లోబల్ షోపీస్లో ఖాజు జట్టు బౌలింగ్ కోచ్గా ఉన్న ఈ పాకిస్తాన్ మాజీ ఆల్ రౌండర్, తన దేశం ఎక్కడ ఉందో చెప్పలేదు. "మీరు మంచి క్రికెట్ ఆడకపోతే, మీరు ఏ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారనేది ముఖ్యం కాదు - బలమైన ఆటగాళ్లు మరియు దృఢమైన యూనిట్ లేకుండా, ఫలితాలు మీ దారికి రావు" అని అరాఫత్ చెప్పారు.పాకిస్తాన్ తాము పోటీ పడగలమని చూపించింది. వారు ఆస్ట్రేలియాతో తమ స్థానాన్ని నిలబెట్టుకున్నారు మరియు ఇక్కడ వారి ప్రారంభ ఆటలో సానుకూలంగా ప్రారంభించారు. కానీ అరాఫత్ ప్రకారం, సమస్య సామర్థ్యం కాదు - ఇది కొనసాగింపు. నెదర్లాండ్స్ ఆటకు వారు తీసుకువచ్చిన తీవ్రత వారితో పూర్తిగా ప్రయాణించలేదు; బదులుగా, ఫహీమ్ అష్రఫ్ నుండి ప్రత్యేక ఇన్నింగ్స్ పగుళ్లను అధిగమించింది."లేకపోతే, విషయాలు చాలా కష్టంగా ఉండేవి" అని అరాఫత్ అంగీకరించాడు. పెద్ద ఆందోళన? లోతు. ఒకప్పుడు పోటీ ప్రయోజనంగా ఉన్న పాకిస్తాన్ బెంచ్ బలం ఇప్పుడు సన్నగా అనిపిస్తుంది. ఆటగాళ్ళు ఫామ్ కోసం వెతుకుతున్నారు, కాంబినేషన్లు అస్థిరంగా ఉన్నాయి మరియు విశ్వాసం పెళుసుగా అనిపిస్తుంది."గతంలో, పాకిస్తాన్ జట్టు బలంగా ఉండేది," అని అరాఫత్ నిర్మొహమాటంగా చెప్పాడు.అయినప్పటికీ ఇది ౹20 క్రికెట్-గందరగోళ ప్రాంతం. పాకిస్తాన్ వారి కథనాన్ని మార్చడానికి ఇంకా రెండు ప్రదర్శనల దూరంలో ఉందని అరాఫత్ నమ్ముతున్నాడు. "ఇద్దరు లేదా ముగ్గురు ఆటగాళ్ళు ఫామ్ను కనుగొంటే, మీరు త్వరగా బలమైన కలయికను నిర్మించవచ్చు మరియు విషయాలను మార్చవచ్చు." ఫార్మాట్ యొక్క క్రూరమైన అందం అదే. ఒక పేలుడు పవర్ప్లే. ఆటను ఊపే ఒక స్పెల్. నమ్మకాన్ని పునరుద్ధరించే ఒక భాగస్వామ్యం. పాకిస్తాన్కు, రోడ్మ్యాప్ స్పష్టంగా ఉంది: వ్యక్తిగత రెస్క్యూ చర్యలపై ఆధారపడటం మానేయండి, ఒక యూనిట్గా పునర్నిర్మించండి మరియు ఒకప్పుడు ప్రపంచ క్రికెట్లో వారిని అత్యంత అనూహ్య జట్టుగా మార్చిన ఆకలిని తిరిగి కనుగొనండి.ప్రతిభ ఎప్పుడూ పాకిస్తాన్కు సమస్య కాదు. అరాఫత్ మనకు గుర్తు చేసినట్లుగా, ౹20లలో, ఊపు రావడానికి నెలలు పట్టదు; కొన్నిసార్లు, దీనికి రెండు మంచి రోజులు మాత్రమే పడుతుంది.

# శివ మెత్తిన దూబే

## ఇండియా స్కోర్ 193

●టీ20 వరల్డ్ కప్‌లో శివమ్ దూబే విధ్వంసక బ్యాటింగ్ ●కేవలం 31 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 66 పరుగులు ●ఆరంభంలో తడబడ్డా.. భారత్ భారీ స్కోరు నమోదు ●సూర్యకుమార్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా కీలక పరుగులు ●నెదర్లాండ్స్ ముందు 194 పరుగుల టార్గెట్



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. భారత్ ఇప్పటికే సూపర్ 8లో ఉండగా, నెదర్లాండ్స్ సూపర్ 8కి చేరుకునే అవకాశం లేకుండా పోయింది. ప్లేయింగ్ ఎలెవన్‌లో భారత్ రెండు మార్పులు చేయగా, నెదర్లాండ్స్ ఒక మార్పు చేసింది. మ్యాచ్ లైవ్ అప్‌డేట్‌లు ఇక్కడ నుండి ప్రారంభమవుతాయి

భారతదేశం 74/3 (ఓవర్లు 6-10) : తిలక్ మరియు సూర్యకుమార్ ఘన భాగస్వామ్యాన్ని నిర్మిస్తున్నట్లు కనిపించిన సమయంలో, మాజీ ఆటగాడు 31 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. శివం దుబే మరియు సూర్యకుమార్ యాదవ్ ఇప్పుడు క్రీజులో ఉన్నారు, ఇన్నింగ్స్‌ను స్థిరీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. బౌండరీలు ఇప్పుడు ఎండిపోతున్నాయి మరియు పిచ్ కనిపించినంత ఫ్లాట్‌గా కనిపించడం లేదు.

భారతదేశం 51/2 (ఓవర్లు 0-6) : ఓపెనర్ అభిషేక్ శర్మ వరుసగా మూడోసారి డకౌట్‌గా అవుట్ కావడంతో భారత్‌కు అస్థిరమైన ప్రారంభం లభించింది. అతని లీన్ ప్యాచ్ తిలక్ వర్మను క్రీజులోకి తీసుకువచ్చింది. ఇషాన్ కిషన్ అద్భుతంగా ఆడటానికి సిద్ధమయ్యాడు, కానీ అతను దురదృష్టవంతుడు, ఏడు బంతుల్లో 18 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత తిలక్ మరియు సూర్యకుమార్ ఇప్పుడు ఇన్నింగ్స్‌ను స్థిరపరుస్తున్నారు.

కెప్టెన్ ప్రకటన : సూర్యకుమార్ యాదవ్: మేము ముందుగా బ్యాటింగ్ చేయబోతున్నాము. ఇది మంచి ఉపరితలంలా కనిపిస్తోంది. మేము బోర్డుపై పరుగులు వేసి, మొత్తాన్ని కాపాడుకోవడానికి బౌలర్లపై కొంత ఒత్తిడి తీసుకురావాలనుకుంటున్నాము. శిబిరంలో మానసిక స్థితి నిజంగా బాగుంది మరియు వారు నేను ఆడాలని కోరుకునే క్రికెట్ బ్రాండ్‌ను ఆడుతున్నారు.స్కాట్ ఎడ్వర్డ్స్: అవును మేము బ్యాటింగ్ చేసేవాళ్ళం. ఇది మంచి వికెట్ లాగా కనిపిస్తోంది. మాకు ఇది మా ప్రచారాన్ని బాగా ముగించడం గురించి. ఈరోజు పూర్తి ప్రదర్శన ఇవ్వాలని చూస్తున్నాను. మాకు ఒక మార్పు ఉంది.

టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరుగుతున్న గ్రూప్-ఏ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత బ్యాటర్ శివమ్ దూబే విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. కేవలం 31 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 66 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. దూబే మెరుపులతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 193 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (0) డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ (18) వేగంగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (31), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (34) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ నిలకడగా ఆడి వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు.

అనంతరం క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా (30)తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా దూబే తనదైన శైలిలో భారీ షాట్లతో నెదర్లాండ్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. హార్దిక్ కూడా మూడు సిక్సర్లతో రాణించాడు. ఆఖర్లో రింకూ సింగ్ (6 నాటౌట్) కూడా ఓ సిక్సర్ బాదడంతో భారత్ భారీ స్కోరు అందుకుంది.



## బెన్ఫికాపై రియల్ 1-0

# వినిసియస్ జాత్యహంకార ఆరోపణ

మంగళవారం జరిగిన ఛాంపియన్స్ లీగ్ ప్లే-ఆఫ్ టై యొక్క మొదటి లెగ్లో రియల్ మాడ్రిడ్ 1-0 తేడాతో బెన్ఫికాపై విజయం సాధించిన సమయంలో వినిసియస్ జూనియర్ గోల్ చేసి, జాతిపరంగా తనను దుర్వినియోగం చేశారని ఆరోపించాడు, పారిస్ సెయింట్-జర్మైన్ రెండు గోల్స్ వెనుకబడి మొనాకోను 3-2 తేడాతో ఓడించింది. మరో చోట, ఇస్తాంబుల్లో ఇటాలియన్లను 5-2 తేడాతో ఓడించిన గలాటసారే జువెంటస్ను ఆశ్చర్యపరిచాడు మరియు బోరుస్సియా డార్ట్మండ్ అట్లాంటాతో జరిగిన టైలో 2-0 మొదటి లెగ్ విజయంతో పైచేయి సాధించింది. మూడు వారాల లోపు అదే ప్రత్యర్థి జట్టుతో 4-2 తేడాతో నాటకీయంగా ఓడిపోయిన తర్వాత మాడ్రిడ్ లిస్బన్కు వెళ్లి బెన్ఫికాతో ఆడటానికి బయలుదేరాడు. గోల్ కీపర్ అనటోలి ట్రూబిన్ చివరిలో అద్భుతమైన గోల్ సాధించి పోర్చుగీస్ జట్టును నాకౌట్ దశకు తీసుకెళ్లి రియల్ను ప్లే-ఆఫ్లోకి నెట్టాడు. బెన్ఫికా కోచ్ జోస్ మౌరిన్హో 2010 నుండి 2013 వరకు తాను శిక్షణ ఇచ్చిన క్లబ్పై తన ప్రస్తుత జట్టును మళ్లీ విజయం వైపు నడిపించాలని ఆశించాడు, కానీ ఆ రాత్రి వినిసియస్ నివేదించిన జాత్యహంకార దుర్వినియోగంతో కప్పివేయబడింది.రెండవ అర్ధభాగం ప్రారంభంలో బ్రెజిలియన్ ఆటగాడు తన షాట్ను టాప్ కార్నర్లోకి విసిరి అద్భుతమైన గోల్ చేశాడు. అయితే, అతని ప్రతిభ క్షణం త్వరగా వివాదాస్పదంగా మారింది, ప్రేక్షకుల ముందు అతను డ్యాన్స్ సెలబ్రేషన్ కోసం బుక్ చేసుకున్నప్పుడు.ఆ బుకింగ్ బెన్ఫికాకు చెందిన జియాన్లూకా ప్రెస్టియానితో వాగ్వాదానికి దారితీసింది, అతను వినిసియస్తో ఏదో చెప్పినట్లు కనిపించే ముందు తన చొక్కాను నోటిపైకి లాగాడు.ఆ తర్వాత రియల్ ఫార్వర్డ్ రిఫరీ ఫ్రాంకోయిస్ లెటెక్సియర్ వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్లి, ప్రెస్టియాని వైపు చూపిస్తూ, తనను "మోనో" అని పిలిచారని చెప్పినట్లు అనిపించింది, ఇది కోతి అనే స్పానిష్ పదానికి అర్థం.ఆట తిరిగి ప్రారంభమయ్యే ముందు చాలా నిమిషాలు ఆట ఆగిపోయింది, ఆ తర్వాత వినిసియస్ను స్వదేశీ అభిమానులు ఎగతాళి చేశారు.ఆ తర్వాత మౌరిన్హో వినిసియస్కు రెండవ పసుపు కార్డు కోసం అప్పీల్ చేయడంతో చాలా బిగ్గరగా ఫిర్యాదు చేసినందుకు అతన్ని బయటకు పంపారు, అంటే వచ్చే వారం బెర్నాబ్యూలో జరిగే రెండవ లెగ్లో అతను టచ్లైన్లో ఉండడు.సుదీర్ఘ ఆట ఆగిపోవడం వల్ల 12 నిమిషాల అదనపు సమయం లభించింది, కానీ బెన్ఫికా వాటిని ఉపయోగించి సమం చేసే అవకాశాన్ని పొందలేకపోయింది మరియు వచ్చే వారం స్పానిష్ రాజధానిలో తీవ్ర పోరాటాన్ని ఎదుర్కోవలసి వచ్చింది."(ఏమి జరిగిందో) ఎవరికీ నచ్చని విషయం, బెన్ఫికా ఆటగాడిని అతను ఏమి చెప్పాడో అడగాలి" అని రియల్ కోచ్ అల్వారో అర్బెలోవా బ్రాడ్కాస్టర్ మోవిస్టార్తో అన్నారు."(జాత్యహంకారం) అనేది మనం ఫుట్బాల్ ప్రపంచం నుండి నిర్మూలించాల్సిన విషయం మరియు ఆటగాళ్ళు దాన్ని సరిదిద్దకపోతే ఇది చాలా క్లిష్టంగా ఉంటుంది."గలాటసారే జువెంటస్ను ఆశ్చర్యపరిచాడు మొనాకోలో, ప్రస్తుత యూరోపియన్ ఛాంపియన్స్ౢూా+ నిరాశాజనకమైన ప్రారంభం నుండి కోలుకుని ప్రిన్సిపాలిటీ జట్టును ఓడించడానికి రెండు గోల్స్ వెనుకబడిన తర్వాత డిజైర్ డౌ తిరిగి రావడానికి ప్రేరణనిచ్చింది.యునైటెడ్ స్టేట్స్ స్టార్ ఫోలారిన్ బలోగన్ కేవలం 55 సెకన్ల తర్వాత స్కోరింగ్ను ప్రారంభించాడు మరియు 18 నిమిషాల్లో మళ్ళీ నెట్ను కనుగొన్నాడు, మొనాకోను నియంత్రణలోకి తెచ్చాడు.విటిన్హా పెనాల్టీని సేవ్ చేసినప్పుడు ౢూా+ లోటును తగ్గించే అవకాశాన్ని కోల్పోయాడు మరియు గత సంవత్సరం బాలన్ డి'ఓర్ విజేత ఉస్మానే డెంబెలే అరగంట మార్కుకు ముందే గాయపడ్డాడు, కానీ అతని స్థానంలో వచ్చిన డౌ హీరో.అతను వచ్చిన రెండు నిమిషాల్లోనే ఒకదాన్ని వెనక్కి తీసుకున్నాడు మరియు విరామానికి ముందు అచ్రాఫ్ హకిమిని ఈక్వలైజర్ కోసం ఏర్పాటు చేయడంలో సహాయపడ్డాడు.మొనాకో తర్వాత రెండవ అర్ధభాగం ప్రారంభంలోనే అలెగ్జాండర్ గోలోవిన్ను విటిన్హాపై సవాలు కోసం బయటకు పంపాడు, తరువాత డౌ 67 నిమిషాల్లో విజేతగా నిలిచాడు."అతను అద్భుతమైన ఆటగాడు మరియు విభిన్న ఆటగాడు. అతను దానికి అర్హుడు కాబట్టి నేను అతని పట్ల చాలా సంతోషంగా ఉన్నాను" అని ౢూా+ కోచ్ లూయిస్ ఎన్రిక్ బ్రాడ్కాస్టర్ కెనాల్ ప్లస్ ఆఫ్ డౌతో అన్నారు.అంతకుముందు గలాటసారే టర్కీలో జరిగిన ఉత్కంఠభరితమైన పోటీలో జువెంటస్ను 5-2 తేడాతో ఓడించి ఉత్తేజకరమైన ప్రదర్శన ఇచ్చాడు, ఆతిథ్య జట్టు తరపున నోవా లాంగ్ రెండుసార్లు గోల్ చేశాడు.గాబ్రియేల్ సారా స్వదేశీ జట్టును ముందుంచాడు, కానీ టీన్ కూప్మైనర్స్ బ్రేక్లో జువెంటస్ను ఆధిక్యంలో ఉంచాడు.అయితే, హాఫ్ టైమ్ తర్వాత లాంగ్ 2-2తో దూసుకెళ్లాడు మరియు డేవిన్సన్ సాంచెజ్ జువెంటస్ జువాన్ కాబల్ను బయటకు పంపే ముందు గలాటసారేను తిరిగి ఆధిక్యంలోకి నెట్టాడు.లాంగ్ తన రెండవ మరియు ప్రత్యామ్నాయ ఆటగాడు సాచా బోయ్ విజయాన్ని సాధించాడు,జువెంటస్ తీవ్ర పోరాటాన్ని ఎదుర్కొంటాడు.



# ప్రభాస్ స్పిరిట్ బజ్



సలార్, కల్కి వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్స్ తర్వాత ప్రభాస్ నుంచి వస్తున్న సినిమాలు అంటే సహజంగానే అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉండటం కామన్. భారీ అంచనాలను మోస్తూ ప్రభాస్ రాజాసాబ్, ఫౌజీ, స్పిరిట్ సినిమాలను మొదలు పెట్టాడు. రాజాసాబ్ సినిమా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మారుతి దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా నిరాశ పరిచింది. దర్శకుడు మారుతి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యాడు అంటూ విమర్శలు వచ్చాయి. రాజాసాబ్ సినిమా ఫెయిల్యూర్ కి ప్రభాస్ కారణం కాదని, మారుతి కారణం అంటూ రెబల్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ కామెంట్స్ చేయడం మనం చూస్తూనే ఉన్నాం. రాజాసాబ్ ఫలితంతో సంబంధం లేకుండా ప్రభాస్ నటిస్తున్న ఫౌజీ, స్పిరిట్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ హీరోగా ఫౌజీ సినిమా... హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఫౌజీ సినిమాతో పోల్చితే సందీప్ వంగ దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న స్పిరిట్ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. స్పిరిట్ సినిమా ప్రకటించి చాలా కాలం అయినా, షూటింగ్ మొదలై మాత్రం కొంత కాలం అయింది. వచ్చే ఏడాది స్పిరిట్ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ మధ్య ప్రభాస్ లుక్ ను రివీల్ చేస్తూ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ఒక ఫోటోను షేర్ చేశాడు. అందులో ప్రభాస్ పూర్తిగా గాయాలకు కట్లు కట్టుకుని ఉన్నాడు. హీరోయిన్ త్రిప్తి డిమ్రి ని సైతం ఫస్ట్ లుక్ లో రివీల్ చేయడం జరిగింది. యానిమల్ వంటి బిగ్ బ్లాక్ బస్టర్ తర్వాత దర్శకుడు సందీప్ వంగ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలను అందుకుని ఏవిధంగా స్పిరిట్ ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు అని ఇప్పటికే వచ్చిన పోస్టర్ చెప్పకనే చెబుతోంది. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్.. ఇక స్పిరిట్ సినిమా నుంచి ఏ చిన్న అప్‌డేట్ వచ్చినా కూడ ఆ ఆకాశమే హద్దు అన్నట్లుగా హైప్ క్రియేట్ అవుతోంది. అదుగో ఇదిగో అన్నట్లుగా ఎప్పటికప్పుడు స్పిరిట్ సినిమా గురించిన చర్చ జరుగుతూనే ఉంది. స్పిరిట్ సినిమాకు ఉన్న బజ్ నేపథ్యంలో సినిమా గురించి సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు కొత్త వార్తలు, ఫోటోలు వైరల్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఏఐ క్రియేట్ ఫోటోలు ఎక్కువగా సోషల్ మీడియాలో తిరుగుతున్నాయి. తాజాగా ప్రభాస్ స్పిరిట్ కొత్త లుక్ అంటూ ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దాన్ని చాలా మంది రియల్ స్పిరిట్ స్టిల్ అనుకున్నారు. చిత్ర యూనిట్ సభ్యులు సైతం ఆ స్టిల్ విషయమై స్పందించలేదు. కానీ చాలా నేచురల్‌గా, అచ్చం స్పిరిట్ లో ప్రభాస్ మాదిరిగా ఆ ఫోటో ఉండటంతో అంతా కూడా అది నిజమే అన్నట్లుగా ఫీల్ అయ్యి వేలాది మంది షేర్ చేయడం జరిగింది. ప్రభాస్ స్పిరిట్ మూవీ... ప్రభాస్ కి ఉన్న పాన్ ఇండియా స్టార్ హీరో ఇమేజ్ కారణంగా ఇప్పుడు స్పిరిట్ సినిమా గురించి ఏ చిన్న అప్‌డేట్ వచ్చినా దేశ వ్యాప్తంగా నిమిషాల్లో వైరల్ కావడం మనం చూస్తూ ఉన్నాం. ఇండియన్స్ ఎక్కడ ఉంటే అక్కడ ఈ సినిమా గురించిన వార్త నిమిషాల వ్యవధిలో చేరుతుంది. ఇలాంటి సమయంలో స్పిరిట్ సినిమా నుంచి స్టిల్ అనగానే ప్రేక్షకులు, ఫ్యాన్స్ దాన్ని తెగ షేర్ చేశారు. ఏఐ ఫోటో అని కొందరు గుర్తించినా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి మరింత మందికి చేరువ అయ్యేలా చేశారు.

## సినిమా

### అనిల్ క్లాప్‌తో సత్యదేవ్ చిత్రం ప్రారంభం




హీరో సత్యదేవ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సత్యదేవ్ నటిస్తున్న 15వ చిత్రమిది. ఈ చిత్రాన్ని త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. కంప్లీట్ ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ తో దర్శకుడు లక్ష్మీనారాయణ పుట్టంచెట్టి రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. ఈ రోజు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. యంగ్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విఛ్ ఆన్ చేశారు. లక్ష్మీనారాయణ పుట్టంచెట్టి ఫస్ట్ షాట్ కు డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ - నా స్నేహితుడు ప్రొడ్యూసర్ నరేంద్ర మరో మంచి చిత్రాన్ని చేస్తున్నారు. హీరో సత్యదేవ్ గారు ఒక ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆయనకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా సాధించబోయే విజయం గురించి తర్వాత మళ్లీ మాట్లాడుతాను. డైరెక్టర్ లక్ష్మీనారాయణకు కూడా ఈ సినిమా మంచి పేరు తీసుకొస్తుంది. ఈ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా అన్నారు. డైరెక్టర్ లక్ష్మీ నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ - మా సినిమా జానర్ ఏంటి అని అందరూ అడుగుతున్నారు. అందరి పెదాలపై నవ్వుల పూయించే చిత్రమిది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కు వెళ్తున్నాం. రామ్ మిరియాల అన్న మా సినిమాకు మంచి మ్యూజిక్ చేస్తున్నారు అన్నారు.

### హే బల్‌వంత్‌తో నా కెరీర్‌లో బిగ్గెస్ట్

# కమర్షియల్ బ్లాక్‌బస్టర్ హిట్




ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే బల్‌వంత్ ( హే భగవాన్ చిత్రం టైటిల్ మార్పు) అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రంకు సంబంధించి నాట్ ఏ టైటిల్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హీరో సందీప్ కిషన్ విచ్చేశాడు. ఈసందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ ఈ ఈవెంట్‌కు వచ్చినందుకు హ్యాపీగా ఉంది. వంశీ నందిపాటి పేరు గత కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఆయన కాన్ఫిడెంట్ నచ్చుతుంది. సుహాస్ నాకు చాలా ఇష్టం. ఆయన సినిమాలు అన్నీ చూశాను. కథను నమ్మి సినిమాలు చేసే హీరో. నిజయితీగా కష్టపడతాడు. ఈ సినిమాకు టైటిల్ మారిన అందరూ సుహాస్ సినిమా అంటారు. ఈ సినిమాతో సుహాస్ ఆడియన్స్ మనసులు మరోసారి గెలుచుకుంటాడు. ఈ సినిమా టీజర్ చూడగానే నాకు ఆసక్తికరంగా అనిపించింది. సినిమాను ప్రమోట్ చేసిన విధానం బాగుంది. తప్పకుండా ఈ సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. కథానాయకుడు సుహాస్ మాట్లాడుతూ నన్ను ఎప్పుడూ ఎంకరైజ్ చేసే హీరో సందీప్‌కిషన్‌కు నా కృతజ్ఞతలు. టీమ్ అంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేశారు. నా తోటి ఆర్టిస్టులు ఈ సినిమా కోసం ఎంతో హార్డ్ వర్క్ పెట్టారు. ఈ సినిమా సంగీత దర్శకుడు వివేక్ సాగర్ మ్యూజికల్ నైట్‌లా ఉంటుంది. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమా చేశాడు. సినిమా షూటింగ్ అంతా ఎంతో పాజిటివ్‌గా జరిగింది. వంశీ నందిపాటి గురించి ఇంతకు ముందు విన్నాను. ఈసినిమాతో ఆయనెంటో తెలిసింది. ఇక హే బల్‌వంత్‌తో నాకు పెద్ద హిట్ వస్తుందని నమ్ముతున్నాను అన్నారు.




### విష్ణు విన్యాసం మంచి

# సెలబ్రేషన్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు హిలేరియస్ ఎంటర్‌టైనర్ విష్ణు విన్యాసంతో థియేటర్లలో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయన సారిక కథానాయికగా నటించింది, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 28న థియేటర్లలోకి రానుంది. మేకర్స్ ఇప్పుడు హైలీ ఎంటర్‌టైనింగ్ టీజర్ లాంచ్ చేశారు. విష్ణు పాత్రకు జాతకాలంటే పిచ్చి, అతని తండ్రి మాత్రం డబ్బునే దేవుడిలా భావిస్తాడు. చిన్న నిర్ణయం తీసుకునే ముందు కూడా వాస్తు చూసే అతని అలవాటు కథలో హాస్యాన్ని తీసుకొస్తుంది. ఈ గందరగోళ మధ్యలో అతను ప్రేమలో పడతాడు. కానీ ఆ అమ్మాయి అతనికంటే అనూహ్యంగా ప్రవర్తిస్తుంది. ఒక క్షణం ప్రేమగా ఉంటే, మరో క్షణం తనకో అబ్బాయిని వెతకమని అడుగుతుంది. ఈ డైనమిక్‌తో ఒక కొత్త తరహా, క్విర్కీ లవ్ స్టోరీ ఆకట్టుకుంటుంది. టీజర్ ప్రారంభం " " అనే వార్నింగ్‌తో, ఒక సరదా ఎమోజీతో మొదలవుతూ వినోదభరితమైన ప్రయాణానికి ఆహ్వానిస్తుంది. ప్రపోజల్, కిస్ సీన్లు యూత్‌ఫుల్ హ్యూమర్‌తో ఆకట్టుకుంటాయి. కథనాన్ని వినూత్నంగా, అత్యంత ఫన్నీగా ప్రెజెంటర్ చేశారు దర్శకుడు యదునాథ్ మారుతి రావు. కామెడీలో తన ప్రత్యేకతను మరోసారి నిరూపించారు శ్రీ విష్ణు. ఆయన టైమింగ్, రియాక్షన్స్ ప్రేక్షకులకు నవ్వులు పంచాయి. నయన సారిక పాత్రలోని ఆఫ్‌బీట్ ఛార్మ్ కామెడీని మరింత పెంచుతుంది. వారి కెమిస్ట్రీ సరదా అల్లరి, యూనిక్ డైలాగ్స్ తో మెప్పిస్తుంది. సాయి శ్రీరామ్ అందించిన విజువల్స్ ఆకట్టుకున్నాయి, సంగీత దర్శకుడు రధన్ తన ఎనర్జిటిక్ స్కోర్‌తో సినిమా ఫన్ టోన్‌ను మరింత ఎలివేట్ చేశారు.

# మే1న థియేట్రికల్ రిలీజ్‌కు సమ్మర్ హాలిడేస్



కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన రీసెంట్ గా పంపిణీ చేసిన కపుల్ ఫ్రెండ్లీ మూవీ ప్రేక్షకుల ఆదరణతో సూపర్ హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై సమ్మర్ హాలిడేస్ పేరుతో కొత్త సినిమాను అందించేందుకు ధీరజ్ మొగిలినేని సిద్ధమవుతున్నారు. చిల్డ్రన్ మూవీగా నిర్మించిన సమ్మర్ హాలిడేస్ సినిమా టైటిల్ ను అనౌన్స్ చేశారు నిర్మాత ధీరజ్ మొగిలినేని. మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్ రాయ్, మాస్టర్ అరుణ్ కీలక పాత్రల్లో నటించారు. రోహన్ రాయ్ 90' మిడిల్ క్లాస్ బయోపిక్, భర్త మహాశయులకు విజ్ఞప్తి వంటి హిట్ చిత్రాల్లో నటించి బాల నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మాస్టర్ అరుణ్ 35 చిన్న కథ కాదు సినిమాతో ఫేమ్ అయ్యారు. వీళ్లిద్దరికీ సమ్మర్ హాలిడేస్ మూవీ మరింత పేరు తీసుకురానుంది. మే 1 సమ్మర్ హాలిడేస్ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఒక ఇంట్రెస్టింగ్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోనుంది.



# ఫిబ్రవరి 27న మహేష్ విట్ట "ఉత్తుత్త హీరోలు"

'ఉత్తుత్త హీరోలు' సినిమాను ఎంవిఎం పిక్చర్స్ బ్యానర్ పై మహేష్ విట్టా నిర్మించారు . హాస్య నటనకు పేరుగాంచిన మహేష్ విట్టా తొలిసారిగా నిర్మాణంలోకి అడుగుపెట్టారు, రాయలసీమ నేపథ్యంలో సాగే కథనాన్ని ఎంచుకున్నారు. మహేష్ విట్ట ఈ ప్రాజెక్ట్ లో నిర్మాత మరియు హీరోగా రాబోతున్నాడు. ఈ రాయలసీమ నేపథ్యంలో సాగే ఈచిత్రంలో నాలుగు ప్రధాన పాత్రలు ఉంటాయి. "ఉత్తుత్త హీరోలు" రాయలసీమ ప్రాంతం నేపథ్యంలో హాస్యం మరియు ఉత్కంఠభరితమైన అంశాలను మిళితం చేస్తూ ఆకర్షణీయమైన కథనాన్ని అందిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు, అలాగే రాయలసీమ నుండి వచ్చిన మొదటి కల్ట్ ఫిల్మ్ మరియు చిత్ర షూటింగ్ మొత్తం కడప జిల్లాలో చేసినట్లు, కడప జిల్లా నుండి ఎంచుకున్న 75 మంది నూతన నటీనటులను పరిచయం చేస్తున్నట్లు మహేష్ విట్ట తెలిపారు.




### ఇళయరాజా సార్ చెప్పిన ఆ ఒక్క

# మాటతోనే మేము సక్సెస్ కొట్టేశాం

తక్ష్, మటిల్డా హీరోహీరోయిన్లుగా నటించిన ఇంగ్లీష్ ఫీచర్ ఫిల్మ్ 'ఏ బ్యూటీఫుల్ బ్రేకప్'. అజిత్ వాసన్ ఉగ్గిన రచన, దర్శకత్వంలో ఒక ట్రెండ్ సెట్టింగ్ రొమాంటిక్ హారర్ థ్రిల్లర్‌గా రూపొంది, ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రాన్ని 5 నేచర్స్ మూవీస్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించింది. మాస్ట్రో ఇళయరాజా సంగీతంలో ముద్రగడ రంగారావు, ఉగ్గిన సత్యనారాయణరావు సమర్పించిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల ట్రెమండస్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకుని, సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తమ సంతోషాన్ని తెలిపేందుకు సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర దర్శకుడు అజిత్ వాసన్ ఉగ్గిన మాట్లాడుతూ.. "మా చిత్రాన్ని ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు. ప్రేమ అనేది యూనివర్సల్. దీనికి ఎటువంటి కల్చర్ ఉండదు. పెయిన్ ఉంటుంది.

# కంప్లీట్ ఎంటర్ టైనర్ క్రేజీ కల్యాణం

నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ బర్త్ డే సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ క్రేజీ కల్యాణం మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో పెళ్లి కూతురిగా సంతోషంగా డ్యాన్స్ చేస్తున్న అనుపమ స్టిల్ ఆకట్టుకుంటోంది. ఆమె ఈ చిత్రంలో కీర్తి అనే క్యారెక్టర్ లో ప్రేక్షకులను అలరించనుంది. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో క్రేజీ కల్యాణం సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి క్రేజీ కల్యాణం సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044